20-8Pg1exHMNWJQE.qxd:20-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:32 AM Page 1

వాసులే ఆదివారం వెరైటీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 202 పేజీలు: 12 వెల: 6.50

'మంకీపాక్స్'పై దేశమంతా హై అలర్ట్ 2లో
కర్ణాటక సిఎంకు హైకోర్టులో ఊరట 5లో

## రూ. 140 కోట్లతో సోమశిలకు మహర్దశ

### ఆగస్టులోనే జలకళతో ప్రాజెక్టులు: సిఎం చంద్రబాబు

**ఆత్మకూరు/ చేజర్ల (నెల్లూరు)ఆగష్టు 19 ప్రభాతవార్త:** మెట్ట ప్రాంతానికి వరప్రసాదినిగా మారిన సోమశిల జలాశయాన్ని 140 కోట్ల రూపా యాలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం సోమశిల జలాశ యాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధి కారులతోకలిసి పరిశీలించారు. అనం >>2


సోమవారం రక్షాబంధన్ సందర్భంగా న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి రాఖీ కడుతున్న బాలలు


సోమవారం రక్షాబంధన్ సందర్భంగా విజయవాడలో సిఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

## హాస్టల్‌లో కలుషిత ఆహారం ముగ్గురు విద్యార్థులు మృతి

● 33 మందికి తీవ్ర అస్వస్థత ●12 మంది పరిస్థితి విషమం ● మృతులు, బాధితులంతా అల్లూరి జిల్లా వాసులే ● నిర్వాహకునిపై కేసు నమోదు, హాస్టల్ సీజ్


సోమవారం కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులు

**నర్సీపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త:** కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందడంతో పాటు 33 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురికాగా, 12 మంది పరిస్థితి విషమంగా మారింది. వివరాల్లోకి వెళ్తే...నర్సీపట్నం డివిజన్ కోటవురట్ల మండలం కైలాసపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా అనధికారికంగా నిర్వహిస్తున్న ఒక హాస్టల్లో కలుషిత ఆహారం (ఫుడ్ పాయిజన్) తినడంతో ముగ్గురు పిల్లలు మృతి చెందగా ఇందులో ఇద్దరుబాలికలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆరోగ్య విషమంగా ఉన్న ఐదుగురిని విశాఖ కేజీహెచ్‌కు సోమవారం ఉదయం తరలించారు. మిగిలిన వారంతా చింతపల్లి నర్సీపట్నం, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతు న్నారు. కైలాసపట్నంలోని క్రిస్టియన్ ప్రార్థనా మందిరంలో పాషా ట్రస్ట్ పేరుతో కిరణ్‌కుమార్ అనే పాస్టర్ ఎటువంటి >>2

## సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని ఒక హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై సిఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం కలుషిత ఆహారంతో అస్వస్థకు గురై చికిత్స పొందుతున్న వారిలో జాషువా, భవాని, శ్రద్ధ నిత్య అనే విద్యార్థులు మృతి చెందడంపై విచారం వ్యక్తంచేశారు. నర్సీపట్నం,అనకాపల్లి ఏరియా ఆసుపత్రుల్లోచికిత్స >>2

# శ్రీసిటీలో 1570 కోట్ల పెట్టుబడులు



సోమవారం శ్రీసిటీలో పలు కొత్త పరిశ్రమలను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించిన సిఎం
### ఏడు పరిశ్రమలకు శంకుస్థాపన చేసి సిఎం చంద్రబాబు
### 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు సమయం వచ్చింది
### శ్రీసిటీ ప్రగతి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి

**సత్యవేడు,ఆగస్టు19 ప్రభాతవార్త:** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపుగా పారిశ్రామికరంగం వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో వివిధ ప్రాజెక్టులకు సిఎం చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సోమవారం శ్రీసిటీలో సుమారు 1570 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తులకు సిద్ధమైన 15 నూతన పరిశ్రమలను ఆయన ప్రారంభించారు. దీని ద్వారా 8500మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుంది. 900కోట్ల పెట్టుబడితో 2740 మందికి ఉపాధి కల్పించనున్న 7 పరిశ్రమలకు భూమిపూజ చేశారు.
1213 కోట్ల పెట్టుబడితో 4వేల మందికి ఉపాధి కల్పించే 5పరిశ్రమలకు సిఎం సమక్షంలో అవగాహన ఒప్పందాలు చేపట్టారు. వీటితో పాటు శ్రీసిటీలో నూతనంగా నిర్మించిన ఫైర్ స్టేషన్ సముదాయానికి ప్రారంభోత్సవం, అధునాతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం శ్రీసిటీ పరిశ్రమల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం మాట్లాడుతూ విజన్ 2047తో ముందుకు వెలుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు కొత్త ఆవిష్కరణలు, భారీ పెట్టుబడులతో పారిశ్రామిక వేత్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. భారత్‌లో పెట్టుబడులకు అనేక భౌగోళిక, ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేసేలా ఆంధ్రరాష్ట్రంలో సరికొత్త పారిశ్రామిక విధానం మరో 20 రోజుల్లో అమల్లోకి >>2



సోమవారం ఫాక్స్‌కాన్ మెగాసిటీ సంస్థ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్

## 'ఫాక్స్‌కాన్' సంస్థతో ప్రభుత్వం ఒప్పందం

### త్వరలో ఇవి, ఎలక్ట్రానిక్ పాలసీలు: మంత్రి లోకేష్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో భారీగా పెట్టుబడులకు ఫాక్స్‌కాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ప్రభుత్వం సంస్థ ప్రతినిధులు మధ్య సూత్రప్రాయ ఒప్పందం జరిగింది ఉండవల్లిలోని నివాసానికి వచ్చిన ఫాక్స్‌కాన్ బృందానికి లోకేశ్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికిఉన్న అవకాశాలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. త్వరలోనే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇవి, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకు రాబోతున్నట్లు వెల్లడించారు. ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమలకు రాయితీల కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు.
ఎపిలో ఫాక్స్‌కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతినిధులను లోకేష్ కోరారు. ఎపిలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది.
సిఎం చంద్రబాబుచొరవతో 2014 నుండి >>2

# 23 నుంచి గ్రామ సభలు

### ఉపాధిహామీ పనులను సక్రమంగా నిర్వహిస్తాం
### పథకం అమలులో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి
### డి. సిఎం పవన్


సోమవారం సచివాలయంలో ఉపాధి హామీ పథకం విడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న డి. సిఎం పవన్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గ్రామీణ సమస్యలన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ఉపాధి హామీ పనులను సక్రమంగా నిర్వహించడంతో పాటు,వర్క్ అవర్స్ పెంచుతామన్నారు.కేంద్రం అందించిన నిధుల సక్రమంగా నిర్వహిస్తామన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఉపాధి హామీ పథకంలో చేపట్టాల్సిన పనుల ఆమోదం కోసం గ్రామ సభ నిర్వహణ, అందుకు సంబంధించిన విధి విధా నాలపై దిశానిర్దేశనం చేసారు.ఈ నెల 23వ తేదీని రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణ చేపట్టాలి. ఉపాధి హామీ పథకం పరిధిలో 46 రకాలైన పనులు చేపట్టవచ్చు. ఈ పథకం ద్వారా రూ.వేల కోట్లు నిధులు వెచ్చి స్తున్నాం, ప్రతి రూపాయినీ బాధ్యతతో వ్యయం చేయాలి. ఉపాధి హామీ పథకం లక్ష్యం అందుకోవాలి.
జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమలులో బాధ్యత తీసుకోవాలి. ఎక్కడా నిధులు దుర్వినియోగం జరగడానికి వీలు లేదన్నారు. సోషల్ ఆడిట్ విభాగం పకడ్బందీగా వ్యవహ రించాలి. మొత్తం 13,326 గ్రామసభలను నిర్వహించాలి. గ్రామ సభ గురించి రెండురోజుల ముందే దండోరావేసి ప్రజలకు సమాచారం అందిం చాలి. ఉపాధి హామీ కింద100రోజుల పనిదినాలపై అవగాహన కల్పించాలన్నారు. 2024-25 సంవత్సరంలో చేపట్టే ఉపాధి హామీ పనులపై గ్రామ సభ ఆమోదం తీసుకోవాలి. గ్రామ సచివాల యాల్లో పనిచేసే అందరు ఉద్యోగులు భాగ స్వాములుగా ఉండాలి.సమిష్టిగా పనిచేసి ఉపాధి హామీ పనులు అమలులో దేశంలో అగ్రగామి నిలుద్దామన్నారు. ఉపాధి పనుల నాణ్యత విషయంలో రాజీపడవద్దు,.వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి పి.ఆర్. ఆర్.డి.ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డి.పి.ఓలు డ్వామా పీడీలు, మండలాల్లో ఎంపీడీఓలు, ఈవోపిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపిఓలు పాల్గొన్నారు.

## 19,23 తేదీల్లో ప్రధాని పోలండ్, ఉక్రెయిన్ పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 21వ తేదీ పోలండ్‌లో పర్యటించ నున్నారు. 23వ తేదీ యుద్ధం జరుగుతున్న ఉక్రెయిన్‌లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి తన్మయలాల్ సోమవారం ప్రధాని పర్యటన వివరాలను ప్రకటించారు. భారతప్రధాని పోలండ్‌లోపర్యటించడం గడచిన 45 ఏళ్లలో ఇదే తొలిసారి. ఇరుదేశాలమధ్య దౌత్య సంబంధాలపై నేతలు చర్చించనున్నారు. మరోవైపు రష్యాతో వివాదం తర్వాత ఉక్రెయిన్‌లోప్రధానిమోడీ తొలి పర్యటన ఇదే. గత 30 ఏళ్లలోకూడాప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. మాస్కోలో అధ్య క్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో భేటీ అయిన నెలరోజుల తర్వాత మోడీ ఉక్రెయిన్‌లో >>2



## అక్టోబర్ 4 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహించనున్నారు. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల పేరుతో తొమ్మిదిరోజులు జరిగే ఈ ఉత్సవాలు అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు అంగరంగ వైభవంగా చేపట్టనున్నారు. సాధారణంగా అధిక మాసం వస్తే రెండుదఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో) నిర్వహిం చడం ఆనవాయితీ.
ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవం జరుగుతుంది. అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల కార్యాచరణను టిటిడి ఖరారుచేసింది. భగవంతుని వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించ నున్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ >>2

## విజయవాడ ఇఎస్ఐ 300 పడకలకు విస్తరణ

### రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి
### గత ప్రభుత్వంలో కార్మికుల బీమా నిధుల దుర్వినియోగంపై విచారణ

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కార్మికుల ఆరోగ్య సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని రాష్ట్ర లేబర్ వేల్ఫేర్, కర్మాగారాలు బాయిలర్స్ శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు.కార్మికులకోసం రాష్ట్రంలో మరికొన్ని ఇఎస్ఐ ఆస్పత్రులకు అత్యంత అందుబాటులో తీసుకుని వస్తామన్నారు.విజయవాడ గుణదల ఇయస్ఐ ఆసుపత్రిని 300 పడకుల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించుటకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.
రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్ అన్నారు. గుణదలలోని ఇయస్ఐ ఆసుపత్రి నూతన ప్రాంగణాన్ని సోమవారం మంత్రి వాసం శెట్టి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ 1968లో ప్రారంభించి లక్షలాది కార్మిక కుటుంబాలకు వైద్య సేవలందిస్తూ ప్రస్తుతం 110 పడకలున్న ఈ ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతా మన్నారు. రాష్ట్రంలోని ఇయస్ఐ ఆసుపత్రిలన్నిం టిని దశలవారిగా అభివృద్ధి చేయనున్నామన్నరు. ఇందు నిమిత్తం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు.
కార్మిక కుటుంబాలకు సత్వర వైద్య సేవలందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రిలోని అన్ని రోగాలకు వైద్యం అందే విధంగా ఇయస్ఐ ఆసుపత్రులన్నిటిని అభివృద్ధి చేస్తామన్నారు. గత 5 ఏళ్ళగా ఇయస్ఐ హాస్పటల్స్‌ను గత ప్రభత్వం నిర్వీర్యం చేసిందని సరైన పరికరాలు లేకుండా ఉద్యోగ కాళీలను భర్తీ చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. వైఎస్ఆర్ భీమా పేరుతో సొంత ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేసి >>2

## భూ రికార్డులు తారుమారు..

### అంతటా ఇవే ఫిర్యాదులు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. భూరికార్డులను తారుమారు చేశారని మండిపడ్డారు. ఎక్కడ చూసిన భూసమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నా యని త్వరలోనే గ్రామాలకు రెవెన్యూ అధికారులు పంపి వాటిని గ్రామసభల్లో పెడతామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ఆయన వినతులు స్వీకరించారు. అనం తరం మాట్లాడుతూ రవాణా శాఖలో దోపిడీ కోసం 5 జోన్లు ఏర్పాటు చేశారని ఆరోపించారు. వాటిపై విచారణ చేపడతామన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఆరోపణలపై కచ్చి తంగా విచారణ జరిపి స్తామని దోషులను కఠినంగా శిక్షిస్తామన్నారు.గత ప్రభుత్వ అక్రమ విధానాలపై ఇప్పటికే ఏడు శ్వేత



పత్రాలను విడుదల చేసా మన్నారు.రాష్ట్రంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసామన్నారు.గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు నాస్ పుస్తకా లను వెనక్కు తీసుకున్నా మన్నారు.త్వరలోనే కొత్తవి ఇస్తామన్నారు.ప్రజలు నుంచి స్వీకరించే ప్రతి అర్జీని పరిష్కరిస్తా మన్నారు.రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు.

20-8pg2exHMNWJQE.qxd:20-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:26 AM Page 1





సోమవారం రక్షాబంధన్ సందర్భంగా విజయవాడలో సిఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న తెలుగు మహిళలు

# టిడిపి మహిళా పక్షపాతి

## రక్షాబంధన్ వేడుకలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగింటి ఆడపడుచులకు సిఎం చంద్రబాబు నాయుడు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నా ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడమే కాకుండా ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను తల్లుల పేరు పైనే ఇచ్చే సంస్కరణ తెచ్చింది కూడా తెలుగుదేశమే. మహిళా సాధికారిత కోసం డ్వాక్రా సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో మహిళా సంక్షేమం కోసం కృషిచేశాం. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత అభివృద్ధికి మా ప్రభుత్వ కట్టుబడి ఉంది. ఈ రక్షాబంధన్ సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను అని చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉండవల్లి నివాసంలో చంద్రబాబు కలిసి మాజీ మంత్రి పీతల సుజాత జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, పార్టీ డ్వాక్రా, అంగన్వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత కంభంపాటి శిరీష, పలువురు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా సిఎం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# 'మంకీపాక్స్'పై దేశమంతా హై అలర్ట్

## ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు, సరిహద్దుల్లో మరింత నిఘా

**న్యూఢిల్లీ,ఆగస్టు 19:** ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న మంకీపాక్స్ వైరస్‌పై కేంద్రం అప్రమత్తం అయింది. ఎయిర్‌పోర్టులు, ఓడరేవులు, సరిహద్దుల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఎంపాక్స్ లక్షణాలతో ఉన్నవారిని వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ప్రభుత్వరంగంలోని ఆసుపత్రులన్నింటిలోనూ ఎంపాక్స్ చికిత్సకు అనువైన వసతులు ఏర్పాటుచేయాలని, క్వారంటైన్ కేంద్రాలకుగాను ఢిల్లీలోని ఆసుపత్రులను మరింతగా అలర్ట్‌చేసింది. రామ్‌మనోహర్ లోహియా, సఫ్దర్‌జంగ్, లేడి హార్డింగే ఆసుపత్రులను నోడల్ కేంద్రాలుగా ప్రకటించింది. అన్ని రాష్ట్రాలు కూడా ఎంపాక్స్ కేసుల చికిత్సకు అనువైనవిగా మార్చుకోవాలని ఆదేశాలు జారీచేసింది. ప్రధాని ప్రత్యేక కార్యదర్శి పికె మిశ్రా దేశంలోని రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్షను కూడా నిర్వహించారు. ఇప్పటివరకూ దేశంలో ఎక్కడా ఎంపాక్స్ కేసులు నమోదుకాలేదని, వ్యాప్తికూడా మందగమనంతోనే ఉన్నదని, దేశంలో ఎక్కడా లేవని ఆరోగ్యశాఖ నివేదిక ఇచ్చింది.
ఎంపాక్స్ ఉధృతం కావడంతోప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈసారి వస్తున్న వైరస్ మరింత తీవ్రమైనదని, వెంటనే అంటువ్యాధిగా మారిపోతున్నదని వైద్యులు గుర్తించారు. కేసును గుర్తించేందుకు అనువైన ల్యాబొరేటరీలను కూడా ఏర్పాటుచేసుకోవాలని, ప్రస్తుతం 32 ప్రయోగశాలలు ఎంపాక్స్ పరీక్షలు చేసే సామర్థ్యంతో ఉన్నాయని తేలింది.

# 1570 కోట్ల పెట్టుబడులు

>>రానుందని చెప్పారు. ఏఐ సాంకేతికత, సోలార్ విద్యుత్, విద్యుత్ వాహనాల విషయంలో అధిక ప్రాధాన్యత పెడతామన్నారు.1000 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపార అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, మరిన్ని కొత్త పోర్టులు, విమానాశ్రయాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో సులభతర వ్యాపారం తన ప్రాధాన్యతగా తాను పనిచేశానని ప్రస్తుతం వేగవంత వ్యాపారం, లాభసాటి వ్యాపారం తన ప్రాధాన్యతగా పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధిని అన్ని విధాలా వేగంగా ముందుకు తీసుకెళ్లడమే దీని లక్ష్యం అన్నారు. భవిష్యత్‌లో పెట్టుబడులను ఆకర్షించే నెంబర్ వన్ వ్యాపార కేంద్రంగా ఏపి మారుతుందని స్పష్టం చేశారు.30 దేశాలకు చెందిన 220 పరిశ్రమలతో టాప్ బ్రాండ్ల ఉత్పత్తులకు నిలయంగా మారిన శ్రీసిటీ, అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా ముఖ్యమంత్రి ప్రశంసించారు. అందరూ మెచ్చే వ్యాపార కేంద్రం శ్రీసిటీ అని పేర్కొన్నారు. ఇందుకు శ్రీసిటీ చైర్మన్, ఎండీల కృషిని అభినందించారు.
శ్రీసిటీకి మంచి స్థల ప్రయోజనం ఉందన్నారు. శ్రీసిటీ కేంద్రంగా చెన్నై, నెల్లూరు, తిరుపతిని కలుపుతూ ట్రైసిటీ పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. శ్రీసిటీలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉండదని గంజాయి రౌడీయిజం లాంటి అంశాలను తాను ఏమాత్రం ఉపేక్షించనన్నారు.
రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖా మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలోని సిఎం ఒక్కసారి కూడా శ్రీసిటీని సందర్శించలేదని, అధికారంలోని వచ్చిన కొద్దిరోజుల్లోనే చంద్రబాబు నాయుడు శ్రీసిటీకి విచ్చేశారని తెలిపారు. జపనీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీసోడోసన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించి మళ్లీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామల శాఖామంత్రి టిజె భరత్, హోంమంత్రి అనిత, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు విద్యార్థులు మృతి

>> అనుమతులేకుండా అనధికారికంగా ఒక హాస్టల్ నిర్వహిస్తున్నాడు. ఈ హాస్టల్లో అల్లూరి జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 86మంది పిల్లలు ఉంటున్నారు. వీరంతా హాస్టల్లో వసతి పొందుతూ సమీప పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్నారు. ఈనెల 17న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో పాల్గొనేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను రప్పించారు. శనివారం రాత్రి విదా ్యర్థులకు బిర్యానీ తెప్పించారు. వాటిని తిన్న 36మంది ఆదివారం ఉదయానికి వాంతులు విరోచనాలతో తీవ్ర స్వస్థతకు గురయ్యారు. దీంతో వారి తల్లిద్రండులకు సమాచారమిచ్చిన నిర్వాహకులు, విద్యార్థులను వారితో పంపించారు. తల్లిదండ్రులతో ఇళ్లకు వెళ్లిపోయిన వారిలో చింతపల్లి మండలానికి చెందిన శద్ధ భవాని అనే ఇద్దరు విద్యార్థినులకు సోమవారం ఉదయానికి ఆరోగ్యం విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృత్యువాత పడ్డారు. అలాగే కొయ్యూరు మండలానికి చెందిన జాషువా అనే బాలుడు కూడా మృతిచెందాడు. ఆరోగ్యం విషమంగాఉన్న 16 మంది నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా,వీరిలో 12మంది పరిస్థితి తీవ్ర విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ఇంకా అస్వస్థతకు గురైన 33మంది విద్యార్థులను చింతపల్లి, పాడేరు, డౌనూరు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌పి జయరాం ఏరియా ఆసుపత్రిలో ఉండి పరిస్థితిని సమీక్షిం చారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణిదేవిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సమాచారం తెలుసుకున్న స్థానిక మండల విద్యాశాఖాధికారి జోష్, డిప్యూటి తహశీల్దార్ అన్నాజీరావు , నక్కపల్లి సీఐ అప్పన్నబాబు హాస్టల్‌లో వివరాలు సేకరించారు. డిప్యూటీ డీఈఓ అప్పారావు, హాస్టల్ ఎటువంటి అనుమతులు లేవని అనధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. హాస్టల్ నిర్వాహకుడు కిరణ్ కుమార్‌పై పోలీసు కేసు నమోదు చేస్తామని, హాస్టల్ని సీజ్ చేస్తామని తెలిపారు. విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హాస్టల్‌కు చేరుకుని విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు చేస్తున్నారు.

# సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

>> పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై పూర్తి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.ఇదే విషయంపై సిఎం చంద్రబాబు వర్చువల్‌గా మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడుతూ అత్యంత విచారకరమైన ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించారు.ఈ విషయంలో ఏ మాత్రం ఆలస్యం జరగకూడదన్నారు. ఘటనపై విచారణ నివేదిక వెంటనే అధికారులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటన విషయంలో మంత్రి నారాలోకేష్‌కుడా తీవ్ర విచారం వ్యక్తం చేసారు.ఘటనలో మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.బాధిత కుటుంబాలకు అవసరమై.మెరుగైన వైద్యసేవలు అందింపచేస్తామన్నారు.



సోమవారం సోమశిల ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

# సోమశిలకు మహర్దశ

>> తరం ప్రజా వేదికలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వం హయాంలో త్రాగునీటి ప్రాజక్టులపై శ్రద్ధ చూపకపోవడంతో ఆప్రాజెక్టుల మరమ్మత్తుల భారం ప్రస్తుతం తమపైన పడిందని పేర్కున్నారు. సోమశిల గేట్ల మరమ్మత్తులకు 5.40 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు మొత్తం రిజర్వాయర్లలో 9 వందల 83 టిఎంసిలు నిలువ చేసుకోవచ్చునని అన్నారు.ఇప్పటి వరకు 692 టిఎంసిల నీరు నిలువ చేసుకున్నామని తెలియజేశారు. గత 20 సంవత్సరాల తరువాత ఏపిలో ఆగష్టులోనే ప్రాజక్టులు జలకళతో కళకళలాడుతున్నాయని తెలిపారు. సోమశిల జలాశయంలో నీటి నిలువులు నింపేందుకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి 40 వేల క్యూసిక్కులు నీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. రాబోయే అక్టోబర్‌నాటికి జలాశయంలో సంపూర్ణంగా నీటిని నింపి ఆయకట్టు చివరి వరకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.

# పోలండ్, ఉక్రెయిన్ పర్యటన

>> పర్యటించనున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై దాడిచేసిన తర్వాత పాశ్చాత్య రాజధానులు మాస్కోపై ఆంక్షలు విధించారు. అయితే భారత దేశం వంటి స్నేహపూర్వకదేశాలు దానితో వాణిజ్యాన్ని కొనసాగిస్తున్నాయి. అలాగే మోడీ తన పర్యటనలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కూడా భేటీ అవుతారు. యుద్ధం ఆపేలా రష్యాను ఒప్పించాలని ఉక్రెయిన్ భారతప్రధానిని కోరిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరువురునేతలు భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## యెమెన్‌పై యుద్ధ ప్రకటనలో సౌదీ రాజు సంతకం ఫోర్జరీ!

**రియాద్, ఆగస్టు 19:** యెమెన్‌లోని హౌతీ రెబెల్స్‌పై సౌదీ అరేబియా చేసిన యుద్ధ ప్రకటనలో రాజు సల్మాన్ సంతకాన్ని యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబిఎస్) ఫోర్జరీ చేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ దేశానికి చెందిన మాజీ అధికారే ఈ విషయాన్ని వెల్లడించారు ఈ ప్రచారంపై రియాద్ నోరు మెదపలేదు. సౌదీ ఇంటెలిజెన్స్ అధికారి సాద్ అల్ జబ్రీ ఇంటర్వ్యూను ఇటీవల బిబిసి ప్రచురించింది. ఇక ఇంటర్వ్యూలో అతడు మాట్లాడుతూ రియాద్‌లోని నమ్మకమైన మిత్రుల ద్వారా తెలిసిన దాని ప్రకారం.. 'యెమెన్‌పై యుద్ధ ప్రకటనలో ఎంబిఎస్ తన తండ్రి సంతకాన్ని ఫోర్జరీ చేశారు. పదాతిదళ ఆక్రమణకు దానిలో ఆదేశాలున్నాయి. రాజు మానసిక‌స్థితి బాగోకపోవడంతో ఎంబిఎస్ ఫోర్జరీకి పాల్పడ్డారు' అని వ్యాఖ్యానించాడు. అల్‌జబ్రీ గతంలో క్రౌన్ ప్రిన్స్‌గా ఉన్న మహమ్మద్ బిన్ నయిఫ్ సమయంలో ఇంటెలిజెన్స్ అధికారిగా పని చేశాడు. అమెరికాకు అల్‌ఖైదాపై యుద్ధంలో నమ్మిన బంటుగా వ్యవహరించాడు.

## ప్రధాని మోడీకి రాఖీ కట్టిన చిన్నారులు

**న్యూఢిల్లీ, ఆగస్టు19:** ప్రధాని నరేంద్రమోడీ రక్షా బంధన్ వేడుకలను చిన్నారులతో కలిసి చేసుకున్నారు. ఢిల్లీ పాఠశాల విద్యార్థులు సోమవారం ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టారు. అనంతరం మోడీ వారితో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. గతేడాది కూడా ప్రధాని ఇలాగే స్కూల్ విద్యార్థినులతో రాఖీ కట్టించుకున్న సంగతి తెలిసిందే. ఇక, అంతకుముందు రాఖీ పండుగను పురస్కరించుకుని దేశ ప్రజలకు మోడీ శుభాకాంక్షలు తెలియజేశారు. సోదర సోదరీమణుల మధ్య అపరిమిత ప్రేమకు ప్రతీక ఈ రక్షా బంధన్. ఈ పండుగ మీ బంధాలను మరింత తీపికరంగా చేయాలని, ఆప్యాయత, సామరస్య భావాలను బలోపేతం చేయాలని, ప్రజలంతా ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా అంటూ పోస్టు చేశారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 19/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 012153
2nd Prize Rs.7000/- 76332
3rd Prize Rs.3500/-
07877 17550 26171 45437 57429
60553 71674 81504 84971 91845
4th Prize Rs.200/-
0030 0270 1256 1381 2116
2322 3095 3830 8911 9142
5th Prize Rs.100/-
1545 2830 3118 4001 5429
7752 8269 8421 9110 9237
6th Prize Rs.50/-
0085 1276 3027 5053 6753 8493
0164 1345 3057 5205 6786 8494
0217 1384 3193 5235 6930 8607
0301 1486 3235 5467 7053 8743
0485 1572 3259 5517 7091 8749
0516 1865 3284 5804 7307 8884
0595 1923 3322 5854 7329 9101
0600 1932 3662 6059 7525 9125
0687 1960 3780 6074 7577 9265
0688 2004 3791 6117 7607 9330
0702 2300 3865 6275 7753 9466
0720 2363 4059 6319 7916 9526
0887 2427 4209 6377 7946 9766
0901 2590 4225 6382 7984 9802
1052 2680 4367 6468 8083 9875
1088 2748 4758 6643 8148
1136 2973 4760 6665 8213

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 542538
2nd Prize Rs.7000/- 03405
3rd Prize Rs.3500/-
42575 46851 66955 71214 77150
78304 79657 86023 94489 99082
4th Prize Rs.200/-
3043 3566 3981 4005 4869
5794 7862 8916 9316 9821
5th Prize Rs.100/-
0198 0343 1708 3172 4010
5120 5879 7613 8190 8577
6th Prize Rs.50/-
0065 1899 3360 5596 7643 8662
0223 1912 3409 5806 7650 8693
0377 1919 3628 5831 7736 8723
0404 2243 3691 6204 7752 8786
0661 2489 3739 6248 7757 8854
0667 2494 3953 6263 7782 9021
0678 2637 4431 6390 7854 9024
0693 2759 4668 6478 7861 9076
0902 2761 4670 6704 7913 9503
0981 2802 4825 6834 7941 9608
1218 2926 4872 6917 8031 9677
1240 2966 4909 7184 8047 9727
1307 3070 5282 7215 8103 9804
1417 3175 5374 7316 8163 9843
1592 3254 5410 7436 8369 9937
1849 3272 5586 7621 8435
1879 3307 5590 7624 8648

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 726443
2nd Prize Rs.7000/- 53312
3rd Prize Rs.3500/-
00396 10813 25803 47423 54128
66110 69468 84841 87743 92411
4th Prize Rs.200/-
1297 1864 3089 3156 4517
5008 5124 7056 9184 9790
5th Prize Rs.100/-
1374 5050 6362 6844 6949
7093 7159 9236 9273 9889
6th Prize Rs.50/-
0036 1178 2833 4979 6576 8326
0107 1232 2850 5032 6629 8387
0236 1238 3014 5236 6873 8394
0241 1286 3161 5244 7052 8422
0250 1457 3189 5441 7356 8725
0387 1537 3202 5626 7424 8835
0402 1539 3291 5675 7439 8951
0421 1682 3369 5683 7457 9126
0428 1710 3441 5809 7626 9167
0466 1817 3663 5860 7706 9313
0608 2065 3949 6034 7722 9442
0627 2345 4162 6072 7733 9579
0628 2391 4216 6172 7761 9630
0659 2405 4503 6326 7907 9691
0716 2653 4742 6360 7963 9846
0918 2661 4817 6432 8206
1083 2767 4975 6456 8252

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 636222
2nd Prize Rs.7000/- 22033
3rd Prize Rs.3500/-
06186 17866 21990 24579 30586
33926 60223 61540 84664 97997
4th Prize Rs.200/-
0242 1507 3452 4136 6908
7093 7453 9147 9422 9835
5th Prize Rs.100/-
3512 3721 5193 5564 6715
8386 8492 8664 8827 8950
6th Prize Rs.50/-
0031 1861 3144 5028 6963 8543
0052 1956 3513 5039 6968 8567
0166 2026 3576 5067 7059 8732
0234 2036 3582 5382 7126 8745
0246 2100 3584 5544 7162 8810
0694 2124 3638 5655 7231 9084
0734 2237 3706 5669 7247 9087
0887 2351 3876 5749 7430 9177
0977 2413 4050 6009 7856 9180
1013 2457 4278 6147 7976 9373
1030 2517 4606 6307 8120 9547
1068 2739 4677 6362 8162 9574
1190 2831 4721 6396 8171 9633
1390 2850 4773 6466 8307 9713
1546 2991 4818 6564 8407 9972
1581 2993 4953 6641 8408
1795 3114 5017 6691 8451

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 052227
2nd Prize Rs.7000/- 56976
3rd Prize Rs.3500/-
06275 17502 19340 28648 37010
46233 48272 50032 61979 71280
4th Prize Rs.200/-
0449 2998 3422 4633 5431
6487 7692 7713 7943 8706
5th Prize Rs.100/-
0152 0296 2540 2706 4356
4914 5225 5494 5545 6068
6th Prize Rs.50/-
0083 2110 4081 5577 6973 8495
0193 2439 4083 5686 7056 8527
0383 2730 4110 5963 7111 8559
0718 2854 4309 5965 7331 8586
0814 2883 4323 6048 7802 8656
1135 2889 4333 6125 7810 8688
1342 2932 4374 6265 7864 8741
1478 3086 4383 6348 7892 8807
1499 3169 4458 6424 7945 8982
1586 3202 4660 6498 8021 8985
1601 3206 4727 6595 8058 9391
1636 3385 4774 6679 8111 9723
1639 3429 4846 6752 8179 9808
1709 3495 5070 6770 8215 9850
1761 3688 5308 6901 8257 9934
1797 3753 5310 6917 8389
1997 4054 5517 6943 8427

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 334830
2nd Prize Rs.7000/- 22421
3rd Prize Rs.3500/-
07468 19044 22088 43514 59023
72729 78908 79217 82326 89997
4th Prize Rs.200/-
0296 2772 3481 3500 3802
4817 7588 7766 7828 8938
5th Prize Rs.100/-
0539 1730 3170 3755 3884
5135 7669 8444 8709 9601
6th Prize Rs.50/-
0142 1846 3820 5152 6972 8742
0145 2094 4170 5175 7122 8784
0216 2097 4186 5187 7270 8948
0242 2231 4195 5370 7290 9062
0411 2248 4203 5432 7402 9072
0512 2283 4256 5491 7561 9183
0593 2392 4301 5839 7681 9230
0781 2443 4357 6046 7778 9307
0987 2705 4433 6123 7780 9365
1283 2784 4649 6155 7804 9469
1301 2819 4840 6307 7952 9491
1333 2842 4841 6417 8275 9507
1450 2854 4896 6430 8385 9627
1553 3272 5064 6481 8392 9631
1719 3527 5100 6488 8399 9976
1782 3560 5120 6765 8419
1810 3562 5142 6836 8565

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 455218
2nd Prize Rs.7000/- 51699
3rd Prize Rs.3500/-
16801 25006 25865 32341 36282
52946 54444 76929 81931 83534
4th Prize Rs.200/-
0708 1876 2339 3660 4058
6015 7517 7716 8280 8356
5th Prize Rs.100/-
0626 1675 3042 3147 3802
4269 5582 5843 8907 9773
6th Prize Rs.50/-
0024 1294 3397 4844 6351 7720
0164 1721 3469 4906 6357 7985
0185 1750 3555 4951 6421 8538
0252 1933 3574 5059 6508 8637
0317 1950 3643 5231 6605 8700
0451 2008 3649 5241 6766 8713
0460 2181 3668 5250 6840 8757
0611 2219 3736 5287 6849 8770
0764 2350 3806 5583 6960 8845
0773 2667 3896 5710 7015 8968
0830 2904 3961 5790 7115 8971
0953 3095 4029 5991 7125 9074
1031 3203 4062 6010 7283 9200
1190 3322 4306 6027 7298 9484
1191 3346 4465 6088 7329 9832
1193 3364 4689 6231 7490
1198 3393 4755 6319 7551

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 883141
2nd Prize Rs.7000/- 28266
3rd Prize Rs.3500/-
00442 10269 57245 61263 76496
78127 88724 89728 94769 99654
4th Prize Rs.200/-
1367 1933 2522 3418 3580
4088 4378 4772 7398 9416
5th Prize Rs.100/-
1406 2621 3321 3939 5094
5267 5331 7698 8654 9686
6th Prize Rs.50/-
0063 2668 4030 5074 6514 7906
0263 2755 4056 5122 6555 7912
0413 2789 4061 5218 6581 8115
0567 2890 4247 5285 6651 8179
0600 2923 4253 5342 6865 8289
0661 2947 4290 5381 6891 8703
0944 3183 4545 5464 6895 8874
0999 3293 4578 5701 6972 8945
1290 3495 4641 5704 6973 9381
1439 3549 4667 5800 7055 9423
1652 3642 4738 5842 7238 9510
1658 3733 4760 5960 7295 9674
1788 3746 4784 6036 7338 9680
1790 3767 4844 6074 7502 9721
1824 3811 4951 6165 7572 9841
2303 3874 4966 6363 7770
2520 3922 4982 6469 7878

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 978475
2nd Prize Rs.7000/- 45584
3rd Prize Rs.3500/-
03286 07181 29948 52231 69110
75642 83380 86186 89077 95328
4th Prize Rs.200/-
0266 0712 1057 1325 3829
3939 4017 4424 6257 6816
5th Prize Rs.100/-
2777 2976 5018 5070 6266
6338 6703 8046 8932 9459
6th Prize Rs.50/-
0045 1635 3062 4821 6222 7833
0259 1953 3203 5049 6247 8017
0279 2030 3254 5170 6342 8031
0311 2137 3285 5273 6469 8077
0351 2151 3305 5339 6499 8330
0769 2183 3388 5347 6590 8663
0861 2312 3463 5416 6606 8717
1002 2660 3556 5598 6609 8864
1044 2722 3591 5674 6979 9018
1096 2741 3862 5737 7177 9261
1161 2747 3983 5892 7268 9399
1192 2805 4040 5945 7327 9517
1289 2883 4276 5960 7378 9530
1348 2917 4309 5975 7454 9575
1361 2969 4352 5977 7507 9987
1377 2980 4556 5982 7555
1511 2997 4773 6032 7815

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 171330
2nd Prize Rs.7000/- 35176
3rd Prize Rs.3500/-
10773 13015 16617 28255 38824
43572 66864 68803 71443 96269
4th Prize Rs.200/-
0590 0624 2156 3067 3128
3524 3745 4593 6283 6426
5th Prize Rs.100/-
0268 1418 1825 3243 3619
3645 4011 4024 4882 8117
6th Prize Rs.50/-
0175 1624 3694 5334 7499 8780
0285 1913 4043 5354 7623 8839
0376 1926 4056 5356 7633 8903
0519 1931 4094 5436 7796 8904
0536 2280 4254 5556 7912 9114
0780 2281 4288 5694 7936 9192
0783 2324 4367 5844 7961 9219
0832 2539 4568 6237 8037 9418
0833 2556 4611 6239 8223 9554
0911 2558 4728 6697 8233 9574
0959 2586 4974 6741 8310 9646
0986 2932 5170 6852 8378 9722
1233 3235 5194 6932 8453 9876
1337 3455 5262 7141 8625 9944
1393 3561 5271 7285 8647 9947
1555 3610 5321 7294 8690
1570 3638 5326 7425 8713

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 153509
2nd Prize Rs.7000/- 75866
3rd Prize Rs.3500/-
18525 29476 42229 42953 53176
64213 75225 86432 97158 97724
4th Prize Rs.200/-
0179 0348 0439 1948 2638
4168 6568 8805 9076 9629
5th Prize Rs.100/-
3031 3217 3596 3793 4415
6135 6570 8243 8951 9259
6th Prize Rs.50/-
0041 2073 3276 5201 7945 9078
0177 2143 3376 5309 7955 9123
0293 2213 3455 5430 8048 9127
0420 2242 3569 5517 8063 9182
0588 2266 3698 5602 8237 9273
0660 2309 3894 6264 8240 9275
0795 2311 3918 6355 8398 9277
0842 2465 4132 6396 8435 9280
1033 2552 4212 6737 8436 9356
1135 2850 4256 6994 8476 9433
1293 2896 4335 7054 8484 9615
1334 2935 4399 7066 8551 9791
1438 3071 4516 7312 8731 9917
1548 3077 4601 7492 8841 9932
1689 3173 5025 7565 8978 9956
1907 3201 5113 7686 9004
1927 3260 5167 7896 9075

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 139226
2nd Prize Rs.7000/- 74831
3rd Prize Rs.3500/-
17287 17683 28523 39652 41962
52489 52968 63951 85427 96552
4th Prize Rs.200/-
1287 1356 2091 4437 4977
5078 5942 8664 9375 9500
5th Prize Rs.100/-
1430 1710 2509 2821 3348
3433 7863 8136 8914 9921
6th Prize Rs.50/-
0259 1379 2663 4714 6445 7977
0293 1578 2867 4824 6648 8036
0550 1699 2952 4901 6726 8182
0591 1735 3063 4978 6788 8369
0604 1910 3099 5016 6821 8588
0678 1953 3110 5089 6838 8700
0890 2034 3151 5096 6897 8867
0973 2127 3452 5357 7011 8972
1003 2295 3574 5377 7047 9012
1043 2312 3711 5511 7065 9042
1080 2444 3791 5513 7157 9093
1135 2500 4100 5683 7541 9243
1144 2564 4184 5940 7582 9402
1171 2578 4191 6049 7623 9415
1222 2610 4455 6061 7726 9648
1312 2636 4568 6192 7879
1315 2637 4600 6381 7924


# 300 పడకలకు విస్తరణ

>> అవకతవకలకు పాల్పడిందని వీటిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించమన్నారు. కేంద్రం నుండి వచ్చిన నిధులన్నింటి గత ప్రభుత్వం పక్కదారికి మళ్లించిందని కార్మిక శాఖను భ్రష్టు పట్టించిందని మంత్రి అన్నారు. 10 మంది కార్మికులున్న ప్రతి సంస్థను ఇయస్ఐ పరిధిలోకి తెస్తామని ఇయస్ఐ మెంబర్ షిప్ పెంచుతామని వచ్చే 5 సంవత్సరాల్లో 25 లక్షల మెంబర్‌షిప్ పెంచే లక్ష్యంలో పనిచేస్తున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయం తురువాత ప్రాధాన్యతగల కార్మిక రంగాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక కర్మగారాలు బాయిలర్స్ అండ్ ఐయమ్ఎస్ శాఖ ప్రభుత్వ కార్యదర్శి యంయం నాయక్, యంఎల్‌సి పి.అశోక్ బాబు కార్మిక రాజ్య భీమా వైద్య సేవల డైరెక్టర్ వి.ఆంజనేయులు, ఇయస్ఐసి ప్రాంతీయ సంచాలకులు ఎ.వేణు గోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఒప్పందం

>> 2019 వరకు ఎపికి వచ్చిన అనేక కంపెనీల్లో ఫాక్స్‌కాన్ కూడా ఒకటని లోకేష్ గుర్తు చేశారు. ఈ సంస్థ నిర్మించే మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ప్రజాప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నామని, ఆ లక్ష్య సాధనలో ఫాక్స్‌కాన్ ప్రధాన భూమిక పోషించాలని మంత్రి ఆకాంక్షించారు. అనుమతుల నుండి ఉత్పత్తి వరకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.పారిశ్రామికంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.అవసరమైన రాయితీలు,మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు.

# అక్టోబర్ 4 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

>> విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు ప్రణాళికలు రూపొందించే దిశగా చూడనున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు ఉంటుంది. నవరాత్రి బహ్మోత్సవాలకు తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ సాయంత్రం అంకురార్పణం, 4న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆధ్వర్యంలో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యాయి.

**వాహనసేవల వివరాలు:**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 4 శుక్రవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 5 శనివారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 6 ఆదివారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 7 సోమవారం | కల్పవృక్షవాహనం | సర్వభూపాలవాహనం |
| 8 మంగళవారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 9 బుధవారం | హనుమంతవాహనం | స్వర్ణరథం (సాయంత్రం) |
| 10 గురువారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 11 శుక్రవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 12 శనివారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |

## వారం - వర్జ్యం

తేది : 20-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పాడ్యమి రా.8.33,
శతభిష రా.3.09,
వర్జ్యం మ.12.10-1.35,
దు.ఉ.8.32-9.23, 2) రా.11.43-12.34,
శుభసమయం : ఉ.11.15-12.05,
సా.5.10-5.40
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** సంతానం నూతన సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. వాహన యోగం.

**వృషభం :** ఆర్థిక లావాదేవీలు కొంత నిరుత్సాహానికి గురి చేస్తాయి. ఇంటా బయటా అనుకూలం.

**మిథునం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది.

**కర్కాటకం :** అనుకోని అవకాశాలు పొందుతారు. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**సింహం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి కాస్త మెరుగు పడుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

**తుల :** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** ఆకస్మిక బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందుతారు.

**కుంభం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ఆకస్మిక విదేశీ పర్యటనలు వుంటాయి.

**మీనం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-8Pg3exHMNWJQEC.qxd:20-8Pg3exHMNWJQEC.qxd 1/1/02 6:07 AM Page 1



# మాస్టర్‌ప్లాన్‌తో శ్రీకాళహస్తీశ్వరాలయానికి కొత్త అందాలు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 19 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు మాస్టర్‌ప్లాన్ అమలు కమిటితో చర్చించిన తరువాత శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పత్రికల వారికి తెలిపారు. నిపుణుల కమిటితో శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో 'మాస్టర్ ప్లాన్ అమలుకు నియమించిన కమిటి' సమావేశం జరిగింది. ఈ కమిటి పర్యవేక్షకులు, పరిశీలకులు సీనియర్ ఇంజనీర్ కొండలరావు, దేవాదాయశాఖ చీఫ్ ఇంజనీర్ శేఖర్ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి,ఇఇ నూకారత్నంలతో పాటు కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఐదేళ్ళుగా పరిశీలనలు జరుపుతున్న 'ద్రోణా కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులు' కూడా హాజరయ్యారు.ఈ సమావేశంలో 2017-18,2020-21లలో రూపొందించిన ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. కొండల రావు మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి ఎంఎల్‌ఏకు వివరించగా. ద్రోణా కన్సల్టెంట్స్ రూపకర్తలు మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన మార్పు చేర్పులు వివరించారు.గతంలో ఆలయం చుట్టుపక్కల మాత్రమే పరిమితం చేసిన ప్లాన్‌ను భరద్వాజతీర్థంలో కూడా అమలుకు రూపొందించినట్లు వివరించారు. వారి ఆలోచనలను ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డికి

## ప్రపంచ దేశాల్లో గుర్తింపునకు ప్రణాళికలు: ఎమ్మెల్యే

వివరించారు.దేవాదాయశాఖ సిఇ శేఖర్ మాట్లాడుతూ శ్రీకాళ హస్తీశ్వరాలయం అమ లు చేయనున్న మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కొన్ని మార్పులు చేర్పులు సూచించారన్నారు.కొత్త సూచనలు చేసారన్నారు.అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని పెంచాలి: ఎంఎల్‌ఏశ్రీకాళహస్తీశ్వరాలయ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో పెంచటానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నట్లు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వివరించారు. మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి కమిటితో చర్చించామన్నారు. అయితే కన్సల్టెన్సీ రూపొందించిన ప్రణాళికలు కొన్ని మార్పులు సూచించామన్నారు. మరో వారంలో వారితో మరోసారి చర్చిస్తామన్నారు.రోడ్లను అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం నుంచి నిధులు సాధిస్తామని ఎంఎల్‌ఏ ప్రకటించారు. అయితే ఈ దివ్యక్షేత్రాన్ని తిరుమలలా తీర్చి దిద్దుటకు,కైలాసగిరుల్లో 'కాటేజీల'ను ఏర్పాటు చేయుటకు బడా కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆహ్వానిస్తున్నామని సుధీర్‌రెడ్డి వివరించారు. ఇప్పటికే తాను మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో మాట్లాడానని వారు స్థలం కేటాయిస్తే కాటేజీలు నిర్మాణానికి సిద్ధమని వివరించారన్నారు.తన తండ్రి మంత్రిగా ఉన్నపుడు కర్నాటక ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు.ప్రపంచ దేశాల్లో శ్రీకాళహస్తీశ్వ రుని ఖ్యాతిని పెపొందించటకు ప్రణాళికలు రూపొందించుటకు ఆదేశించామన్నారు. తిరుమలేశుడు బాలాజిగా ప్రపంచ దేశాలకు తెలుసునని అయితే శివయ్య అంటే ఎంతో భక్తి భావం యూరప్ దేశాల్లో ఉందన్నారు.మన చరిత్రను కాపాడుకుంటూ భావి తరాలకు అవసరమైన సమాచారాన్ని అందించుటకు ప్రయత్నిస్తున్నామని సుధీర్‌రెడ్డి తెలిపారు. ఇ పార్కు ఏర్పాటు చేసి అక్కడ శివయ్యతో పాటు ఆడుతూ పాడుతూ విద్యనభ్యసించే విధానాలను అమలుకు సూచించామన్నారు. ఇక మాస్టర్ ప్లాన్‌ను కేవలం ఆలయం చుట్టూ మాత్రమే కాకకుండా విస్తృతపరచుటకు చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వివరించారు.



# రాష్ట్రంలో తొలిస్మార్ట్ మీటర్ ఏర్పాటు

**-ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు**

**తిరుపతి,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాతోబాటు విద్యుత్ ఆదాలో భాగంగా స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు సత్ఫలితాలనిస్తుందని ఏపిఎస్‌పిడిసి ఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ హెచ్‌టి సర్వీసుకు తొలిస్మార్ట్‌మీటర్ తిరుపతిలో ఏర్పాటుచేశామ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వకార్యాలయాల హెచ్‌టి సర్వీసులకు స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో ఈనెల 4న తిరుతిలో స్మార్ట్ మీటరు ఏర్పాటు జరిగిం దన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్‌మీటర్లు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. తదనుగుణంగా ఎస్‌పిడిసి ఎల్ పరిధిలో అన్నమయ్యజిల్లా రైల్వేకోడూరు లోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో స్మార్ట్‌మీటర్ ఏర్పాటు చేశామన్నారు. సంస్థ పరిధిలో ప్రభుత్వ హెచ్‌టి సర్వీసులకు ,అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆలయంలో వేడుకగా శ్రావణ ఉపకర్మ



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో పౌర్ణమిఘడియల సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం వేడుకగా శ్రావణ ఉపకర్మ వైభవంగా జరిగింది. ఉదయం 6గంటలకు శ్రీకృష్ణస్వామిని భూవరాహస్వామి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి శాస్త్రోక్తంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరిజలం, చందనంతో స్నపన తిరు మంజనం నిర్వహించారు. అనంతరం కృష్ణస్వామి ఉత్సవమూర్తికి నూతన యజ్ఞోపవీతాన్ని సమర్పించి, ఆస్థానం జరిపించారు. అక్కడ నుండి కృష్ణస్వామి ఊరేగింపుగా ఆలయానికిచేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పేష్కార్ హిమత్‌గిరి,అర్చకులు పాల్గొన్నారు.

## శ్రావణ పౌర్ణమి గరుడసేవ



**తిరుమల, ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమవారంరాత్రి ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మల యప్పస్వామికి గరుడవాహనసేవ వేడుకగా నిర్వహించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న స్వామివారిని వాహనమండపం వద్ద గరుడవాహనంపై ఆలయ అర్చకులు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రాలు, కర్పూర హారతులు సమర్పించిన అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య స్వామివారి వాహనం ఊరేగింది. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు పాల్గొన్నారు.

# కలుషితాహారంతో విద్యార్థులు మృతిపై విచారం వ్యక్తం చేసిన మాజీ సిఎం జగన్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసనట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్తులు మరణించిన ఘటనపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదుపాయాలను అందించాలని మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు, బురద, జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కాగా అనకాపల్లి జిల్లా కైలాసపట్టణంలో అనాథాశ్రమంలో కలుషితాహారం తిని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జాషువా, భవాని శ్రద్ధ మరణించారు. మిగతా 24 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. అనకాపల్లి ఏరియా ఆసుపత్రుల్లో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తుండగా నర్సీపట్నం ఆసుపత్రిలో ఏడుగురు విద్యార్థులకు చికిత్స పొందుతున్నారు. రాఖీ శుభాకాంక్షలు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికి ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రక్షాబంధన్ సందర్భంగా ఎక్స్‌వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.తన పట్ల అక్కచెల్లెమ్మల ఆదరణ మరువలేనన్నారు.అక్క చెల్లెమ్మల సంక్షేమానికి ఎల్లప్పుడు తాను అండగా నిలుస్తానని ఆయన ప్రకటించారు.ఆడబిడ్డలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు,ఎక్కడ ఆడబిడ్డలకు ఇబ్బంది కలిగినా అక్కడ తాముంటామని స్పష్టం చేసారు.

## ఫైబర్ నెట్ మాజీ ఎండి మధుసూదన్‌రెడ్డి సస్పెన్షన్

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఫైబర్‌నెట్ లిమిటెడ్ మాజీ ఎండీ మధుసూదన్‌రెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫైబర్‌నెట్‌లో అక్రమాలకు పాల్పడినట్లు మధుసూదన్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఫైబర్‌నెట్‌లో అక్రమాలతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిలినట్లు అధికారులు గుర్తించారు. అవినీతి కప్పిపుచ్చుకునేందుకు ఆయన యత్నించారని జీవోలో ప్రభుత్వం వెల్లడించింది. నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగుల నియామకం చేపట్టారని సాక్ష్యాలను ధ్వంసం చేస్తున్నారని పేర్కొంది. కేంద్ర సర్వీసు నిబంధనలను ఉల్లఘించిన కారణంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది.

## టిటిడిలో ప్రక్షాళన స్పష్టంగా కనిపించింది

**- కార్యాలయాల్లో ఫైళ్లుసంరక్షణ విభాగాధిపతులదే:మంత్రి పయ్యావుల**



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండునెలలు దాటిన టిడిపి కూటమి ప్రభుత్వంలో తిరుమలలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన కనిపిస్తోందని, భక్తులకు సంతోషంగా స్వామివారి దర్శనం కల్పిస్తున్నారని రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్రంలోకూడా ప్రభుత్వం మార్పు ప్రజల్లో స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రభుత్వశాఖల్లో సంబంధిత ఫైళ్ళు సంరక్షణ బాధ్యత ఆయా విబాగాధిపతులేదేనని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు క్యూలైన్లలో నిరంతరయంగా నాణ్యతతో అన్నప్రసాదాలు పంపిణీ జరుగుతోందని, తోపులాట లేకుండా సామాన్యభక్తులు దేవుని దర్శనం చేసుకుంటున్నారని అన్నారు. ధర్మపరిరక్షణలో భాగంగా తిరుమలలో మార్పు మొదలైందని తెలిపారు. టిటిడి కల్పిస్తున్న సౌకర్యాల పట్ల భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా స్వేచ్ఛగా వారివారి భావవ్యక్తీకరణను వెల్లడిస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని కూడా ప్రశ్నించే అవకాశం ప్రజలకు కల్పించడం శుభపరిణామమన్నారు. రాష్ట్రంలో ప్రజలు అన్ని విదాలా ఆనందంగా ఉండాలని, పేదప్రజలు ఆర్థికంగా ఎదగాలనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష అన్నారు. రాష్ట్ర ఆర్థికమంత్రి హోదాలో పయ్యావుల కేశవ్ తొలిసారిగా సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయఅధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# టమోటాలు లోడింగ్ కావాలంటే అసోసియేషన్‌దారులకు కప్పం కట్టాలి

**అసోసియేషన్‌దారులపై చర్యలు తీసుకోవాలని రైతులు, టమోటా బయ్యర్లు బెంగుళూరు హైవే పై నిరసన**





**అనంతపురం రూరల్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీలో గల టమోటా మండిలో టమోటాలు వాహనాలో లోడింగ్ కావాలంటే లారీ అసోసియేషన్‌దారులకు రైతులు,టమోటా బేయర్లు కప్పం కట్టాలసిందే టమోటా రవాణా కోసం లారీ అసోసియేషన్‌కు సంబంధించిన వాహనాలనే ఉపయోగించాలని లారీ అసోసియేషన్‌దారులు హుకుం జారీ చేయడంతో దానిని వ్యతిరేకిస్తు హుకుం జారీ చేసిన అసోసియేషన్‌దారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు,టమోటా బేయర్లు బెంగుళూరు హైవే పై దాదాపుగా 1గంట పాటు నిరసన తెలియజేసి కుర్చీలను పగలగొట్టి వాటికి నిప్పు పెట్టారు. ఈ సందర్భంగా రైతులు,టమోటా బేయర్లు మాట్లాడుతూ టమోటాలు లోడింగ్‌కు వెళ్లకుండా లారీ అసోసియేషన్‌దారులు అడ్డుపడుతుండంతో తోటలలో పికిన టమోటాలు అక్కడి ఉండిపోయి రెండు మూడురోజులకు మార్కెట్‌కు రావడంతో ధర తక్కువగా పోయి తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. టమోటా లారీ అసోసియేషన్‌దారుల ఇష్టానుసారంగా వ్యవహరిస్తు రైతులను,టమటా బేయర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని అంతే కాకుండా టమోటా రవాణాకు లారీ అసోసియేషన్‌కు సంబందించిన వాహనాలనే ఉపయోగించాలని హుకుం జారీ చేయడంతో పాటు లోడింగ్‌కు రూ. 2 వేల నుంచి రూ.5 వేల వరకు ధరను పెంచారని వీటీ వలన అటు టమోటా బేయర్లు,ఇటు రైతు అందరం ఎంతో నష్టపోవడం జరుగుతుందని లారీ అసోసియేషన్‌దారుల హుకుంకు వ్యతిరేకంగా టమోటా బేయర్లు, రైతులందరం బెంగుళూరు హైవే పై నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. టమోటాలువాహనాల్లో లోడింగ్ చేయనికుండా అడ్డు పడుతు రైతులను,టమోటా బేయర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న టమోటా రవాణా లారీ అసోసియేషన్‌దారులపై కఠిన చర్యలు తీసుకుని టమోటాలు వాహనాల్లో మునుపటిలాగే లోడింగ్ కొనసాగే విధంగా చూడాలని వారు అధికరులను కోరారు. రైతులు,టమోటా బేయర్లు బెంగుళూరు హైవే పై నిరసనతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పాడి వహదరులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# మహిళా సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

**- ఉండవల్లిలోని నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుక**

**- మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టిన తెలుగు మహిళలు**



**మంగళగిరి,ఆగస్టు 19,ప్రభాతవార్త :** మహిళా సంక్షేమం,భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఉండవల్లిలోని నివాసంలో రాఖీ పౌర్ణమి వేడుక ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గానికి చెందిన తెలుగు మహిళా ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్‌కు హారతి ఇచ్చి రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా అక్కాచెల్లెమ్మలకు మంత్రి నారా లోకేష్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ..పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలిచామన్నారు.మహిళలకు ఆస్తిలో సమానహక్కుతో పాటు మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మహిళల స్వయం ఉపాధికి కృషిచేశామన్నారు.అంతకుముందు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,మాజీ మంత్రి పీతల సుజాత,టిడిపి ద్వాక్రా అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీతతో పాటు పలువురు మహిళలు మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిఎం తిరుపతి జిల్లా పర్యటనలో డిజిపి భద్రత



**రేణిగుంట,ఆగస్ట్ 19ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుపతి జిల్లాలో శ్రీసిటీ,నెల్లూరు జిల్లా పర్యటనలో రాష్ట్రడిజిపి ద్వారక తిరుమలరావు పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. సోమవారంమద్యాహ్నం తిరుపతికి విచ్చేసిన సిఎం చంద్రబాబు నాయుడుతోబాటు తిరుగుప్రయాణమయ్యే వరకు పూర్తిస్థాయిలో భద్రతను పరిశీలించి ప్రశాంత వాతావరణం నెలకొల్పారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్నాం న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మణరావు, వేలుమణి



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులందుకున్నామని, మనసు ఎంతో ప్రశాంతంగా ఉందని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ జస్టీస్ వై.లక్ష్మణరావు, తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వేలుమణి తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి న్యాయమూర్తులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ఎస్‌పిఎఫ్ డిజి అనిల్‌కుమార్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్‌గా నిలవాలి :బైరా రామకోటేశ్వరరావు



**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి ఏర్పాటైన తరువాత ప్రజలకు అన్ని రకాలు సంక్షేమ పథకాలు సులభంగా అందుతున్నాయని, రాష్ట్రాన్ని ముందుకు అభివృద్ధిలో తీసుకెళ్ళేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని డైరెక్టర్‌ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం,అవగాహనతో రాష్ట్రాన్ని మనదేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలపాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. కుటుంబంతో కలసిసోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయఅధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# సైకిల్ ఎక్కిన ఏడుగురు వైఎస్సార్సీ కౌన్సిలర్లు



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి కౌన్సిలర్లు

**గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు సొంత పార్టీ వీడి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమక్షంలో ఆలూరులోని ఆయన స్వగృహంలో టిడిపిలో చేరారు. నాగరత్న (వాసు), మాణిక్యమ్మ, మహాలక్ష్మీ, ఆలూరు హర్షియాబేగం, విద్యారాణి, నగేష్, చాముండేశ్వరి టిడిపిలో చేరిన వారిలో వున్నారు. కౌన్సిలర్ల వీక్‌నెస్‌ను క్యాచ్ చేసుకున్నట్లు సమాచారం. కేవలం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ ఏకగ్రీవ ఆమోదం కోసమే వైసిపి కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్‌గా వున్న జిపి తిమ్మారెడ్డి కొన్ని అనివార్యకారణాల వల్ల తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఖాళీ ఏర్పడ్డ స్టాండింగ్ కౌన్సెల్ భర్తీ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కౌన్సెల్ ఎన్నికకు అవసరమైన మెజార్టీ టిడిపికి లేదు. దీంతో మిగిలిన వైసిపి కౌన్సిలర్ల కోసం టిడిపి నాయకులు వేట ప్రారంభించి విజయవంతమయ్యారని చెప్పాలి. ప్రస్తుతం కౌన్సిల్‌లో మొత్తం 37 మంది కౌన్సిలర్లు వున్నారు. ఇందులో తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ఏడుగురు, సిపిఐ పార్టీ నుండి ఒకరు వున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు నలుగురు కౌన్సిలర్లు వై.సుధాకర్, ఉడదాల ప్రభాకర్, భాస్కర్‌తో పాటు రవీంద్రకుమార్ టిడిపిలోకి వెళ్లారు. ఒకవేళ సిపిఐ కౌన్సిలర్ టిడిపికి మద్దతు ఇచ్చినా 12 మంది సభ్యుల మద్దతు వుంటుంది. ఇంకా అవసరమనుకుంటే ఎక్స్ అఫిషియో సభ్యులుగా వున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపి అంబికా లక్ష్మీనారాయణతో కలిపితే టిడిపి సంఖ్య 14కు చేరుతుంది. కౌన్సిల్ ఆమోదానికి మ్యాజిక్ ఫిగర్ 19 మంది అవసరమవుతారు. ఈ లెక్కన ఇంకా ఐదుగురి వైసిపి కౌన్సిలర్ల అవసరం అనివార్యమవుతుంది. దీంతో పలు ప్రయోగాలు ఉపయోగించి స్వచ్ఛంధంగా వారే పార్టీలోకి వచ్చేలా చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ కోసం దాదాపు 8 మంది న్యాయవాదులు దరఖాస్తు చేసుకుని పోటీలో వున్నట్లు తెలుస్తోంది. టిడిపి తరుపున బిఎస్ కృష్ణారెడ్డి, ఎన్ఎల్ ప్రసాద్, టి.లక్ష్మీనారాయణ, ఆర్.బడేసాబ్, ఎస్.వెంకటేశ్వర్లు, హేమాద్రి, స్వతంత్ర అభ్యర్థిగా టి.బాబు, వైసిపి తరుపున సి.గోపాలకృష్ణ పోటీలో వున్నట్లు సమాచారం. ఎన్నికైన వారి పదవీకాలం 3 ఏళ్లతో పాటు 15 వేల రూపాయల గౌరవవేతనం ఇవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా వుండగా టిడిపి న్యాయవాదుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్నట్లు భోగట్టా. దీంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎవరివైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

Rc.No.1536/2024/TO **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 14.08.2024

విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్‌లో 2024-25 సంవత్సరానికి అంచనా వ్యయం : రూ.20.00 లక్షలతో 4 పనుల కొరకు ఇ-టెండర్లు పిలవబడుతున్నవి. పనులు 4. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 21.08.2024 ఉ.10.00గం. ముగింపు తేది: 06.09.2024 మ.12.00గం. వరకు. తదుపరి వివరాలు https://tender.apeprocurement.gov.in వద్ద దర్శించండి. ఫోన్ నెం: 9440168997.

సం/-. క్యూరేటర్, ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్, విశాఖపట్నం.

DIPR.No. 13904/CL/Advt/1/1/2022-23 తేది: 19.08.2024

20-8Pg6exHMNWJQE.qxd:20-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1



# గుంటూరు డివిజన్ రైల్వే టిక్కెట్ కౌంటర్‌లలో క్యూఆర్ కోడ్

## ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి :డిఆర్ఎం ఎం.రామకృష్ణ

**సచివాలయం. ఆగస్టు 19. ప్రభాతవార్త.** గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే స్టేషన్ టిక్కెట్ కౌంటర్‌లలో క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ తెలిపారు. గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే కౌంటర్‌లలో 19 ఆగస్టు 2024 నుండి రిజర్వ్ చేయబడిన మరియు అన్ రిజర్వ్ చేయని టిక్కెట్ల కొనుగోలు కోసం అన్ని స్టేషన్లలోని టికెటింగ్ కౌంటర్‌లలో క్యూఆర్ కోడ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని, దీనిని ప్రయాణికులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టడంతో గుంటూరు డివిజన్ పరిధిలో యూటిఎస్ మరియు పిఆర్ఎస్ కౌంటర్ల ద్వారా టిక్కెట్లు కొనుగోలు ఇప్పుడు మరింత సులభమవటంతో పాటు ప్రయాణికులకు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. ద్రవ్య లావాదేవీలను తగ్గించడానికి గుంటూరు డివిజన్ డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తుందన్నారు. అనేక మార్గల్లో నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి జనరల్ బుకింగ్ మరియు రిజర్వేషన్ కౌంటర్లలో డిజిటల్ చెల్లింపులను పెంచడానికి రైల్వే టిక్కెట్ల కొనుగోలు కోసం క్యూ ఆర్ కోడ్ (క్విక్ రెస్పాన్స్) ద్వారా టిక్కెట్ చార్జీని చెల్లించే అదనపు సౌకర్యాన్ని ప్రవేశపెట్టం జరిగిందన్నారు. టిక్కెట్లను తక్షణమే సేకరించడమే కాకుండా నగదును తీసుకెళ్లే అవసరం లేకుండా ఖచ్చితమైన చార్జీను ఇవ్వడంలో ఇది సులభతరం అవుతుందన్నారు. గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే స్టేషన్లలోని టిక్కెటింగ్ కౌంటర్‌లలో టిక్కెట్ విండో వెలుపల ప్రత్యేక పరికరాలు అందించబడ్డాయన్నారు. టిక్కెట్‌ను జారీ చేయడానికి సంబంధించిన అన్ని వివరాలను సిస్టమ్‌లోకి అందించిన తరువాత చెల్లింపును అంగీకరించే ముందు ఈ పరికరాల్లో క్యూఆర్ కోడ్ ప్రదర్శించడుతుందన్నారు. మొబైల్ ఫోన్‌లో ఉన్న చెల్లింపు యాప్‌ల ద్వారా ప్రయాణికులు దానిని స్కాన్ చేయవచ్చునన్నారు. మొత్తం రసీదుని నిర్ధారించిన తరువాత టిక్కెట్ జనరేట్ చేయబడి ప్రయాణికుడికి జారీ చేయబడుతుందన్నారు.

గుంటూరు డివిజన్‌లోని అన్ని రైల్వే స్టేషన్లలో ఈ క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసిన సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిహెచ్ ప్రదీప్ కుమార్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.కమలాకర బాబు మరియు కమర్షియల్ అండ్ టెక్నికల్ స్టాఫ్, అధికారులు మరియు సిబ్బందిని డిఆర్ఎం రామకృష్ణ అభినందించారు.



మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# ఇంద్రకీలాద్రిపై కోలాహలంగా గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 19, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ సోమవారం కోలాహలంగా జరిగింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి టెంకాయలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తుల జయజయ నాదాల నడుమ ప్రత్యేకరథంలో వేంచేసియున్న శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగుస్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణలో భక్తులను అనుగ్రహించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనాలు, వేదనాదాల తో ముందుగా ఊరేగింపుగా పండితులు, ఆలయ ఇఓ, అధికారులు, సిబ్బంది భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. మహామండపంకుచేరుకున్న అనంతరం అక్కడ శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**- ఆగమోక్తంగా పవిత్రోత్సవాలు:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ పవిత్రోత్సవాల సందర్భంగా ఈనెల 18 నుండి 20 వరకు 3రోజులు అన్ని ఆర్జితసేవలను నిలిపివేస్తున్నామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. 20 వ తేదీ మంగళవారం కూష్మాండబలి, 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జన, మహాదాశీర్వవచనము తో కార్యక్రమం పరిపూర్ణమవుతుందన్నారు.

**- దుర్గమ్మ సేవలో మంత్రి వాసంశెట్టి సుభాష్:** దుర్గమ్మను సోమవారం మంత్రి వాసంసెట్టి సుభాష్ దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సమేతంగా ఆలయానికి రాగా వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం మంత్రి మహామండపంలోని 2వ అంతస్తులో నిత్యాన్నదానంలో భోజనం చేశారు. భక్తులనడిగి భోజనం వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

**- దుర్గమ్మవారికి నృత్యార్చన:** ధర్మపథంలో భాగంగా ఆదివారం కళావేదికపై నరసాపురంకుచెందిన ఆదిపరాశక్తి నృత్యనికేతనం నాట్యాచార్యులు వలవల అనంతలక్ష్మి దేవి నేతృత్వంలో శిష్యబృందం సర్వదేవతాస్తుతి, శివ పార్వతి తాండవలాస్యనృత్యకేళి, గణపతికీర్తన, దేవీకీర్తన, అమ్మలగన్నయమ్మ, స్వాగతనృత్యం, కదిరి నరసింహుడ, లింగాష్టకం, దండాలు అమ్మోరుతల్లి, శివపంచాక్షరి స్తోత్రం, దేవీకీర్తన దుర్గమ్మ కనకదుర్గమ్మ, కనకదుర్గావైభవం, మహిషాసుర మర్దనిస్తోత్రంలకు అనుగుణంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు.



గిరి ప్రదక్షణలో భక్తుల భజనలు

## సీమాంధ్ర మీదుగా సికింద్రాబాద్-వేళాంగణి మధ్య మరో ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 19 ప్రభాతవార్త** తమిళనాడులోని ప్రఖ్యాతపుణ్యక్షేత్రమైన వేళాంగణికి తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే యాత్రికుల కోసం దక్షిణ మధ్య రైల్వే మరోజత ప్రత్యేక రైలు సర ఈవసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 29, సెప్టెంబర్ 07 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి వెళాంగణి వెల్లే నెంబర్07127 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఉదయం 8:25 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు వేళాంగణి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వేళాంగణిన నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07128 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30, సెప్టెంబర్08 తేదీల్లో 10:45 గంటలకు వేళాంగణి నుంచిబయల్దేరి రెండు రోజు తెల్లవారు ఝామున 3:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గం మధ్యలో తెలుగు రాష్ట్రాల్లో నల్గొండ, మిర్యాల గూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంటలతోపాటు తమిళనాడులోని ప్రముఖ స్టేషన్‌లలో నిలుస్తాయి.

## అన్నా క్యాంటిన్ చుట్టూ సమస్యల వలయం

### ముందు ఆటో స్టాండ్: పక్కన వైన్‌షాపు అడ్డంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రంలో నిరు పేదల ఆకలి తీర్చుటకు రెండు అన్నా క్యాంటిన్లను ఏర్పాటు చేసారు. ఒకటి ఏరియా ఆసుపత్రికి వెళ్ళు దారిలో ఏర్పాటు చేసారు. ఇది ప్రశాంత వాతావరణంలో ఉంది. ఇక మరో క్యాంటిన్ ఇటు శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు, ఉదయం పనులకు వెళ్ళు భవన నిర్మాణ కార్మికులు, వివిధ పనులకు వెళ్ళు కార్మికుల ఆకలి తీర్చటానికి స్వర్ణముఖి నది వద్ద ఉన్న 'అన్నా క్యాంటిన్‌కు' సవాలక్ష సమస్యలు చుట్టుముట్టాయి. అన్నా క్యాంటిన్ ఉంది కానీ కనబడి కనబడనట్లు మారింది. ఇటు ఆటో స్టాండ్ అటు వైన్‌షాపు, ముందు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలతో ఉంది.



అన్నా క్యాంటిన్ ముందు ట్రాన్స్‌ఫార్మర్

**క్యాంటిన్ పక్కనే వైన్ షాప్:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రజలకు కనబడే అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసిన అధికారులు ఎందుకు పట్టించుకోలేదో ఏమో కాని పక్కనే వైన్ షాపును గుర్తించలేదేమో? ఇక గతంలో అన్నాక్యాంటిన్ బాగా కనబడేది. ట్రాఫిక్ అంటూ పోలీసులు దేవస్థానంకు సంబంధించిన భక్తులకు తిరుపతి నుంచి వచ్చే వారికి స్టాపింగ్ ఏర్పాటు చేసారు. ఇక పెండ్లిమండపం వద్ద ఉన్న రోజు వారి కూలీల అడ్డాను ఇక్కడే ఏర్పాటు చేసారు. ఇక ఆటో స్టాండ్ ఇక్కడే. ఖాళీ స్థలం కనబడితే చాలు అన్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయటం ఆనవాయితిగా మారి ఇక్కడ రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసారు. ఇది ప్రమాదకరం. ఇలా సమస్యలన్నీ ఒకే చోట గుమిగూడినట్లు చోటు చేసుకున్నాయి. అన్నా క్యాంటిన్ ఎంతో మహోన్నత ఆశయంతో ఏర్పాటు చేసారు. పక్కనే ప్రభుత్వ వైన్ షాపును ఏర్పాటు చేసారు. దానిని ఎత్తించాలని గతంలో ప్రయత్నాలు జరిగాయి. కానీ ప్రభుత్వం మారింది కానీ వైన్ షాపు మాత్రం శాశ్వతంగా అక్కడే నిలిచింది. అన్నా క్యాంటిన్ మూతపడింది. కొత్త ప్రభుత్వం వచ్చింది. అన్నా క్యాంటిన్ తెరచుకొనుటకుముస్తాబైంది. కానీ చుట్టూ సమస్యలు రాహుకేతువుల్లా చుట్టు ముట్టి ఉన్నాయి. మరి పాలకులు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## బ్రేక్ దర్శనాల పేరుతో తమిళనాడు భక్తులను మోసం

**తిరుమల,ఆగస్ట్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు భక్తులకు మూడు విఐపి బ్రేక్ దర్శనాలు చేయిస్తామని నమ్మించిన ఐదుమంది దళారులు 15వేల రూపాయలు తీసుకుని నకిలీ పాతటిక్కెట్లు ఇచ్చి మోసంచేశారు. ఇలా చెల్లుబాటుకానీ టిక్కెట్లతో దర్శనాలకు పంపడంతో వైకుంఠమ్‌లో విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకున్నారు. రాయచోటికి చెందిన నవీన్, తమిళనాడుకు చెందిన మరో ముగ్గురు ట్రావెల్స్ సిబ్బంది ఈ దళారీలుగా భక్తులను మోసం చేస్తున్నారు.

దాదాపు 30మంది వరకు భక్తులను ఇలా మోసంచేసినట్లు విజిలెన్స్ విచారణలో తేలింది. ఇందుకు టిటిడి ఉద్యోగి ఒకరు సహకరిస్తున్నారనేది ఆరా తీశారు. తదుపరి తిరుమల 2టౌన్ పోలీసులకు కేసు అప్పగించారు. ఐదమంది ఈ దళారీ దందాలో ఉన్నట్లు తెలిపారు.

## అన్నా క్యాంటిన్‌కు శిష్టా లోషిత్ రూ.కోటి విరాళం

### చంద్రబాబు,లోకేష్‌ల స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు : లోషిత్

### పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం అభినందనీయం : లోకేష్

**మంగళగిరి, ఆగస్టు 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న కార్యక్రమాలతో ప్రేరణ పొందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, టిడివి కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ శిష్టా లోషిత్ అన్న క్యాంటీన్ల నిర్వహణకు కోటి రూపాయలు విరాళంగా అందజేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌కు ఈ మేరకు రూ.కోటి చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్... శిష్టా లోషిత్‌ను అభినందించారు. లోషిత్ ఇప్పటికే కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ గా సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. అన్నా క్యాంటిన్ల కోసం లోషిత్ లాంటి పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఆకలితో ఉండకూడదన్నది చంద్రబాబు ఆశయమని పేదల ఆకలి తీర్చేందుకు ఎంత ఖర్చుచేసేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. యువనేత శిష్టా లోషిత్ మాట్లాడుతూ..5ఏళ్ళుగా జగన్మోహనరెడ్డి పాలనలో పేదలు నరకం చూశారని, ముఖ్యమంత్రి కావడంతో వారి కళ్ళల్లో ఆనందం కనబడుతుందన్నారు.




## స్టీల్ ప్లాంట్‌లో పిడుగు పడి వ్యక్తి మృతి

**విశాఖపట్నం ఆగస్టు 19 , ప్రభాతవార్త** చెదురు మదురు వర్షానికి పిడుగు పడడంతో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే... స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ ఉద్యోగి పెంటయ్య (35) సోమవారం విధి నిర్వహణకై స్టీల్‌ప్లాంట్ ఐఎన్‌టియుసి కార్యాలయం వద్దకు చేరుకున్నాడు. వర్షం పడడంతో ఆయన పక్కనే ఉన్న చెట్టుకింద తలదాచుకున్నాడు. అదే సమయానికి పిడుగుపడడంతో పెంటయ్య అక్కడికక్కడే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెల్సుకున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో కుండపోత

### పది నిమిషాల్లో 17 మి.మీ. వర్షపాతం నమోదు

**శంషాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ విమానాశ్రయంలో సోమ వారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రారంభమై దాదాపు 50 నిమిషాలపాటు కురిసింది. ఈ వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో దాదాపు 35.2 మి.మీ వర్షపాతం నమోదు కాగా అందులో 17మిమీ వర్షపాతం కేవలం 10 నిమిషాల్లోనే కురిసింది. టెర్మినల్‌లో ఒక ప్రదేశంలోకి నీరు ప్రవేశించగా ఎయిర్ పోర్టు అధికారులు అప్రమత్తమై వెంటనే పైకప్పును తనిఖీచేసి పైకప్పులో ఎటువంటి లీకేజీ లేదా నీటిస్తబ్దత లేకుండా తగినచర్యలు తీసుకున్నారు.

## వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు

### కెమెరా చేతపట్టి స్వయంగా ఫోటో జర్న లిస్టులను ఫోటోలు తీసిన సిఎం



ఛాయగ్రావాకులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సీఎం వారిని ఆప్యాయంగా పలకరించారు. వారి చేతిలో కెమెరాను తీసుకుని స్వయంగా సీఎం ఫోటోలు క్లిక్ మనిపించారు. మీడియాలో ఫోటోగ్రఫీ విభాగంలో విధులు చాలా కష్టతరమని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి ఈ రంగంలో ప్రతిభ చూపుతున్న వారిని అభినందించారు. నాణ్యమైన సేవలతో ఫోటోగ్రఫీ రంగం బాగుండాలని సీఎం ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఫోటో గ్రాఫర్లుకు ప్రయోజనం కలిగించే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మీడియా. ప్రింట్ మీడియాలో ఫోటోగ్రాఫర్ల ప్రయోజనాలకు మంచి జరుగుతుందన్నారు. ఒక్క ఫోటోలో వ్యవస్థీకృత అంశాలను వివరించి. ప్రజలను చైతన్యవంతం చేస్తోందన్నారు. ఛాయా చిత్రాల ద్వారా అనేక కీలక సమస్యలపై స్పందించిన ఘటనలున్నాయన్నారు. చూడగానే మొత్తం సామాజిక పరిస్థితిని వివరించే దిశలో అనేక ఫోటోలు ఉంటాయన్నారు. ఫోటో గ్రాఫర్ల శ్రమను తమ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఇంగ్లీష్ పత్రికల్లో పనిచేస్తున్న సీనియర్ ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# త్వరలో నూతన టెక్స్ టైల్ పాలసీ

## : బిసి సంక్షేమ మంత్రి ఎస్.సవిత

**విజయవాడ ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** త్వరలో నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు రాష్ట్ర చేనేత మరియు జౌళి, బీసీ సంక్షేమ శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రాష్ట్రేతర పెట్టుబడుదారులతో మంత్రి సవిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తోందన్నారు. ముఖ్యంగా టెక్స్ టైల్ రంగంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇందుకోసం మౌలిక వసతుల కల్పనతో పాటు రాయితీలు కూడా విరివిరిగా అందజేయనుందన్నారు. పరిశ్రమల ఏర్పాటులో త్వరతగతిన అనుమతులివ్వనున్నామన్నారు. టెక్స్ రంగంలో పరిశ్రమల ఏర్పాటు, ఉత్పత్తుల పెరుగుదలకు నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు తెలిపారు. 2018-23 ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీని గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆ తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ పాలసీని పక్కనపడేయడంతో టెక్స్ టైల్ రంగంలోని నూతన పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. దీనివల్ల ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడమేకాకుండా ఉపాధి కల్పనలోనూ ఆ ప్రభావం పడిందన్నారు. ప్రస్తుత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. దీనిలో భాగంగానే టెక్స్ టైల్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 2018-23 పాలసీని మరింత మెరుగులు దిద్ది నూతన పాలసీని తీసుకురానున్నామన్నారు. ఇందుకోసమే పెట్టుబడు దారులతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఇచ్చే సలహాలు తీసుకుంటామన్నరు. ప్రస్తుతం రాష్ట్రంలో టెక్స్ టైల్ రంగంలో ఉన్న పరిశ్రమల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దేశంలో సిల్క్ ఉత్పత్తిలో ఏపీ రెండో స్థానంలో, కాటన్ ఉత్పత్తిలో ఆరో స్థానంలో , జనపనార ఉత్పత్తిలో ఏడో స్థానంలో ఉందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రం 9 టెక్స్ టైల్ , అపెరల్ పార్కులున్నాయన్నారు. వాటిలో ఆరు ప్రభుత్వ రంగంలో ఉండగా మూడు ప్రైవేటు రంగంలో ఉన్నాయాన్నరు. 146 మెగా టెక్స్ టైల్ ఇండస్ట్రీలు 18,500 యూనిట్లు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అగ్రో టెక్స్ టైల్స్ జియో టెక్స్ టైల్, మొబైల్ టెక్స్‌టైల్ కు అవకాశాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ అవకాశాలను వినియోగించుకొని రాష్ట్రంలో టెక్స్ టైల్ మరియు అపెరల్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సవిత ఆహ్వానం పలికారు. టెక్స్ టైల్ రంగంలో పెట్టుబడులకు చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని టెక్స్ టైల్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారరు. పెట్టుబడులతో పాటు ఉపాధి అవకాశాలు పెంచడమే తమ ప్రభుత్వ నూతన పాలసీ లక్ష్యమన్న మంత్రి సవిత స్పష్టం చేశారు. తమ సమస్యలను కూడా మంత్రి సవిత స్పందిస్తూ, స్టేక్ హోల్డర్ల ఆలోచనలు , సూచనలు కొత్త పాలసీ రూపకల్పనలో పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆయా సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె సునీత జేడీ, శ్రీకాంత్ ప్రభాకర్ రాష్ట్ర రాష్ట్రేతర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



నారా లోకేష్‌కు రాఖీ కడుతున్న మంత్రి సవిత

# తమ్ముళ్లకు రాఖీలు కట్టి తనువు చాలించింది

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువతి మృతి

**నర్సింహులపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి మృత్యువుతో పోరాడుతున్న ఓ యువతి ఆఖరి సారిగా తన తమ్ముళ్లకు రాఖీలు కట్టి తనువు చాలించిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లాలో జరిగింది. రాఖీ పౌర్ణమి రోజు తమ్ముడికి రాఖీ కట్టాలనే కోరిక తీరకుండానే తాను చనిపోతానేమో అనుకున్న ఆ యువతి తన తోడబుట్టిన తమ్ముడితో పాటు వరసకు తమ్ముడైన పెదనాన కొడుకుకు కూడా రాఖీపౌర్ణమికి రెండు రోజుల ముందే రాఖీలు కట్టింది. ఆ తెల్లవారే ఆదివారం రోజు ఆ యువతి తుదిశ్వాస విడిచింది. ఈ విషాద ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. వివరాలిలా ఉన్నాయి. ఆకాతాయిల వేధింపులతో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహబూ బాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం లాలితండాకు చెందిన ఓ యువతి (17) కోదాడలో పాలిటెక్నిక్ చదువుతోంది. ఖమ్మంకు చెందిన ఓ యువకుడు తనను ప్రేమిస్తున్నానని వేధింపులకు గురిచేస్తుండడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోయిన ఆ యువతి చివరకు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ సమాచారం అందుకున్న ఆమె కుటుంబ సభ్యులు వెంటనే యువతిని ఆసుపత్రిలో చేర్పించారు. తన పరిస్థితి సీరియస్‌గా ఉందని అర్థం చేసుకున్న ఆ యువతి ఆ పరిస్థితిలో కూడా రాఖీ పౌర్ణమి గురించి ఆలోచించింది. తన తమ్ము డికి రాఖీ కట్టకుండానే కన్ను మూ స్తానేమో అనుకుంది. తమ్ముడికి రాఖీ కట్టాలన్న తన కోరికను తన వాళ్లకు చెప్పుకుంది. అక్కను చూసేందుకు ఆసుపత్రికి వచ్చిన తన తమ్ముడితో పాటు తన పెదనాన కుమారుడికి కూడా శనివారం రాఖీలు కట్టింది, తమ్ముడిని దగ్గరకు తీసుకొని ముద్దాడింది. మృత్యువుతో పోరా డుతూ ఆ యువతి కన్ను మూసింది.

## పండుగ పూట విషాదం విద్యుదాఘాతంతో భార్యాభర్తలు మృతి

**కారేపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రాఖీ పండుగ వేళ ఖమ్మం జిల్లా సింగరేణి మండలం బస్వాపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుద్ఘాతంతో భార్యాభర్తలు మృతి చెందారు. దీంతో వారి ఒక్కగానొక్క కూతురు అనాధగా మిగలటంతో గ్రామంలో విషాధఛాయలు నెలకొన్నాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సీతారాంపురం గ్రామ పంచాయతీ బస్వాపురానికి చెందిన బానోతు శమీనా(36), భర్త బానోతు శ్రీను(40) దంపతులు సోమవారం ఇంటివద్ద విద్యుత్‌షాక్‌కు గురికావడంతో మృతి చెందారు. బానోతు శమీనాకు దండెంపై బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్‌కు గరైంది. అక్కడే ఉన్న భర్త గమనించి ఆమెకు గుండె జబ్బు ఉండటంతో అలా ఉండి పోయిందేమోనని భావించి మంచంపైకి తీసుకవద్దామని ఆమెను పట్టుకున్నాడు.

## దుర్గకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాసట

### బాలికకు అన్ని విధాలా అండగా నిలవాలని కలెక్టర్‌కు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 19:** తల్లి ఆత్మహత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నిర్మల్ జిల్లా తానూర్ మండ లం బేల్‌తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మేర గంగామణి(36) శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఏకైక కుమార్తె దుర్గ(11) అనాథగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులేక పోవడంతో దుర్గ భిక్షాటన చేసింది. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. బాలికకు విద్యా,వైద్య ఇతర అవసరాలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవన్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు బాలికకు ఉచిత విద్య అందించేం దుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్య,ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. అనాథగా మారిన చిన్నారి దుర్గకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆండగా నిలిచారు. నిర్మల్ జిల్లాలోని తానూర్ మండలం బెల్ తారోడాకు చెందిన దుర్గ తల్లిదండ్రులను కోల్పోయింది. దుర్గకు తమ ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా రూ.లక్ష సాయం చేశారు.

20-8pg5.qxd:20-8pg5.qxd 1/1/02 5:53 AM Page 1



# కర్ణాటక సిఎంకు హైకోర్టులో ఊరట

## 29వ తేదీ వరకూ ఎలాంటి చర్యలు వద్దని ఆదేశం

**బెంగళూరు, ఆగస్టు 19:** ముడా కుంభకోణం జరిగిందన్న ఫిర్యాదులపైముఖ్యమంత్రి సిద్ద రామయ్యను ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతించిన అంశంలో దిగువకోర్టు తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకూ ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోవద్దని కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతివ్వడంతో కర్ణాటక కాంగ్రెస్‌లో ప్రకంపనలు రేగాయి. ఈ తాత్కాలిక ఉపశమనం ఈనెల 29వ తేదీవరకూ అమలులో ఉంటుందని, కోర్టు ఈ కేసును ఆ తర్వాతనే విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ చర్యలు అక్రమమని, చట్టవ్యతిరేకమని, ఎలాంటి నిర్దిష్టమైన చట్ట నిబంధనలు లేకుండా అనుమతించారని వాదించారు. దీనివల్ల తన ప్రతిష్టకు భంగం వాటిల్లిందని, సుపరిపాలనను భగ్నంచేసే లక్ష్యంతోనే ఇలా అనుమతులిచ్చారని, రాజకీయంగా నిస్తేజపరిచే లక్ష్యంతోనే ఈపనికి పాల్పడినట్లు తన వాదనలు వినిపించారు. ఇరుపక్షాల



వాదనలు విన్న తర్వాత హైకోర్టు జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులతో ఇపుడు సీఎం సిద్ధరామయ్యకు ఎంతో ఊరట నిచ్చినట్లయింది. దీనిపై ఆయన స్పందిస్తూ తన 40యేళ్ల రాజకీయ జీవితంలో తానెప్పుడూ ఒక చిన్న తప్పు కూడా చేయలేదని, న్యాయవ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని పేర్కొన్నారు. మంత్రిగాను, ముఖ్యమంత్రిగా కూడా తన కెరీర్‌లో ఏనాడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని, వ్యక్తిగత లబ్ధికోసం పాకులాడలేదన్నారు. బిజెపి చేస్తున్న నిరసనలు కూడా ఆయన కొట్టిపారేశారు. రాజకీయాల్లో ఇది సహజమేనని పార్టీలు నిరసన తెలుపుతాయని, వారిని చేసుకోనియండి నేను మాత్రం స్వచ్ఛంగానే ఉన్నాను. ఉంటాను అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా)పరిధిలో సిద్ధరామయ్య భార్య పార్వతికి ప్లాట్ల కేటాయింపులు జరిగాయని, అలాగే అందుకు సంబంధించిన పరిహారం చెల్లింపుల్లో కూడా అక్రమాలు అవినీతి చోటుచేసుకుందని బిజెపి నేతలు ఆరోపించారు. ఆమెకు కేటాయించిన భూమి సుమారుగా నాలుగువేలనుంచి ఐదువేల కోట్ల విలువ చేస్తుందని ఎంతో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపించారు. హక్కుల కార్యకర్త టిజె అబ్రహాం ఈ ఫిర్యాదును దాఖలు చేసారు. ముఖ్యమంత్రి, ఆయన భార్య, కుమారుడు సీనియర్ ముడా అధికారులు ఇందులో భాగస్వాములని ఆరోపించారు. మొత్తం 14 ప్రత్యామ్నాయ స్థలాలను మైసూరు పరిసరాల్లో కేటాయించారని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు 45 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే సిద్ధ రామయ్య వాదన మరోలా ఉంది. ఈ భూమిని తన సోదరుడు తన భార్యకు 1998లోనే బహుమతిగా ఇచ్చారని వాదించారు. అయితే మరో హక్కుల కార్యకర్త స్నేహమయి కృష్ణ తన వాదనలో సీఎం సోదరుడు ఈ భూమిని అక్రమంగా కొనుగోలుచేసి రిజిస్టరు చేయించుకున్నారని, బోగస్ పత్రాలను సాధించి ప్రభుత్వ అధికారుల వత్తాసుతో అక్రమాలకు పాల్పడ్డారని, అందువల్లనే ఈభూమిని 1998లో కొనుగోలు చేసినట్లు చూపించారని ఆరోపించారు. ఈ భూమికి సంబంధించి సిద్ద రామయ్య భార్య పార్వతి 2014లో తనకు పరిహారం రావాలని కోరడం కూడా వివాదాలకు తావిచ్చింది.



## చెట్టుకు రాఖీ కట్టిన బీహార్ సిఎం నితీష్‌కుమార్

**పాట్నా, ఆగస్టు 19:** అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేళ బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఓ చెట్టుకు రాఖీ కట్టారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎంలు సామ్రాట్ చౌధరి, విజయ్ కుమార్‌శర్మతో కలిసి రాజధాని వాటికలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బీహార్‌లో పచ్చదనం, పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్రప్రభుత్వం 2012 నుంచి రక్షాబంధన్‌ను బీహార్ వృక్ష సురక్షా దివస్‌గా పాటిస్తోందని సిఎంవో ఒక ప్రకటనలో తెలిపింది. మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడి పర్యావరణాన్ని సంరక్షిస్తాం. రాష్ట్ర ప్రభు త్వం జల్‌జీవన్ హరియాలి మిషన్ కింద మొక్కలు నాటడంపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది అని సిఎంవో పేర్కొంది. సోదరభావాన్ని ప్రతిబింబించే రాఖీపండుగ రోజున మన అన్నదమ్ములకు, ఇతర కుటుంబ సభ్యులకే కాదు, పచ్చని ప్రకృతికీ రక్షకట్టే సంప్రదాయం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో ఉంది. మన ఆరోగ్యాన్ని సంరక్షించే ఈపచ్చని తల్లిని సురక్షితంగా ఉంచుకోవడం మన కనీస ధర్మం. ఈ ఆలోచనతోనే అక్కడి ప్రజలు రాఖీ పౌర్ణమి రోజున దగ్గరలోని అడవి వద్ద పెద్దఎత్తున గూమిగూడా, చెట్లు, మహావృక్షాల కొమ్మలు, కాండాలకు రక్ష కడుతుంటారు. దీన్ని జంగిల్ రక్షాబంధన్‌గా పిలుస్తారు. ఈ ఆచారం 2004 నుంచే ప్రారంభమైందని, పర్యావరణపరిరక్షణను పాటించడంతోపాటు దీనిప్రాముఖ్యాన్ని ఇతర రాష్ట్రాలు, దేశాలకు చాటి చెప్పాలన్న ముఖ్యఉద్దేశంతో ఈ పండుగను ఏటా జరుపుకొంటున్నట్లు అక్కడి ప్రజలు చెబుతారు.

# రాజ్యసభ ఎంపితో చంపయికి గురిపెట్టిన బిజెపి

## 11 స్థానాల్లో బిజెపికే ఛాన్స్, చంపయిని బుజ్జగించేందుకు పావులు కదుపుతున్న హేమంత్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** తొమ్మిది రాష్ట్రాల పరిధిలోని 12 రాజ్యసభ స్థానాల ఎంపికకు నోటిఫికేషన్ జారీచేసిన ఎన్నికల సంఘం నామినేషన్లను కూడా స్వీకరిస్తోంది. ఈనెల 21వ తేదీ వరకూ నామినేషన్లకు చివరి గడువుగా ప్రకటించింది. అన్ని స్థానాలకు వచ్చేనెల 3వ తేదీ ఎన్నికలు జరుగుతాయి. కాంగ్రెస్ ఇప్పటికే తన లీగల్ మేధావి అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి పోటీకి దించుతోంది. పార్టీ ఈ స్థానం నుంచి సింఘ్వీ సులువుగా గెలుస్తారని విశ్వసిస్తోంది. ఇక మిగిలిన 11 స్థానాలు కూడా సులువగానే బిజెపి దక్కించుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ మాజీ నాయకుడు రవ్‌నీత్‌సింగ్ బిట్టు ఇటీవలే కేంద్ర మంత్రివర్గంలో చోటు సంపాదించారు. బిజెపి టికెట్‌పై పోటీచేసి ఓటమి చవి చూసిన ఆయన ఇపుడు రాజ్యసభకు వస్తున్నాడు. ఇక మిగిలిన పది స్థానాల్లో కేంద్ర మాజీ మంత్రులు ప్రతిమా భౌమిక్ త్రిపురనుంచి ఉపేంద్ర కుష్వాహా బీహార్‌నుంచి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ మాజీ నేత కిరణ్‌చౌదరి ఇటీవలే బిజెపిలో చేరారు. హర్యానా నుంచి ఆయన రాజ్యసభకు పోటీలో ఉన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి రాజేన్ గోహైన్ అస్సాంలోని రెండు స్థానాల్లో ఒకదానిని అడుగుతున్నారు. ఇక బిజెపి మిత్రులు శివసేన షిండే వర్గం జనతాదళ్ యునైటెడ్ నితీష్‌కుమార్ పార్టీలు ఒక్కోస్థానం మహారాష్ట్ర, బీహార్‌లలో సాధిస్తున్నాయి. ఇపుడు అందరి దృష్టి జార్ఖండ్‌పై పడింది. సీఎం హేమంత్ సోరెన్‌పై ఆయన బంధువు, మాజీ సీఎం చంపై సోరెన్ తిరుగుబాటు చేసారు. బిజెపిలో చేరి ఆయన రాజ్యసభకు వెళుతున్నట్లు సమాచారం. ఆయనతోపాటు అరడజనుకు పైగా ఎమ్మెల్యేలు కూడా వెళ్లనున్నట్లు తెలుస్తోంది. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా చంపయి టచ్‌లో ఉన్నారని, వారు కూడా రాష్ట్రప్రభుత్వ అధినేత తీరుతో సంతృప్తిగా లేరని చెపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో వారికి టికెట్ ఛాన్స్ లేనందున వారుసైతం బిజెపిలోకి వచ్చేందుకు చూస్తున్నారు. చంపయి సోరెన్ తిరుగుబాటుతో ఇపుడు జార్ఖండ్‌లోని సోరెన్ ప్రభుత్వం చిక్కుల్లో



పడుతున్నది. సంకీర్ణ కూటమికి 46 మంది ఎమ్మెల్యేల మద్దతో ఉంది. ఎనిమిది మంది ఎక్కువ ఉండటంతో 81 మందిసభ్యులున్న జార్ఖండ్ అసెంబ్లీలో మెజార్టీ మార్కు 38ని దాటేసింది. ఇపుడు చంపయి డజనుమంది ఎమ్మెల్యేలను లాగేసుకుంటే ప్రభుత్వం మైనార్టీలో పడుతుంది. అసెంబ్లీలో ప్రస్తుత బలం 75గా ఉంది. చంపయి సోరెన్‌ను తమవైపు తిప్పుకుంటే రాష్ట్రంలో ఆటో మేటిక్‌గా రాష్ట్రపతి పాలన విధించి ఆతర్వాత అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లవచ్చున్నది బిజెపి ఎత్తుగడగా ఉంది. చంపయి సోరెన్ తిరుగుబాటు జార్ఖండ్‌లోని మూడు జిల్లా లపై ప్రభావం పడుతుంది. తూర్పు, పశ్చిమ సింఘ్‌భమ్‌ల తోపాటు శేరైకేలా ఖార్స్ వాన్ జిల్లాల్లో చంపయి అనుచరగణమే ఎక్కువ. జెఎంఎం, కాంగ్రెస్‌లో పేరున్న నాయకులందరికీ ఇపుడు బిజెపి వల వేస్తోంది. ఇపుడు చంపయి తిరుగుబాటుతో జార్ఖండ్‌లోని జెఎంఎంకు మైనార్టీ సంక్షోభం తప్పదని తెలుస్తోంది. సీఎం హేమంత్‌సోరెన్ తన ప్రభుత్వం రక్షించుకునేం దుకు తన ఎత్తుగడలు ప్రారంభిస్తున్నారు. చంపయితో టచ్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించి ఆయన్ను బుజ్జగిం చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరో రెండునెలల్లో ఎన్నికలు రానున్నందున జార్ఖండ్ రాజకీయాలే ఇపుడు అందరి నోటా వినిపిస్తున్నాయి.

## రోహతక్ వైద్యవిద్యాలయంలో పిజి విద్యార్థినిపై లైంగిక దాడి

### గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**రోహ్‌తక్, (హర్యానా), ఆగస్టు 19:** రోహ్‌తక్‌లో ఉన్న పిజిఐఎంఎస్ సంస్థలో ఒక దంత వైద్య విద్యార్థినిని కిడ్నాప్‌చేసి అదే సంస్థలోని రెసిడెంట్ వైద్యులు లైంగికదాడిచేసారని ఫిర్యాదు చేరడంతో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసారు. ఈ సంఘటన ఈనెల 16వ తేదీ జరిగింది. వైద్యశాస్త్ర పోస్టుగ్రాడ్యుయేట్ సంస్థ (పిజిఐఎంఎస్)లోచదువుతున్న ఈ విద్యార్థినిని సంస్థలోని రెసిడెంట్ వైద్యుడే అత్యాచారం చేసినట్లు ఆమె కుటుంబసభ్యుల సమక్షంలో పోలీసులకు వాగ్మూలం ఇచ్చింది. పోలీసులు వెంటనే అప్రమత్తం అయి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లాస్థాయి న్యాయసేవా సంస్థప్రతినిధులు, కుటుంబసభ్యుల సమక్షంలో బాధితురాలి సాక్ష్యం తీసుకున్నామని, కేసు నమోదుచేసి నిందితుడిని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని వైద్య పరీక్షలకు కూడా పంపించామని, జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌సమక్షంలో సాక్ష్యం కూడా తీసుకు



న్నామని, నిందితుడు అదే సంస్థలో పిజి విద్యార్థి అని బాధితురాలితో గత కొద్దినెలలుగా పరిచయం ఉన్నవాడేనని పోలీసులు తెలిపారు. అయితే బాధితురాలు తన ఫిర్యాదులో అత్యాచారం జరిగిందని చెప్పలేదని మేజిస్ట్రేట్‌ముందు కూడా అదే చెప్పిందన్నారు. నిందితుడు ప్రస్తుతం మా అదుపులోనే ఉన్నాడని, మరిన్ని ఆధారాల కోసం తమ బృందాలు గాలిస్తున్నట్లు తెలిపారు. తనపై భౌతిక దాడి జరిగిందని ఈ విద్యార్థిని చెప్పినట్లు పోలీసులు చెపుతున్నారు. సీనియర్ పోలీస్ అధికారులు కూడా పిజిఐఎంఎస్‌కు వెళ్లి మొత్తం విచారణ చేసారని, సంస్థ ఆవరణలో పరిస్థితులను కూడా ఆరా తీసినట్లు తెలిపారు.



## ఎన్సీఎల్ సిఎండి, సీవీవో ఇళ్లు, ఆఫీసులపై సిబిఐ దాడులు

## 25చోట్ల దాడుల్లో రూ.3.85 కోట్ల నగదు స్వాధీనం

**భోపాల్, ఆగస్టు 19:** రాష్ట్రంలోని సింగ్రౌలి జిల్లాలో ఉన్న నార్తరన్ కోల్‌ఫీల్డ్స్ సంస్థలో పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై దాడులు నిర్వహించిన కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ 3.85 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. మొత్తం 25 ప్రాంతాల్లో సిబిఐ ఆకస్మిక దాడులుచేసి ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో ఎన్‌సిఎల్ సిఎండి చీఫ్ విజిలెన్స్ అధికారుల ఇళ్లు కార్యాలయాల్లోకూడా నిర్వహించారు. ఎన్సీఎల్ ఛైర్మన్ ఎండి సెక్రటరీగా ఉన్న సుబేదార్ ఓఝా ఇంటినుంచి భారీ మొత్తంలో నగదును స్వాధీనంచేసుకున్నారు. ఈ సొమ్ములు అనేక మంది కాంట్రాక్టర్లనుంచి అక్రమంగా వసూలుచేసారని, వారికి అనుచిత లబ్దిని చేయడం ద్వారా ఈ మొత్తాలు పొందారని సిబిఐ తేల్చింది. అలాగే ఇందుకు సంబంధించి మధ్యవర్తిగా వ్యవహరించిన సింగ్రౌలిలోని సంగం ఇంజనీరింగ్ యజమాని రవిశంకర్‌సింగ్‌ను కూడా సిబిఐ అరెస్టుచేసింది. సింగ్రౌలిలోని ఎన్‌సిఎల్‌కు అనేకమంది కాంట్రాక్టర్లకు మధ్య సింగ్ దళారీగా వ్యవహరిస్తున్నాడు. కాంట్రాక్టర్లు, వ్యాపారులు, ఎన్‌సిఎల్ ధికారులకు సాయం చేస్తూ వారికి లంచాలు సేకరించి ఇస్తూ తన లాభం కూడా చూసుకుంటున్నట్లు సిబిఐ గుర్తించి ఆతడిని అరెస్టు చేసింది.

# గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఇండియా కూటమి కృషి

## ఉబెర్ క్యాబ్‌డ్రైవర్ కుటుంబంతో రాహుల్ భోజనం

న్యూఢిల్లీ, ఆగస్టు 19: లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ గిగ్ వర్కర్ల దుస్థితిని కళ్లకు కట్టినట్లు చూపించారు. ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించేందుకు కచ్చితమైన విధానాలను రూపొందిస్తున్నాయని వెల్లడించారు. అలాగే ఇండియా కూటమి దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్ల సమస్య పరిష్కారానికి కృషిచేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ఇటీవల ఉబేర్ క్యాబ్‌లో ప్రయాణించారు. క్యాబ్‌డ్రైవర్‌తో మాట్లాడిన విడియోను కాంగ్రెస్ అగ్రనేత ఎక్స్‌వేదికగా పోస్టుచేసారు. తక్కువ ఆదాయం, ద్రవ్యోల్బణం లాంటి పరిస్థితులు వీరి జీవితాలను ఇక్కట్ల పాలుచేస్తోందని ఆందోళన వ్యక్తంచేసారు. భారత గిగ్‌వర్కర్ల దుస్థితి ఇలా ఉందని వెల్లడించారు. ఉబేర్‌లో ప్రయాణిస్తున్న సమయంలో తాను క్యాబ్‌డ్రైవర్ సునీల్ ఉపాధ్యాయ్‌తోమాట్లాడానని తెలిపారు. ఆ తర్వాత ఆతని కుటుంబాన్ని కూడా కలిసానని, వారి పరిస్థితినిచూసాక డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు వంటి గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ఆందోళన కలిగించాయన్నారు. వారు కేవలం ప్రతిరోజు వచ్చే సంపాదనతోనే



బతుకును వెళ్లదీస్తున్నారన్నారు. పొదుపు చేయలేరు. కుటుంబభవిష్యత్తుకు ఎలాంటి భరోసా లేకుండాపోయిందన్నారు. ఇలాంటివారి సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కచ్చితమైన విధివిధానాలను రూపొందించి న్యాయంజరిగేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విడియో11 నిమిషాలకుపైగా ఉంది. రాహుల్ గాంధీ ఉబేర్ యాప్ ద్వారా ట్యాక్సీని బుక్‌చేసుకున్న అనంతరం క్యాబ్‌లో ప్రయా ణించారు. క్యాబ్‌డ్రైవర్ యుపిలోని ఇట్టావాకు చెందిన వ్యక్తి. ఆతడు గ్రాడ్యుయేషన్, ఐటిఐ చేసినట్లుగా రాహుల్ గాంధీతో చెప్పాడు. తన ప్రయాణం ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ క్యాబ్‌డ్రైవర్ పిల్లలకు ఒక గిఫ్ట్ ఇచ్చారు. మరుసటిరోజు ఢిల్లీలోని ఒక హోటల్‌లో క్యాబ్ డ్రైవర్ కుటుంబంతో కలిసి భోజనం చేసారు. దీనితో ఆ కుటుంబం ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

## ఉద్దంపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ఆర్మీ అధికారి మృతి

**శ్రీనగర్, ఆగస్టు 19:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలు పెరిగిపోతున్నాయి. ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడిన వేళ భద్రతా బలగాలు ఏరివేత కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసాయి. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పారామిలిటరీ అధికారి ఒకరు చనిపోయారు. ఉద్ధంపూర్‌లోని దాడు ప్రాంతంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా విరుచుకుపడటంతో సిఆర్‌పిఎఫ్ దళాలు అప్రమత్తం అయ్యాయి. స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ దళంపైనే ఉగ్రదాడి జరగడంతో జమ్ముకాశ్మీర్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ ఆప్రాంతంలో ప్రారంభం అయింది. తాజా ఎన్‌కౌంటర్ జమ్ము ప్రాంతంలోజరిగింది. కాశ్మీర్‌తో పోలిస్తే కొంతకాలంగా జమ్ములో స్తబ్దుగానే ఉంది. పీర్ పంజాల్ ప్రాంతంలో ఇటీవలి కాలంలో దక్షిణ ప్రాంతంవైపు దాడులు భారీగాపెరిగాయి. ఈ ప్రాంతం మొత్తం దట్టమైన అడవులు, ఎత్తయిన శిఖరాలు ఉండటంతో ఉగ్రవాదులకు స్థావరాలుగా మారుతున్నాయి. ఈనెల 14వ తేదీ ఆర్మీఅధికారి కెప్టెన్ దీపక్‌సింగ్ ఎన్ కౌంటర్‌లో



చనిపోయారు. జమ్ముకాశ్మీర్‌లోని దోడా ప్రాంతంలో జరిగింది. ఒక పౌరుడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. మరోసారి గాలింపు చేస్తున్న సమయంలో శివ్‌ఘర్ అస్సార్ బెల్ట్ ప్రాంతంలో ఒక అధికారికి బుల్లెట్ గాయాలయ్యాయి. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులు పెరుగుతుండటంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఎన్ఎస్ఎ చీఫ్ అజిత్‌దోవల్, ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదిలు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఇటీవలి కాలంలో నిఘా సంస్థల హెచ్చరికలు కూడా పెరిగాయి. హైవేలు, ఇతరకీలక రహదారులు టార్గెట్‌గా ఈ దాడులు జరుగుతున్నాయి. స్థానిక పోలీసులతో కలిసి కేంద్రం సిఆర్‌పిఎఫ్ దళాలను మరింతగా మొహరించింది.


# ముగిసిన 43 రోజుల అమర్‌నాథ్ యాత్ర



**శ్రీనగర్, ఆగస్టు 19:** ప్రతి ఏటా అత్యంతభద్రత నడుమనిర్వహించే అమర్‌నాథ్‌యాత్ర సోమవారంతో ముగిసింది. జమ్ముకాశ్మీర్‌లోని అత్యంత పవిత్రమైన శివలింగ దర్శనం నేటితో ముగిసింది. సుమారు ఐదు లక్షలమందికిపైగా యాత్రీకులు దేశం నలుమూలలనుంచి ఈ యాత్రకు వచ్చి మహాశివుడి పవిత్ర శివలింగ దర్శనం చేసుకున్నారు. దక్షిణ కాశ్మీర్ హిమాలయాల్లో ఉనన అమర్‌నాథ్ గుహకు పవిత్రమైన ఛారిము బారక్‌ను తెచ్చారు. 43రోజుల పవిత్ర యాత్రకు సోమవారంతో తెరపడింది. 3880 మీటర్ల ఎత్తులో దక్షిణకాశ్మీర్‌లోని హిమాలయాల్లో కొలువైన ఈయాత్రకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. గత జూన్ 29వ తేదీ ప్రారంభించిన ఈ యాత్ర సోమవారంతో ముగిసింది. పవిత్ర సాధువులబృందం ఆధ్వర్యంలో మహంత్ దీపేంద్రగిరి ఛారి ముబారక్‌ను తోడ్కొని వచ్చి పవిత్ర గుహకు చేర్చారు. ఒకరాత్రి మొత్తం పంచతరణిలో గడిపిన తర్వాత ఈ ఛారిముబారక్ శివలింగ గుహకు చేరింది. గతంలో జరిగిన యాత్రలన్నింటికంటే ఈసారి ఐదులక్షలమంది యాత్రీకులు వచ్చారు. సుదీర్ఘ నిడివి కలిగిన అనంతనాగ్‌లోని పహల్గాం ట్రాక్‌నుంచి కూడా ఎక్కువమంది పాల్గొన్నారు. తక్కువ దూరం ఉన్న గండేర్‌బాల్‌జిల్లాలోని బల్తాల్ ట్రాక్‌మీదుగా కూడా లక్షలమంది యాత్రీకులు చేరారు. మొత్తం 43రోజులపాటు ఈ యాత్ర కొనసాగింది. శ్రావణ పూర్ణిమ కూడా ఒకేసారి రావడం, రక్షాబంధన్ రెండు ఒకేరోజు కావడంతో ఛారి ముబారక్‌ను పవిత్ర అమర్‌నాథ్‌జి గుహకు సూర్యోదయానికి ముందే తీసుకువచ్చారు. సూర్యోదయం కాగానే పూజలు ప్రారంభించారు. పూజాధికాలు మొత్తం ముగించిన తర్వాత అమర్‌నాథ్ యాత్రముగిసినట్లు అధికారికంగా ప్రకటించారు.

## ఆక్స్‌ఫర్డ్ ఛాన్సలర్ ఎన్నికకు పాక్ మాజీ పిఎం ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్

**ఇస్లామాబాద్, ఆగస్టు 19:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పదవికి పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని ఆయన సహాయకుడు సయీద్ జుల్ఫీబుఖారీ వెల్లడించారు. 71 యేళ్ల ఇమ్రాన్ దరఖాస్తును బుఖారీ ఇప్పటికే దాఖలు చేశారు. ఈ ఎన్నికలు అక్టోబరులో జరగనున్నాయి. ఇమ్రాన్ నామినేషన్ విషయాన్ని పాక్ పత్రిక డాన్ ధ్రువీకరించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఛాన్సలర్ పదవి కోసం శతాబ్దాలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ చదివిన ఒకప్పటి విద్యార్థులు, ఉద్యోగులు దీనిలో పోటీ చేయడానికి అర్హులు. ఓటు వేయడానికి వచ్చే విద్యార్థులు కచ్చితంగా అకడమిక్ డ్రెస్‌లో ఉండాలి. కానీ, తాజాగా విశ్వవిద్యాలయం నిబంధనలు సడలించింది. ఇప్పుడు నామినేషన్, ఓటింగ్ ఆన్‌లైన్‌లో జరిగే వెసులుబాటు కల్పించారు. విశ్వవిద్యాలయంలో చాన్సలర్ అనేది గౌరవ హోదా. ఇమ్రాన్‌ఖాన్ 1970లో ఆక్స్‌ఫర్డ్‌లో ఎకనామిక్స్‌లో పట్టా అందుకొన్నారు. గతంలో ఆయన బ్రాడ్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి ఎనిమిదేళ్లు ఛాన్సలర్‌గా పనిచేశారు. ఇక ఆక్స్‌ఫర్డ్‌లో నామినేషన్‌ల దాఖలుకు ఆదివారంతో గడువు ముగిసింది. అక్టోబరులో అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని విశ్వవిద్యాలయం వెల్లడించింది. అక్టోబరు 28న ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటింగ్ ఆన్‌లైన్‌లో జరుగుతుంది. వాస్తవానికి ఛాన్సలర్



గౌరవ పదవే అయినప్పటికీ.. విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ నియామక కమిటీ అధ్యక్షత వహిస్తుంది. పర్యవేక్షణ, నిధుల సమీకరణ వంటి కీలక అంశాల్లో ముఖ్యపాత్ర పోషిస్తారు. బ్రిటన్‌లోని శక్తిమంతమైన రాజకీయ నాయకులు కూడా ఈ పదవికి పోటీపడిన వారిలో ఉన్నట్లు చరిత్ర చెబుతోంది. ఇమ్రాన్ ప్రస్తుతం రావల్పిండిలోని అడియా జైలులో ఉన్నారు. తోషఖానా, సైఫర్, ముస్లిం వ్యతిరేక వివాహం తదితర కేసులకు సంబంధించి దాదాపు యేడాదిగా అక్కడే శిక్ష అనుభవిస్తున్నారు. ఆయన భార్య బుర్షా బీబీ కూడా జైలుశిక్ష అనుభవిస్తున్నారు. ఇమ్రాన్‌పై దాదాపు 200కుపైగా కేసులు నమోదయ్యాయి.

# హత్యాచార ఘటనతో కలవరపడుతోన్న టిఎంసి

### అభిషేక్ బెనర్జీ చురుగ్గా లేకపోవడంపై చర్చ

**కోల్‌కతా, ఆగస్టు 19:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జి ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీదీ రాజీనామా చేయాలని రాజకీయ ప్రత్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సొంత పార్టీ నేత ఒకరు పలు అనుమానాలు వ్యక్తంచేయడం తృణమూల్ కాంగ్రెస్‌ను షాక్‌కు గురిచేసింది. అభిషేక్ బెనర్జీ మాత్రం చురుగ్గా కనిపించడం లేదు. దాంతో పార్టీలో అంతర్గతంగా లుకలుకలున్నాయని వార్తలు వస్తున్నాయి. అభిషేక్ ఎక్కడ? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హత్యాచార ఘటన జరిగిన తర్వాత అభిషేక్ పరిమిత స్థాయిలో మాత్రమే సోషల్ మీడియాలో స్పందించారు. ఆగస్టు 14 అర్ధరాత్రి వేళ వైద్యులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. శాంతియుతంగా జరుగుతోన్న నిరసనలో చేరిన కొందరు వ్యక్తుల వల్లే ఆర్జీకార్ ఆసుపత్రిలో అర్ధరాత్రి విధ్వంసం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. ఆ విధ్వంసకాండను ఖండిసూనత అభిషేక్ స్పందించారు. బాధ్యులను శిక్షిం చాలని కోల్‌కతా పోలీసుల్ని కోరారు. అయితే ఈ కేసులో దోషులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ మమతా బెనర్జీ ర్యాలీ చేపట్టారు. దానికి మాత్రం అభిషేక్ హాజరుకాలేదు. ఈ తరుణంలో టిఎంసి నేత పెట్టిన పోస్టు మరిన్నొ అను మానాలకు తావిచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తున్నాయి. మేం దీదీ నాయ కత్వం లో పోరాడతాం. ఈ సమయంలో అభిషేక్



క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరుకుంటున్నాం అంటూ ఆ పార్టీ నేత కునాల్ ఘోష్ అన్నారు. అభిషేక్ సోషల మీడియాలో పోస్టులు పెడుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం కనిపిం చడంలేదు. ఇదే పార్టీలో విభేదాలు న్నాయనే వార్తలకు కారణమైంది. ప్రస్తుతం బెంగాల్‌లోని డైమండ్ హార్బర్ స్థానం నుంచి అభిషేక్ లోక్‌సభకు ప్రాతినిథ్యం వహిస్తు న్నారు. ఆ రాష్ట్ర రాజకీయాల్లో, తృణమూల్ కు దీదీ వారసుడిగా పేరుంది. అయితే వైద్యకారణాలతో రాజకీయ నుంచి స్వల్ప విరామం తీసుకుం టున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. క్షేత్రస్థా యిలో ప్రజల అవసరాలను అర్థం చేసుకోవడానికి ఈ సమ యాన్ని కేటా యిస్తానని తెలిపారు. కానీ పార్టీకి క్లిష్ట సమయంలో ఆయన మౌనంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది.

# శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మన్యుసూక్తహోమం



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో సోమవారం శ్రావణపౌర్ణమి సందర్భంగా ఉదయం 9గంటలకు మన్యుసూక్త హోమం ప్రతినెల పౌర్ణమి తిథి నాడు జరుగునని ఈ హోమం ఫలితం నరదృష్టి శత్రుపీడ, ఋణబాధ, గ్రహదోష నివారణ కార్యసిద్ధి కలుగును అని దేవాలయం కార్యనిర్వాహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

# ప్రపంచ ఫోటో గ్రాఫీదినోత్సవం



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ 200సంవత్సరాల క్రితం ఆగస్టు 19వ తేదీన కెమెరాని ఆవిష్కృత చేసి ప్రపంచానికికెమెరాని పరిచయం చేసిన వ్యక్తి లూయిస్ డాగురె ఎక్కడ ఏమి జరిగినా ప్రపంచానికి క్షణాల్లో తెలియజేసే జర్నలిస్టులు ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్స్ ఎంతో గౌరవప్రదమైన వృత్తిగా స్వీకరించి ప్రభుత్వం పైన ఆధారపడకుండా ఈరంగాన్ని నమ్ముకుని పురుషులే కాకుండా మహిళలు కూడా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 19వ తేదీన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పండుగ జరుపుకుంటారు. విశాఖలో ఇదే వృత్తిని అంజలిరెడ్డి దాదాపు 8సంవత్సరాల నుంచి ఫోటోగ్రాఫర్‌గా ఆల్బమ్ డిజైనర్‌గా వీడియో ఎడిటర్‌గా ఫోటో స్టూడియోని నిర్వహిస్తూ ఆల్బమ్ డిజైనింగ్‌గా వీడియో ఎడిటర్‌గా ఫోటో ఆల్బమ్ డిజైనర్‌గా వీడియో ఎడిటర్‌గా ఫోటో స్టూడియోని నిర్వహిస్తూ ఆల్బమ్ డిజైనింగ్ పైన వీడియో ఎడిటింగ్ పైన పురుషులకు, మహిళలకు తమ సొంత కాళ్ల పైన వారి జీవనం సాగించేలా శిక్షణ ఇస్తున్నారు. పేద మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తూ రానున్న రోజుల్లో ప్రభుత్వ సహకారంతో ఒక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీయువకులకు ఉచితంగా శిక్షణ ఇవ్వబోతున్నారు.

# ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను కలిసిన వైసీపీ శ్రేణులు



ఆరిలోవ, ఆగస్టు 19, ప్రభాతవార్త

విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయిన శుభసందర్భంగా సోమవారం వైఎస్సాఆర్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు ద్రోణంరాజు శ్రీవత్స, మాజీ ఉడా చైర్పన్ పి.ఏస్. ఎన్.రాజు, మాజీ కార్పొరేటర్ జగ్గుపిల్ల అప్పలరాజు, జెడ్‌పిటిసి దొండా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేదలకు ఆహార పొట్లాలు అందజేత



ఆరిలోవ, ఆగస్టు 19, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పాత డైరీఫారం వద్ద ఇందిరానగర్‌లో ఉన్న ఆనందమార్గ అనుబంధ సంస్థ అమృత్ విశాఖ చారిటబుల్ ట్రస్ట్ సోమవారం సాయంత్రం రహదారి ప్రక్కన ఉన్న పేదలకు ఆహారపొట్లాలను అందజేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్, జగదాంబ ప్రాంతాల్లో ఉన్న పేద వికలాంగులకు, వృద్ధులకు ఆహారాన్ని అందించారు. అమృత్ విశాఖ జిల్లా యూనిట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీకాశ్యప్ కాలేజి విద్యార్థుల ఫ్రెషర్స్‌డే ఆదుర్స్

## విద్యార్థులు ఉన్నత శిఖరాల్లో నిలవాలి - కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ



విశాఖపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త

వెస్ట్రన్ మ్యూజిక్‌కి తగ్గట్లుగా విద్యార్థులు నృత్యాలతో హోరెత్తించారు. సంప్రదాయ నృత్యాలను మేళవించి కనువిందు చేశారు. శ్రీకాశ్యప్ జూనియర్ కళాశాల ఫ్రెషర్సడే వేడుకల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు సందడి చేశారు. కళాశాల డైరెక్టర్లు టిఆర్ఎస్ వర్మ ఎస్ నారాయణ మూర్తి, ప్రిన్సిపాల్ జ్యోతిరెడ్డి పి సత్యనారాయణలు ముఖ్య అతిధులుగా పాల్గొని కార్య క్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన లలో భాగంగా సంగీత, హోరులో జోరుగా హుషారుగా నృత్యాలు చేశారు. సం ప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు నిర్వహించిన, ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ప్రదర్శనకు కళాశాల యాజమాన్యం బహుమతులు అందజేసింది. ఈకార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కరస్పాండెంట్ టిఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ మా కళాశాలలో అత్యుత్తమ అధ్యాపకులు, మౌలిక వసతులు ఉన్నందున విద్యార్థులు కళాశాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తల్లిదండ్రులు, కళాశాలకుమంచిపేరు తేవాలని కోరారు. విద్యార్థులు శారీరక ఎదుగుదలకు ఇండోర్ అవుట్డోర్ క్రీడా సౌకర్యాలను కలిగి ఉందని అన్నారు. సాంకేతిక అవసరాలు పెరుగుతున్న ఈరోజుల్లో సాంకేతిక పరంగా నేటి యువత చక్కని ప్రతిభ కనబరుస్తూంద సమాజం అభ్యున్నతికి దోహదపడుతుందన్నారు. వీటితోపాటు నాయకత్వ లక్షణాలు సహనం సమయస్ఫూర్తి మొదలగు అన్ని కళలు అలవర్చుకుంటే భవిష్యత్తులో ఇంక ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలియజేస్తూప్రతి విద్యార్థి సమస్య ఏను చూసి భయపడకుండా దాన్ని ఎలా పరిష్కరించాలో ఆలోచించాలన్నారు.

# బీఆర్‌టీఎస్ రోడ్డులో తృటిలో తప్పిన ప్రమాదం

## వరుసగా ఢీకొన్న నాలుగు కార్లు



ఆరిలోవ, ఆగస్టు 19, ప్రభాతవార్త

చినగదిలి బీఆర్‌టీఎస్ రోడ్డులో వరుసగా నాలుగు కార్లు ఢీకొన్న ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు చినగదిలి బీఆర్‌టీఎస్‌లో ఓ మతిస్థిమితం లేని వృద్ధురాలు రోడ్డు దాటుతుండగా అదే రోడ్డులో వస్తున్న కారు అకస్మాత్తుగా డ్రైవరు బ్రేకు వేసి కారును ఆపాడు. దీంతో వెనుక వస్తున్న మరో కారు ఆ కారును ఢీకొంది. వెనుకనే వస్తున్న మరో కారు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న కారు డ్రైవరు రోడ్డు పై కారు ఆపగా.. అదే రోడ్డులో మరో కారు అతివేగంతో వచ్చి బలంగా ముందున్న కారును ఢీకొంది. దీంతో కారు బెలూన్స్ ఓపెన్ అవ్వడంతో కారులో ఉన్న వారు సురక్షితంగా బయటపడ్డారు. ఒకే సారి నాలుగు కార్లు ఒకదాని కొకటి ఢీకొనడంతో చూసిన వారందరూ భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించి ట్రాఫిక్‌ను సర్దుబాటు చేశారు.

# అణు విద్యుత్ ద్వారా ప్రయోజనాలు

## గీతం సదస్సులో నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ సారస్వత్



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

దేశ విద్యుత్ అవసరాలను తీర్చగలగడంతో పాటు కర్బన ఉద్గారాలను తగ్గించగల సామర్థ్యం అణువిద్యుత్తుకు మాత్రమే ఉందని ప్రముఖ శాస్త్రవేత్త, నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ వి.కె. సారస్వత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ బిఎస్‌సిఇ సంయుక్తంగా సింథటిక్ ఫ్యూయల్స్‌పై రెండు రోజుల పాటు నిర్వహి స్తున్న అంతర్జాతీయ సమావేశాలను సోమవారం ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ మూడింతలుగా పెరిగిందని అయితే నేటికి బొగ్గు, ఇతర శిలాజ ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పాదన పై అధికంగా ఆధారపడ్డామన్నారు. 2070 సంవత్సరం నాటికి కాలుష్య తీవ్రతను తగ్గించి కర్బన ఉద్గారాలను లేకుండా చేయాలంటే ప్రత్యామ్నాయ మార్గాలు అవసరమన్నారు. దేశంలో ప్రస్తుతం అణువిద్యుత్ వినియోగం 16 శాతంగా ఉందని దీనిని పెంచడాఇకి త్వరితగతిన పూర్తయ్యే అణువిద్యుత్ కేంద్రాలను ఏరా ్వటు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో చిన్నపాటి అణువిద్యుత్ కేంద్రాల రూపకల్పన, పరిశోధనలపై ప్రత్యేక నిధులు కేటాయిం చాలరని ఆయన తెలిపారు. అణువిద్యుత్ కేంద్రాలు నిర్వహించాలంటే 8 వేల నుంచి 10 వేల టన్నుల యునేనియంను దిగుమతి చేసుకోవాల్సి ఉంటుందని లేదా ఇతర దేశాలతో కలిసిసంయుక్త అధ్యయనాలు జరపాలన్నారు. యురేనియంకు ప్రత్యామ్నాయంగా దేశంలో విరివిగా లభించే థోరియం నిల్వలపై ఆధారపడి అనీల్ వంటి ఇంధనాన్ని తయారుచేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. అణువిద్యుత్ ఉత్పాద నలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాన్ని అనుమతించడం వల్ల కలిగే లాభనష్టాలను ఆయన వివరిం చారు. గీతం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన విద్యుత్తు ఉత్పాదనతో పాటు కాలుష్యం లేని తక్కువ వ్యయం గల ప్రత్యామ్నాయ ఇందన ఉత్పత్తి మార్గాలను అన్వేషించాలని సూచించారు. కార్యక్రమంలో విటి ఇండియా న్యూక్లియర్ ఎనర్జీ పాట్నర్ షిప్ డైరెక్టర్ ప్రొఫెసర్ మైనేని గణపతి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వియస్ఆర్‌కె.ప్రసాద్, గీతం స్కూల్ ఆఫ్ సై డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి, వివిధ దేశాల నుంచి శాస్త్రవేత్తలు, గీతం విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్..

7వ పేజీ తరువాయి..

వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కేదారి రాష్ట్ర అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి గనగళ్ళ సత్యవార్డు అద్యక్షురాలు అనంతకుమారి భాగ్యలక్ష్మి తదితర మహిళ నాయకులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగానికి ప్రాధాన్యత

## పాపికొండలను నేషనల్ పార్క్‌గా అభివృద్ధి : సిసిఎఫ్ఓ వై.శ్రీనివాస్‌రెడ్డి





రాజవొమ్మంగి, అగష్టు 19, ప్రభాతవార్త

పర్యాటక రంగంలో భాగంగా పాపికొండలను నేషనల్ పార్క్‌గా అభివృద్ధి చేయనున్నట్లు రాజమహేంద్రవరం చీఫ్‌కన్జర్వేటర్ ఆఫ్ పారెస్టు వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి మడేరు ఆనకట్ట సమీప అటవీశాఖకు కేటాయించిన 40 హెక్టార్లు ప్రాంతాన్ని (సీఏరియా)ను ఆయన పరిశీలించారు. రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయాన్ని చూసారు. 1974సం. నిర్మించిన ఈభవనం శిథిలావస్థస్థితికి చేరడంతో కొత్త భవన ఏర్పాటుతో బాటు కార్యాలయ పర్నీచర్‌కు ఎస్టిమేట్లు వేయించి పంపించాలని రేంజర్ అబ్బాయిదొరకు సూచించారు. కార్యాలయం ఎదురుగా ఉన్న నిరుపయోగ భవన గోడలను సంబందిత ఎపి కార్పోరేషన్ అటవీ అభివృద్ధి సంస్థ వారికి తెలిపి తొలగించే ఏర్పాట్లు చేయించాలన్నారు. రాజమహేంద్రవరం సర్కిల్ పరిధిలో 75 లక్షలు మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 500 హెక్టార్లులో వివిధ వనాలను పెంచనున్నట్లు వెల్లడించారు. పాపికొండల ప్రాంతాన్ని అభివృద్ధి చేసి అక్కడ డిఎఫ్ఓని నియమించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిసిఎఫ్ఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, స్కాడ్ డిఎఫ్ఓ త్రిమూర్తులురెడ్డి, సబ్‌డిఎఫ్ఓ శ్రీరామారావు, రేంజర్ మడకం అబ్బాయిదొర, డిఆర్వో టి.రాజా, సెక్షన్ ఆఫీసరు మిర్తివాడ సుబ్బయ్యమ్మ, ఎఫ్‌బిఓ శ్రీనివాస్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో లక్షా67 మంది విద్యార్థులకు కిట్లు అందజేత : సియంఓ జ్ఞానప్రకాష్



రాజవొమ్మంగి, అగష్టు 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో గల 2,942 పాఠశాలల్లో చదువుతున్న 1లక్షా 67వేల 454 కిట్లను విద్యార్థినీ, విద్యార్థులకు అందించామని సియంఓ జ్ఞానప్రకాష్ అన్నారు. 42 ప్రభుత్వ కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న 8,042 మంది విద్యార్థులకు ఒకొక్కరికి ఒక బ్యాగ్, 12 నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలను అందించామన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలంలో ఆయన ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయం ప్రక్కనే ఉన్న భవిత పాఠశాలను సోమవారం సియంఓ జ్ఞానప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసారు. మండల విద్యాధికారి కార్యాలయాన్ని కూడా తనిఖీ చేసారు. అనంతరం రంపచోడవరంలో జరిగే కార్యక్రమానికి వెళ్ళారు. ఈకార్యక్రమంలో ఏయంఓ కె.బాస్కరరావు, భవిత పాఠశాల ఉపాధ్యాయులుహరిత, శరత్‌కుమార్, సిఆర్పీలు మంగరాజు, విష్ణు, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, సిఓలు సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు రాఖీలను పంపిణీ చేసిన సమరసత సేవా పౌండేషన్ సభ్యులు

రాజవొమ్మంగి, అగష్టు 19, ప్రభాతవార్త



సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సమరసత సేవా పౌండేషన్ డివిజన్ ధర్మప్రచారక్ విశ్వనాథ్‌రెడ్డి ఆద్వర్యంలో రాజవొమ్మంగి మండలంలో మారుమూల గ్రామాలకు వెళ్ళి అక్కడ పెద్దలు సమక్షంలో రాఖీలను మహిళలను అందించారు. కొండలింగంపర్తి, జి.కొత్తపల్లి, మద్యపాకల, లోతావారివీధి, చికిలింత, మద్దిబందల, లోదొడ్డి, వాతంగి పంచాయతీల్లో గల గ్రామాల్లో కూడా రాఖీలను ఇవ్వడం జరిగింది. అన్నచెల్లెలు అనుబందాలను ప్రతీక ఈరాఖీపౌర్ణమి అని విశ్వనాద్‌రెడ్డి అన్నారు. గ్రామాల్లోగల ఆలయాలల్లో రాఖీలను ఉంచి పూజలను చేసి అందరూ అక్కడే రాఖీలను కట్టడం జరిగింది. హిందువుల ఐక్యత కోసం ఇలాంటి పండుగలను జరుపుకోవాలని చికిలింత గ్రామపెద్ద కాకర శంకురమయ్య అన్నారు. ఈకార్యక్రమంలో చలుమర్తి విశ్వనాథ్‌రెడ్డి, కోసూరి పండబ్బాయి, కాకర శంకురమయ్య, సమరసత మండల కన్వీనర్ చోడి శివకృష్ణ, మండల మహిళా కన్వీనర్ జనుమూరి చిన్నబుల్లి, కుంజం అరుణకుమారి, మహిళలు పాల్గొన్నారు.

# చింతూరు ఎయస్‌పిగా భాధ్యతలు చేపట్టిన పంకజ్‌కుమార్ మీనా

చింతూరు ఆగష్టు19 ప్రభాతవార్త



చింతూరు ఎయస్‌పిగా పంకజ్‌కుమార్ మీనా సోమవారం భాధ్యతలు చేపట్టారు. ఐపియస్ అధికారుల బదిలిల్లో భాగంగా చింతూరు ఎయస్‌పిగా పనిచేస్తున్న రాహుల్‌మీనా రైల్వే యస్‌పిగా బదిలీ కావటంతో ఆయన స్దానంలో పంకజ్‌కుమార్ మీనాను చింతూరు ఎయస్‌పిగా ప్రభుత్వం నియమించటంతో ఆయన సోమవారం చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు.

# 23న అన్ని పంచాయితీల్లో ఉపాధిహామీ పనులు గుర్తింపులకు గ్రామసభలు

## యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, అగష్టు 19, ప్రభాతవార్త

సోమవారం ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జారీ చేసిన ఆదేశాలు ప్రకారం ఈనెల 23 తేదీన 2024..2025 సం. ఉపాధిహామి పనులు గుర్తింపులకు మండలంలో గల19 పంచాయతీ కేంద్రాల్లో ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలను నిర్వహించనున్నట్లు యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఉపాధిహామీ సిబ్బంది, మహిళాసంఘాలు, వేతనదారులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో గ్రామసభలను హాజరు కావడానికి దండోరా వేయించాలనియంపిడిఓ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

# చిత్రపరిశ్రమకు గాయకుడు స్వర్గీయ వి.రామకృష్ణ లేకపోవడం తీరని లోటు



## గాయనీ జ్యోతికి 'స్వరకోకిల' బిరుదు ప్రదానం

జగదాంబ, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సుప్రసిద్ద సినీ నేపథ్య గాయకులు వి.రామకృష్ణ 77వ జయంతి సందర్భంగా నిర్వహించిన వి.రామకృష్ణ సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సినీ నిర్మాత, ఉపకార్ ట్రస్ట్ చైర్మన్, సకల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచర్ల అచ్యుతరావు హాజరై మాట్లాడుతూ ఘంటసాల తర్వాత అంతటి పేరు తెచ్చుకున్న వి.రామకృష్ణ చిత్రపరిశ్రమకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగాప్రముఖ గాయని జ్యోతికి 'స్వరకోకిల బిరుదు' ప్రదానం చేసి గాయని జ్యోతిని అభినందించారు. ఈ కార్య క్రమంలో జనసేన కార్పొరేటర్ కందులనాగరాజు, మాజీకార్పొరేటర్ బోదిలపాటి ఉమామహేశ్వరరావు, హైకోర్టున్యాయవాది ఎస్ఎన్‌కె మహంతి, ఎపి టెక్నాలజీస్ మాజీ చైర్మన్ కొయ్యప్రసాదరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు ఎస్‌బిఐ విశ్రాంత అధికారి కొణతాల సత్యనారాయణ, ప్రముఖ సంఘ సేవకురాలు డా.జి.విజయరమణి తదితరులు పాల్గొన్నారు.న ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరిలో స్థానిక గాయనీ, గాయకులు శ్యాంసుందర్, మహమ్మద్ ఖాన్, బొమ్మిడి సత్యనారాయణ, జ్యోతి మాధురి, లక్ష్మిసాత్విక తదితరులు సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

# ఎమ్మెల్సీ బొత్సకు గజమాలతో సత్కారం

జగదాంబ, ఆగస్టు19, ప్రభాతవార్త



విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొత్స సత్యనారాయణకు 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ బొత్స స్వగృహంలో కలిసి గజమాలతో శుభాకాంక్షలు తెలిపి, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.తిరుమలరావు, ఎం.దమయంతి, కరిమిరెడ్డి భ్యామ్‌రాణి, చిన్నారావు, నూకరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ రక్షాబంధన పండుగ

జగదాంబ, ఆగస్టు 19, ప్రభాతవార్త

రాఖీ పర్వదిన శుభ సందర్భంగా, ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరియా విశ్వవిద్యాలయం స్థానిక రైల్వేన్యూకాల సంచాలకులురాజయోగిని బ్రహ్మకుమారి సోదరి శశికళ, నగరంలో ప్రముఖులకు రాఖీ కట్టేకార్యక్రమాలను ఈనెల17 నుంచి ప్రారంభించి నేటి వరకు అనేకులకు రాఖీ యొక్క ఆధ్యాత్మిక హాస్నా వివరించి, రాఖీలు కట్టారు. నేడు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు రాజయోగిని సోదరి శశికళ కలసి, రాఖీ యొక్క రహస్యాన్ని వివరిస్తూ, మానవులను పరమాత్మ యొక్క రక్షణలోకి తీసుకువచ్చే సంబంధమే రక్షా బంధన అని వివరించారు. జగత్ రక్షకుడు అయిన పరమాత్మ ఈ రాఖీ ద్వారా మానవాత్మలకు రక్షణ కలిపిస్తున్నారు.న మనలో ఉండే అవగుణాలు, బలహీనతలను పరమాత్మకు దక్షిణగా ఇవ్వమని ఈ సందర్భంగా సోదరి కోరారు.

# అనధికార హాస్టల్ మూసివేయాలి

విశాఖపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాధశ్రమంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు. ముగ్గురు విద్యార్థుల మృతికి కారణమైన వారిని అరెస్ట్ చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అనధికారహాస్టల్ మూసివేయాని ఆయన ఆదేశించారు. చిన్నారులభాద్యత ప్రభుత్వంమే తీసికుంటుందని వివరించారు. అస్వస్దతకు గురైన చిన్నారుల వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు.

# కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థుల మృతి

నర్సీపట్నం ఆగస్టు 19, ప్రభాతవార్త

కలుషిత ఆహారం తినడంతో ముగ్గురు విద్యార్థులు మృతిచెందడంతోపాటు 33 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురికాగా, 12 మంది పరిస్థితి విషమంగా మారింది. వివరాల్లోకి వెళ్తే...నర్సీపట్నం డివిజన్ కోటవురట్ల మండలం కైలాసపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా అనధికారికంగా నిర్వహిస్తున్న ఒక హాస్టల్లో కలుషిత ఆహారం (ఫుడ్ పాయిజన్) తినడంతో ముగ్గరు పిల్లలు మృతి చెందగా ఇందులో ఇద్దరుబాలికలు, ఒక బాలుడు ఉన్నారు. పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆరోగ్య విషమంగా ఉన్న ఐదుగురిని విశాఖ కేజీహెచ్‌కు సోమవారం ఉదయం తరలించారు. మిగిలిన వారంతా చింతపల్లి నర్సీపట్నం, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కైలాసపట్నంలోని క్రిస్టియన్ ప్రార్ధనా మందిరంలో పాషా ట్రస్ట్ పేరుతో కిరణ్‌కుమార్‌అనే పాస్టర్ ఎటువంటి అనుమతులేకుండా అనధికారికంగా ఒక హాస్టల్ నిర్వహిస్తున్నాడు. ఈ హాస్టల్లో అల్లూరి జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 86మంది పిల్లలు ఉంటున్నారు. వీరంతా హాస్టల్లో వసతి పొందుతూ సమీప పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్నారు. ఈనెల 17న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో పాల్గొనేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను రప్పించారు. శనివారం రాత్రి విదా ర్యుర్థులకు బిర్యానీ తెప్పించారు. వాటిని తిన్న 36మంది ఆదివారం ఉదయానికి వాంతులు విరోచనాలతో తీవ్ర స్వస్థతకు గురయ్యారు. దీంతో వారి తల్లిద్రండులకు సమాచారమిచ్చిన నిర్వాహకులు, విద్యార్థులను వారితో పంపించారు. తల్లిదండ్రులతో ఇళ్లకు వెళ్లిపోయిన వారిలో చింతపల్లి మండలానికి చెందిన శద్ధ భవాని అనే ఇద్దరు విద్యార్థినులకు సోమవారం ఉదయానికి ఆరోగ్యం విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృత్యువాత పడ్డారు. అలాగే కొయ్యూరు మండలానికి చెందిన జాషువా అనే బాలుడు కూడా మృతిచెందాడు. ఆరోగ్యం విషమంగా ఉన్న 16మంది నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి తరలించగా, వీరిలో 12మంది పరిస్థితి తీవ్ర విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ఇంకా అస్వస్థతకు గురైన 33మంది విద్యార్థులను చింతపల్లి, పాడేరు, డౌనూరు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌పి జయరాం ఏరియా ఆసుపత్రిలో ఉండి పరిస్థితిని సమీక్షించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిపై నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలవేణిదేవిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సమాచారం తెలుసుకున్న స్దానిక మండల విద్యాశాఖాధికారి జోష్, డిప్యూటి తహశీల్దార్ అన్నాజీరావు, నక్కపల్లి సీఐ అప్పన్న బాబు హాస్టల్‌లో వివరాలు సేకరించారు. డిప్యూటీ డిఈఓ అప్పారావు, హాస్టల్ ఎటువంటి అనుమతులు లేవని అనధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. హాస్టల్ నిర్వాహకుడు కిరణ్ కుమార్‌పై పోలీసు కేసు నమోదు చేస్తామని, హాస్టల్ని సీజ్ చేస్తామని తెలిపారు. విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హాస్టల్‌కు చేరుకుని విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు చేస్తున్నారు.

## భాధిత విద్యార్థులను పరామర్శించిన హోంమంత్రి అనిత

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను కెజిహెచ్‌లో సోమవారం హోంమంత్రి అనితతోపాటు ఎంపి భరత్, ఎమ్మెల్యేలు పలా శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, సిపి శంఖబ్రతబార్చీ పరామర్శించారు. నర్సీపట్నం డివిజన్ కోటవురట్ల మండలం కైలాసపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా అనధికారికంగా నిర్వహిస్తున్న ఒక హాస్టల్లో కలుషిత ఆహారం (ఫుడ్ పాయిజన్) తినడంతో ముగ్గరు పిల్లలు మృతి చెందగా ఇందులో ఇద్దరుబాలికలు, ఒక బాలుడు ఉన్నారు. వీరితోపాటు మరో ఐదుగురిని కెజిహెచ్‌కు మెరుగైన వైద్యం కోసం తీసుకువచ్చారు. అక్కడ పలువురు రాజకీయ నాయకులతోపాటు అధికారులు పరామర్శించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ హాస్టల్లో 92 మంది విద్యార్థులుండగా, 82 మంది అస్వస్థతకు గురయ్యారని ముగ్గురు మృతిచెందారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. మెరుగైన చికిత్సకోసం కెజిహెచ్‌కు 14 మందిని తీసుకువచ్చా రన్నారు. శనివారం పిల్లలకు అస్వస్థతకు గురైన వెంటనే వాళ్ళతల్లిదండ్రులకు పిలిపించి వాళ్ల ఇంటికి పంపించివేసారన్నారు. వారంతా చిన్నపిల్లలు కావడంతో ఇంత దారుణం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సంఘటన తమకు ఎంతో భాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేసారు. పిల్లలు అస్వస్థతకు గురైన వెంటనే ఇళ్ళకు పంపించకుండా, ఆసుపత్రికి తరలిస్తే ఇంత ఘోరం జరిగి ఉండేదికాదని ఆమె తెలిపారు. పాస్టర్ కిరణ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసామన్నారు. ప్రభుత్వ పరంగా మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్టు తెలిపారు. వేరే ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో మిగిలిన ఆహారపదార్థాలను విద్యార్థులు భుజించినట్టు తెలిపారు. అసలు ఈ ఫుడ్ ఎవరు పంపారు? వీటితోపాటు సమోసాలు ఎవరు తెచ్చారు అనే అంశంపై విచారణ చేస్తున్నామన్నారు. మతపరమైన భోధనలు చేసి తల్లిదండ్రులను వారివైపు తిప్పుకుని ఇటువంటి చోట్ల అనుమతులు లేకుండా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇటువంటి హాస్టళ్ళు ఎక్కడ ఉన్నా తక్షణమే మూసివేయాలని ఆదేశాలు జారీ చేసామని, ఇప్పటికే విశాఖ జిల్లాలో రెండు ఉన్నట్టు గుర్తించామని వాటిని మూసివేయాలని ఆదేశాలు జారీచేసామని తెలిపారు.

# పున:ప్రారంభమైన

7వ పేజీ తరువాయి..

సమాధానం సరిగ లేకపోవడం అరకొరగా ముగించడం వలన అర్జీలు పున :ప్రారంభం అవుతున్నా యని తెలిపారు. అటువంటి అర్జీలు జిల్లాలో ఏడు శాతం ఉన్నాయని వాటికి తక్షణమే నాణ్యమైన పరి ష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కి వచ్చిన వినతులను ప్రతి రోజూ అధికారు లు పరిశీలించి కనీసం రెండు అర్జీలైన పరిష్కరించాలని ఉద్బోదించారు. ఈకార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె మయూర్ అశోక్ డిఆర్ఓ మోహన్‌కుమార్ ఆర్డీఓడి హుస్సేన్ సాహెబ్, ఎస్డిసీ టి సీతరామా మూర్తి, డిఎంహెచ్ఓ డా.పి జగదీశ్వరరావు, పీడీ హౌసింగ్ డి అఖిల, డిఈఓ ఎల్ చంద్రకళ, డిఎస్ఓ జి సూర్యప్రకాశరరావు డిఎఫ్ఓ సీహెచ్ ధర్మరక్షిత్, వికలాగుల సంక్షేమ అధికారి జె మాధవి, బీసీ సంక్షేమ అధికారి కె శ్రీదేవి, డిఐపిఆర్ఓ ఎస్వీ రమణ ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజింగ్‌తో 59మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు

పాడేరు, ఆగస్టు 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఒక చర్చ్ ఫాథర్ ఏర్పాటు చేసిన పేరెంట్స మీట్‌లో ఏర్పాటు చేసిన విందు భోజనం తిని 95మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కాగా 59మంది విద్యార్థులు వివిధ ఆసుపత్రులలో జాయిన్ అయ్యారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. వారి అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాడేరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది మంది బాదిత విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్ మాట్లాడుతూ ఆసుప్రతికి వెళ్లకుండా ఇంటికి వెళ్ళిపోయిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందారని 14మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. మృతుల కుటుంబీకులకు వారసులకు ఒక్కొక్కరికి రూ. పది లక్షలు చొప్పున రూ. 30లక్షలు ఎక్స్‌గ్రేషియోను ముఖ్యమంత్రి ప్రకటించారని ఉన్నత స్థాయి కమిటీ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించారని కలెక్టర్ వివరించారు. వారిలో చింతపల్లి మండలం బల బద్రం గ్రామానికి చెందిన కొర్ర శ్రద్ధ (7), నిమ్మలపాలెం గ్రామానికి చెందిన తంబెలి ఝాషువ (7) కొయ్యూరు మండలం రెల్లల పాలెంకు చెందిన గెమ్మెలి నిత్య (భవాని) మృతి చెందారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 93మంది విద్యార్థులలో ప్రతి ఒక్కరి కుటుంబ సభ్యులతో జిల్లా అధికారులు మాట్డాడారని కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై అల్లూరి సీతారామరాజు అనకాపల్లి విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించి జిల్లా స్థాయి అధికారులను అప్రమత్తం చేసి వెంటనే అత్యవసర వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇప్పటికే ఫాధర్ అరుణ్‌కుమార్ పై కేసులు బుక్ చేయడం జరిగిందని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యాశాఖ ఇతర అధికారుల అనుమతి లేకుండా ఆశ్రయం నిర్వహిస్తున్న ట్రస్ట్‌పై పూర్తి స్థాయి విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రి సందర్శనలో జిల్లా ఎస్పీ అమిత్‌బరాద్దర్, ఎఎస్పి ధీరజ్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. విశ్వామిత్ర పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్‌లో పిడుగు పడి వ్యక్తి మృతి

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త



చెదురు మదురు వరా ్షనికి పిడుగు పడడంతో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే... స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ ఉద్యోగి పెంటయ్య (35) సోమవారం విధి నిర్వహణకై స్టీల్‌ప్లాంట్ ఐఎన్‌టియుసి కార్యాలయం వద్దకు చేరుకున్నాడు. వర్షం పడడంతో ఆయన పక్కనే ఉన్న చెట్టుకింద తలదాచుకున్నాడు. అదే సమయానికి పిడుగుపడడంతో పెంటయ్య అక్కడికక్కడే మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెల్సుకున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణకు రాఖీ కట్టిన జనసేన పార్టీ వీరమహిళలు

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖ నగర అద్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కి పార్టీ వీర మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జనసేన పార్టీ విశాఖ నగర కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతిరూపమైనది రాఖీ పండుగ అని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు బంధాలను, అనుబంధాలను గుర్తుచేసు కుంటూ కుటుంబం అంతా సంతోషంగా పండుగలో పాల్గొనడం గొప్ప అనుభూతిని అన్నారు. అక్క చెల్లి మ్మలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అక్కచెల్లెమ్మలు వసం తలక్ష్మి, వీరమ హిళలు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల ప్రేమ అనురాగం, అప్యాయతకు ప్రతీకగా జరుపుకునే పండుగ రాఖీ. అలాంటి పర్వదినాన్ని తెలుగురాష్ట్రాల్లో ఘనంగా నిర్వహంస్తున్నారు. ఈ సందర్భంగా పలువరు ప్రముఖులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తోడపుట్టిన సోదరికి జీవితాంతం కష్ట సుఖాల్లో తోడుంటానని సోద రుడు ఇచ్చేఅభయమే రక్షా బంధన్, తరాలు మారినా, యుగాలు గడిచినా వన్నె తరగనిది ఈ పండుగ, లాంటి పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటున్నారు. రాఖీ సందర్భంగా పలువురు నేతలు, ప్రముఖులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

మహా విశాఖ నగర పాలక సంస్థ
పబ్లిక్ నోటీసు
L.P. No: 1086/0007/LP/Z5/2024, Dt.16 08-2024
మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, విశాఖపట్నం, జోన్-5, మర్రిపాలెం గ్రామము సందలి సందు సర్వే నెంబర్లు 57/4పి, 5పి, 59/1పి, 66/1పి, 2,3,4పి లకు చెందిన సుమారు 4.5593 ఎకరాలు విస్తీర్ణం గల భూమి యందు లే-అవుట్ అభివృద్ధి పరచుటకుగాను M/s. కరణ్ ఉద్యోగ్ మరియు భూకండ్ డెవలెపర్స్ ఎల్.ఎల్.పి. అను వారు ఆన్లైన్ ద్వారా లే- అవుట్ ఫైల్ నెంబర్. 1086/0007/LP/Z5/2024 తేది: 21.02.2024 ది లో అనుమతులు పొందియున్నారు.
కావున పైన తెలుపబడిన అంశములు, యదార్థములు దృష్ట్యా, మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో గల యావన్మందికి యందు మూలంగా తెలియజేయునది ఏమనగా పైన తెలుపబడిన భూమి యజమాన్యపు హక్కు విషయమై మరియు లే అవుట్ అభివృద్ధి అనుమతులు మంజూరు జారీ చేయు విషయంలో ఏ విధమైన అభ్యంతరంలు ఉన్న యెడల తగు రికార్డులు, డాక్యుమెంట్లు ఆధార ఋజువులతో టౌను ప్లానింగు విభాగం, జోన్-5, మర్రిపాలెం జోనల్ కార్యాలయం, మహా విశాఖ నగర పాలక సంస్థకు వ్రాతపూర్వకంగా యీ నోటిఫికేషను ప్రచురితమైన తేది నుండి 7 రోజులలోగా అభ్యర్ధనలు సమర్పించు కొనవలసినదిగా యిందు మూలముగా కమీషనరు, మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం వారు తెలియజేయుచున్నరు. ఆ తదుపరి అందిన అభ్యంతరములు ఎట్టి పరిస్థితులలో పరిశీలించబడవని యిందుమూలంగా తెలియజేయడమైనది.
Sd/- కమీషనర్, జి.వి.యం.సి.



# సీఎం చంద్రబాబుకు రాఖీ కట్టిన అనిత



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

శ్రావణమాసం పుణ్యమాసం సందర్భంగా సోమవారం రాఖీ పండుగ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సీఎం చంద్రబాబు నాయుడుకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

# త్వరలోనే రైల్వే జోన్ ఏర్పాటు చేస్తాం

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త చెప్పారు. విశాఖ కేంద్రంగా త్వరలోనే రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నాయని చెప్పారు. భూకేటాయింపు ఇతర అంశాలపై రాష్ట్రం ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉందని తెలిపారు. అతిత్వరలో జోన్ కేంద్ర కార్యాలయం నిర్మాణానికి అవసరమైన సన్నాహాలకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

### పున:ప్రారంభమైన

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు సంతృప్తిచెందాలే వినతులు పరిష్కరించబడాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల శాసనమండలి నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ ఆధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జేసీ కె.మయూర్ అశోక్ డీఆర్వో కెమోహన్‌కుమార్ ఆర్డీఒ డి హుసేటన్ సాహెబ్ జివిఎంసీ పోలీసు అధికారులు పాల్గొని ఆర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈకార్యక్రమానికి మొత్తం 142వినతులు అందాయి. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారం అవుతాయినే ఆశతో అర్జీదారులు పీజీఆర్ఎస్‌కు వస్తారన్నారు. ఆ నమ్మకాన్ని నిజం చేస్తూ సమస్యకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటు అర్జీదారులు సంతృప్తిచెందేలా వినతులు పరిష్కరించబడాలని హితవు పలికారు. అర్జీదారుల విజ్ఞప్తులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి నిర్ణీత గడువులోపు పరిస్కరించాలని సూచించారు. అర్జీదారులకు అధికారులమిగతా 6లో

**అర్జీలు పున:ప్రారంభం కారాదు**

**వినతులు స్వీకరించిన కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్**

### ఎమ్మెల్యే వంశీకృష్ణకు రాఖీ కట్టిన


# జనసేన పార్టీ వీరమహిళలు



6లో

### కలుషిత ఆహారం తిని

# ముగ్గురు విద్యార్థులు మృతి



- 33మందికి తీవ్ర అస్వస్థత, 12మంది పరిస్థితి విషమం..
- మృతులు, బాధితులంతా అల్లూరి జిల్లా వాసులే..
- వైద్యసేవలను పర్యవేక్షిస్తున్న ఆర్డీవో
- నిర్వాహకునిపై కేసు నమోదు.. హాస్టల్ సీజ్
- డిప్యూటీ డిఇఒ వెల్లడి

6లో






### అనధికార హాస్టల్

# మూసివేయాలి

**సీఎం చంద్రబాబు నాయుడు**



6లో

### విద్యార్థుల మృతిపట్ల

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిగ్భ్రాంతి



నర్సీపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం, కైలాసపట్నంలో పరిశుద్ధ క్రిస్టియన్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనాధ పిల్లల వసతి గృహంలో ఫుడ్ పాయింజన్ కారణంగా ముగ్గురు విద్యార్థులు మృతి చెంది పలువురు అస్వస్థతకు గురైన సంఘటనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు స్పీకర్ కార్యాలయం నుంచి సమాచా రాన్ని స్థానిక విలేకర్లకు పంపించారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల పరిస్థితిని ఏరియా హాస్పిటల్ పర్యవేక్షకురాలు డాక్టర్ నీలవేనిదేవిని అడిగి తెలుసుకున్నారు. పరిస్థితి విషమంగా ఉంటే వెంటనే విశాఖ తరలించాలని సూపరింటెండెంట్‌కు ఆదేశాలు ఇచ్చారు.

### ఫుడ్ పాయిజింగ్‌తో

# 59 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు

**ముగ్గురు విద్యార్థులు మృతి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్**



6లో

# అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్..



## టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జి

విశాఖపట్నం, ఆగస్టు 19, ప్రభాతవార్త

అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్ అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ అన్నారు సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా తెలుగు మహిళలు జిల్లా అధ్యక్షులు గండి బాబ్జికి దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి సీతరరాజు సుధాకర్‌కి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఈసందర్భంగా బాబ్జి మాట్లాడుతూ సోదర భావం ఒక అపురూప సుమం దానికి ఆత్మీయత అనే గంధం అద్దితే కనిపించేదే రక్షాబంధన్ అని అన్నారు. సోదరీసోదరుల అనుబంధ సూచకంగా శ్రావణ పౌర్ణమికి భారతీయ సనాతన సాంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని యుగయుగాలుగా ఈపర్వదినం అనేక అద్భుత సందర్భాల సమాహారంగా పవిత్ర ఘటనలకు ప్రతిబింబంగా ధర్మరక్షణ కోసం జరిగిన అవతరణలకు ఆధారంగా నిలుస్తూ మిగతా 6లో

### చిన్నారులను విక్రయించే

# అంతర్జాతీయ ముఠా గుట్టు రట్టు

**ఆరుగురు చిన్నారులను రక్షించిన ప్రత్యేక పోలీసు బృందం -17 మంది అరెస్టు : శంఖబ్రత బాగ్చి**



9లో

# ఘనంగా రాఖీ వేడుకలు

**సోదరులకు రాఖీలు కట్టిన సోదరీమణులు**



6లో

### అపారిశుద్ధ్యంకు నిలయంగా

# పంప్ హౌస్

**వరాహనది ఒడ్డున డంపింగ్ యార్డ్ -పట్టించుకోని అధికారులు**



8లో

## జిల్లా పోలీసు కార్యాలయంలో "మొబైల్ రికవరీ మేళా"



అనకాపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పోలీసులు 7వ విడతలో రికవరీ చేసిన 284 (రూ.32 లక్షల విలువగల) మొబైల్ ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు డీఎస్పీలు బాధితులకు సోమవారం అందజేశారు. ఇప్పటి వరకు మొత్తం సుమారు 3,300 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 7 విడతల్లో 1,930 మొబైల్ ఫోన్లను (సుమారు విలువ రూ.2 కోట్ల 77 లక్షల రూపాయలు) పోగొట్టుకున్నవి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల నుండి బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడం తో బాధితులు ఆనందం వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ CEIR (https://www.ceir.gov.in/) లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చని అన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్:95052 00100 కు %ఆ% అని టైప్ చేయడం ద్వారా (akpmobiletracker.in) లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే 7 వ విడతలో భాగంగా వివిధ ఉమ్మడి జిల్లాలు అయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు %ఆ% పశ్చిమ గోదావరి, కృష్ణా, కడప నుండి రికవరీ చేసిన 284 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు లు సోమవారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మొబైల్స్ ట్రేస్ చేసిన ఐటీ కోర్ సిబ్బందిని మరియు అనకాపల్లి పట్టణ సిబ్బందిని డీఎస్పీలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణరావు, అప్పలనాయుడు, ఐటీ కోర్ ఎస్సై రఘువర్మ, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన ఠాగూర్‌కు అభినందన సభ



అనకాపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ఏ.ఎం.ఏ కాలనీ ప్రాంతానికి చెందిన వాసుపల్లి ఠాగూర్ అనే యువకుడు ఈనెల 17 న హైదరాబాద్ సిటీ శంషాబాద్ లో జరిగిన ఆల్ ఇండియా ఐబీఎస్ జూనియర్ కేటగిరి విభాగంలో బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో "గోల్డ్ మెడల్ పథకం" సాధించిన సందర్భంగా అభినందన సభ జరిగింది. రింగ్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి శాసనసభ్యులు కె. రామకృష్ణ, బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర సమక్షంలో వాసుపల్లి ఠాగూర్ ని సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ లో ముందు ముందు ఎన్నో విజయాలు సాధించి అనకాపల్లికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కర్రి బాబీ, ఎస్. భానుచందర్ (అబీ), షేక్ రియాజ్, కోన్ ఉప్పలి శివసాయి, రంజిత్, వాసుపల్లి తేజ, గోపి, రసూల్, ప్రసాద్, విజయ్, పుష్పరాజ్, మరియు ఏఎంఏ కాలనీ యువత పాల్గొన్నారు.

## ఘనంగా యోగ సిద్ధ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట



అనకాపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

: చినరామస్వామి కోవెల వద్ద శ్రీ చినరామ యోగ సిద్ధ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని ఆంజనేయస్వామి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం చిన రామ యువజన సంఘం వంశం పరంపర ధర్మకర్త విల్లూరి మహాలక్ష్మి నాయుడు నాగ జగదీష్ ను శాలువాతో సత్కరించి ఆంజనేయస్వామి మెమెంటోని బహుకరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేడ మురళి, కర్రి రాము, ఆళ్ల గణేష్ కాంగ్రెసుల జనార్దన్, పెంటకోట చంద్రరావు, బుద్ధ అప్పారావు, సూరిశెట్టి రాముడు, పాలిశెట్టి అరవింద్, పిళ్ళా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు జాతీయ నాణ్యత సర్టిఫికెట్లు



అనకాపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖకు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలు (%ఆ%) లకు సంబంధించిన సర్టిఫికెట్స్ పెద్ద సంఖ్యలో పొందడం, ముఖ్యంగా జిల్లా ఆసుపత్రి మూడు సర్టిఫికెట్లు సాధించడం అభినందించదగిన విషయమని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అధికారులకు, డాక్టర్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. జిల్లా ఆసుపత్రికి - 3బీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు-16బీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు-2బీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు-7 సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రదానం చేసి వైద్య అధికారులకు, ఎంఎల్ హెచ్ పీ లు కు డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బాలాజీ , జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాసరావు, ఇతర వైద్య శాఖ అధికార్లు , మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయాల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 19, ప్రభాతవార్త

వేతనాలు అందక ఆయాలు ఆర్థిక ఇ బ్బందులు .వేతనాలు తక్షణమే విడుదల చేయాలని గిరిజన సంఘం డిమాండ్. అల్లూ రి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడ మండల పరిధిలో వివిధ ప్రాథమిక. ప్రాథమిక కోన్నత.ప్రాథమిక్ష పాఠశాల లో పట్టించిన ఆయాలు సమస్యలు తెలుసు కోవడం మైన్నది.ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ. మాట్లాడుతూ మండలకేంద్ర పరిధిలోని వివిధ పాఠశాలలు మొత్తం 169ఉన్నాయి. వీటిలో సుమారు 120 మంది ఆయాలు బడి చెత్త,చెదారాలను ఎ త్తి పారబోయడం తో పాటు ఉదయం.మధ్యాహ్నం రోజు మరుగుదొడ్ల శుభ్రం చేస్తూ పనులుచేస్తున్నారు.వీళ్లకి ఆరునెలలుగా జీ తాలుఅందక ఏ రాత అప్పులు చేసు కొని కుటుంబం పోషణ కు తీవ్ర ఇ బ్బందులు .పడుతున్నారు ఇ పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అధికారులు స్పందించి ఆగిపోయిన ఆరు నెలల వేతనాలు అందించి వీళ్ళ కుటుంబ లకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.ఈ కార్యక్రమంలో ఆయాలు శాంతి.పుల్లమ్మ.సుమిత్ర తులసితి.తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుపల్లి ఆధ్వర్యంలో బొత్సాకి అభినందనల వెల్లువ

బొత్స గెలుపు వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని ఇచ్చింది అంటున్న పందిరి విజయ్



భీమునిపట్నం ఆగస్టు, 19, ప్రభాతవార్త

జగ్గుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో బొత్సా కి శుభాకాంక్షలు తెలిపిన వైసిపి శ్రేణులు ఉమ్మడి విశాఖ జిల్లా యంయల్సీ గెలుపు రాజోయే రోజుల్లో వైసిపి పార్టీ బలోపేతానికి మరో మలుపు అంటున్న జగ్గుపల్లి ఉమ్మడి విశాఖ జిల్లా యంయల్సీ ఏకగ్రీవంగా బొత్స సత్యనారాయణ గారు ఎన్నికైన సందర్భంగా ఆయన స్వగృహంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన 1వ వార్డు ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్ - 1వ వార్డు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పందిరి విజయ్ కుమార్ - 2వ వార్డు ఇంచార్జ్ జిల్లా కరుణాకర్ రెడ్డి - 1వ వార్డు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## సిఐగా బాధ్యతలు చేపట్టిన 'కుమార స్వామి'





నక్కపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి బదిలీపై వచ్చిన కే కుమార స్వామి సోమవారం నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన సీఐ అంబటి విజయ్ కుమార్ నుంచి బాధ్యతలు చేపట్టారు. అంబటి విజయకుమార్ టెక్కలి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ కుమార్ స్వామిని మర్యాదపూర్వకంగా ఎస్సై సన్నీ బాబు ఏఎస్ఐలు హెచ్సీలు వెంకట్రావు, కిషోర్, రమేష్ ఆతోపాటు పలువురు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కుమారస్వామిని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవనాన్ని కొనసాగించేటట్లు చట్టం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగేటట్లు కృషి చేస్తానని చెప్పారు. ప్రతి గ్రామంలో మైత్రి సంబంధాలు ఏర్పాటు చేసి నేరాలకు దూరంగా ఉండేటట్లు అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని వెలుతూ రాత్రి గస్తీ ముమ్మరం చేస్తామని, మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రజలందరూ సహకరించాలని, ఏ ఒక్కరూ కూడా చిన్నచిన్న తగాదాలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పల్లెల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు.

## కోటవురట్లలో విషాహారం.. కొయ్యూరులో కలకలం

## చిన్నారులకు వైద్య చికిత్స కై అప్రమత్తమైన యంత్రాంగం



కొయ్యూరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్నంలో జరిగిన విషాహార సంఘటన కొయ్యూరు లో కలకలం రేపింది. దీనికి కారణం బాధిత చిన్నారులు అధిక మంది మండలానికి చెందిన వారు కావడమే. కైలాస పట్నం అనాథాశ్రమంలో నిన్న విషాహారం తిని కొంతమంది అస్వస్థత గురి కావడంతో పాటు ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన తెలిసిందే. మృతి చెందిన వారిలో ఒకరు మండలానికి చెందిన దొనూరు పంచాయతీ రెల్లలపాలెం విద్యార్థిని గెమ్మెలి భవాని (13) కాగా మరో ఇద్దరు చింతపల్లి మండలానికి చెందిన వారు. అయితే ఈ విషాహారం తో అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో మండలం లోని బూదరాళ్ల, దొనూరు ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఉన్నారు. ఈ విద్యార్థులందరిని నిన్న సాయంత్రమే అనాథాశ్రమ యాజమాన్యం వారు తల్లిదండ్రులకు అప్పగించగా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు ఆ విద్యార్థులను అందర్నీ స్థానిక వైద్య, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల మండలాధికారులు అప్రమత్తమై బాధిత చిన్నారులను మండలంలోని దొనూరు, రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రప్పించి తక్షణ వైద్యం అందేల చర్యలు తీసుకున్నారు. బూదరాళ్ల పంచాయతీ నుంచి వచ్చిన ఏడిమిది మంది విద్యార్థులకు రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించారు. బాధిత చిన్నారులకు అందుతున్న వైద్య చికిత్స తీరును, వారి ఆరోగ్య పరిస్థితిని తహసిల్దార్ తిరుమలరావు, పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్, వీఆర్వో పండయ్య, బూదరాళ్ల పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ కుమారస్వామిని సత్కరించిన మత్స్యకారులు...



నక్కపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కే. కుమార్ స్వామిని మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు సోమవారం గౌరవప్రదంగా కలిసి సత్కరించారు. కలిసిన వారిలో మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరాం, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు సత్యరాజు, శివాజీ ,అప్పలరాజు, పిక్కి దేముడు, ఎరుపల్లి బంగారి తదితరులు ఉన్నారు.

## బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం

పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్



కొయ్యూరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ ఆదేశించారు. శనివారం రాత్రి కోటవురట్ల మండలం కైలాస పట్టణం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. దొనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేలా సత్వరచర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. చిన్నారులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిలో ధైర్యాన్ని నింపారు. అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమీల్ భాషా, కొయ్యూరు ఎంపీడీవో లాలం సీతయ్య, కొయ్యూరు ఏటిడబ్ల్యూఓ క్రాంతికుమార్, పి.హెచ్.సి వైద్యాధికారులు లలిత, దుర్గాప్రసాద్, పలువురు సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ కల్పించండి అంటే షోకాజ్ నోటీసులు ఇస్తారా?

## సిఐటియు ..సుందరరావు




పాడేరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త

కలకత్తాలో ఒక మహిళా వైద్యురాలిపై అక్కడ పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు అతి దారుణంగా దాడి చేసి మానభంగం చేసి చంపేసిన ఘటనలో దేశంలో పనిచేస్తున్న డాక్టర్లు సిబ్బంది అందరూ కలిసి సంఘీభావ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు దేశవ్యాప్తంగా ప్రముఖ పాత్ర పోషించింది. దానికి అనుగుణంగానే పాడేరులో వివిధ సంఘాల పిలుపుమేరకు 17వ తేదీన వైద్యాధికారులు ఇతర సిబ్బంది ర్యాలీ కేవలం గంటసేపు సంఘీభావ ర్యాలీ చేయడం జరిగింది. ఉమ్మడి జిల్లాల్లో స్వతహాగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు ర్యాలీలో పాల్గొని చనిపోయిన వైద్యాధికారి వైద్య అధికారికి సంఘీభావం తెలుపగా , అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాత్రం తన కేడర్ రక్షణ కోసమే జరుగుతున్న ర్యాలీలో సంఘీభావం తెలపకుండా ర్యాలీలో పాల్గొన్న వారికి నోటీసులు ఇవ్వడం అన్నది చాలా విచిత్రంగా, బాధాకరంగా ఉందని సిఐటి జిల్లా నాయకులు సుందర్ రావు విచారం వ్యక్త పరిచారు. ఉమ్మడి జిల్లాల్లో గాని రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులకు షోకజ్ నోటీస్ లు ఇచ్చారో లేదో అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలుసుకుని షోకాజ్ నోటీసులు జారీ చేసి ఉంటే బాగుండునని ఆయన చెప్పారు. రేపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఏదైనా ఇబ్బందులు ఎదురైతే సిబ్బంది తోడుంటారా లేదనుకుంటే ఎవరితోడు ఉంటారో తనకు తాను ప్రశ్నించుకోవాలని, తను కూడా ఒక వైద్యాధికారి అన్న విషయం మర్చిపోయి తోటి వైద్యాధికారులు ,సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటైన చర్యాని ఆయన ఖండించారు. తన కింద పని చేస్తున్న ఉద్యోగులకు రక్షణ కల్పించే బాధ్యత భరోసా ఇవ్వాల్సిన అధికారి రక్షణ కల్పించండి అని నినాదాలు చేస్తున్న వాళ్లకి ఇబ్బంది పెట్టే రీతిలో షోకాజ్ నోటీసులు జారీ చేయడం అన్నది ఎంతవరకు సబబో తనకు తానుగా ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. సిబ్బందికి ఇచ్చిన షోకాజ్ నోటీసులు తక్షణమే వెనక్కు తీసుకొని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఏజెన్సీ పదకొండు మండలాల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందితో నిరసన కార్యక్రమం తెలియజేయాల్సి వస్తుందని దానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాత్రమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## అధికారులతో ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ హాజరైన అధికారులు



నక్కపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మండలంలో ఉన్న పంచాయతీరాజ్ వివిధ శాఖలు సంబంధించిన అధికారులు ఎంపిడిఒ వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హాజరయ్యారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండల స్థాయి పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఉపాధి హామీ పనుల విషయమై అంచనాలు తయారు చేయమని, ప్రతి పని విషయంలో పర్యవేక్షణ ఉండాలని ఎక్కడ ఎటువంటి నిర్లక్ష్యం ఉన్న క్షమించేది లేదని హెచ్చరించారు. ఈవోపీఆర్డీ సత్యనారాయణ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి



నక్కపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమి పండుగను మండలంలోని కోలాహలంగా జరుపుకున్నారు. ఎక్కడో దూర ప్రాంతాల్లో ఉన్న అన్నదమ్ములు వారి సోదరులు ఇక్కడు వచ్చి రాఖీ కట్టి ఆశీస్సులు అందజేశారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం జడ్పిటిసి గోసల కాసులమ్మ ,మహిళా నాయకురాలు పిక్కి పైడితల్లి, వెదుళ్ల పాలెం సర్పంచ్ వెంకటలక్ష్మి లు కలిసి రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు వీసం రామకృష్ణ తో పాటు పలువురిని కలిసి రక్షాబంధన్ కట్టి ఆశీస్సులు పొందారు.

## పంప్ షెడ్డును కమ్మేస్తున్న అపారశుద్ధ్యం..

ప్రధాన రహదారి వరహా నదిని ఒడ్డున డంపింగ్ యార్డ్



గొలుగొండ ఆగస్టు, 19, ప్రభాతవార్త

బీడీగుమ్మల పంచాయతీ కి వరహా నది ఒడ్డు డంపింగ్ యార్డ్‌గా మారింది. అక్కడే ఉన్న ఉన్న పంపు హౌస్ అపారశుభ్రతకు నిలయంగా కనిపిస్తుంది. గ్రామపంచాయతీ నుంచి లభ్యమవుతున్న వ్యర్థాలను వరహానది ఒడ్డున ఉన్న నిరుపయోగంగా ఉన్న పంపు హౌస్ వద్ద డంప్ చేస్తున్నారు. దీంతో పంచాయతీ మొత్తానికి తాగునీరు అందించే బావి పక్కన ఉన్న పంప్ హౌస్ మొత్తం డంపింగ్ యార్డ్ గా మారింది. ప్రజా ఆరోగ్యానికి సురక్షితమైన మంచినీరు అందించే పథకం వద్ద ఇలా నిర్లక్ష్యంగా డంపింగ్ యార్డ్ గా ఉపయోగించి అందు నుంచి వచ్చే విషవాయువు మంచినీటిలో కలిసే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. ఏళ్ల తరబడి తాగునీటి పథకం పంపు హౌస్, బావి అన్నీ ఒకే చోట ఏర్పాటు చేసి నిత్యం తాగునీటికి ఇబ్బంది లేకుండా పంచాయతీ నీటి సరఫరాను అందిస్తుంది. అయితే మారుతున్న కాలంతో పాటు వస్తున్న వ్యర్థాలను గ్రామపంచాయతీ నుంచి బయటకు తరలించే క్రమంలో వరహా నదినే డంపింగ్ యార్డ్ గా పంచాయతీ ఎన్నుకుంది అని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే ప్రతినిత్యం భారీ లభ్యమవుతున్న వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది నుంచి కృష్ణదేవిపేట వెళ్లే రోడ్డున ఆనుకుని ఉన్న వరహా నది ఒడ్డును డంపింగ్ యార్డ్‌గా ఉపయోగిస్తున్నారు. ఇక్కడ చిత్రం ఏమిటంటే ప్రధాన రహదారి, వరహా నది ఒడ్డు, నది నుండి వీడు గుమ్మల గ్రామానికి సరఫరా భావి తాగునీటి సరఫరా కలిసి అన్నీ కలిసి డంపింగ్ యార్డుగా మారిందని చెప్పవచ్చు. మండలంలో ఉన్న పెద్ద పంచాయతీల్లో బీడీగుమ్మల గ్రామపంచాయతీ ఒకటిగా చెప్పవచ్చు. ఇంతటి పంచాయతీలో డంపింగ్ యార్డ్ లేకపోవడం విచారించ తగిన విషయమే. ఆయనప్పటికీ ప్రతిరోజు వ్యర్థాలను వరహా నది ఒడ్డున, అది తాగునీటి పథకానికి ఆకొని డంప్ చేయడం ఇటు చూసేవారికి అటు గ్రామానికి కూడా మింగుడు పడటం లేదు. నిత్యం మండల స్థాయి అధికారులు అందరూ పట్టణాల నుండి గొలుగొండ వచ్చేవారే. ప్రతిరోజు ఎక్కడ వ్యర్థాలకు అగ్గిపెట్టి వచ్చే పొగను పీలిచే వారిలో ప్రయాణికులు, ప్రజలు ఉన్నారు. దుర్బల తిచ్చుల ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమణదారులు ఆక్రమించి తమ సొంతం చేసుకుంటే పంచాయతీకి మాత్రం పట్టేదు భూమి లేకపోవడం అది ప్రజా అవసరాలకి ఉపయోగపడకపోవడం ఏమిటంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు అధికారులు ఈ విషయాన్ని పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఫొటోగ్రఫీ సామాజిక స్పృహకు దోహదం

జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు



విశాఖపట్నం, ఆగస్టు, 19, ప్రభాతవార్త

ప్రపంచంలో ప్రజల జీవన గమనానికి చాయాచిత్ర వారధిగా మాత్రమే కాకుండా సామాజిక స్పృహ కు ఫోటోగ్రఫీ ఎంతో దోహదపడుతుందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు విశాఖ బీచ్ రోడ్ లోని విశాఖ మ్యూజియంలో వైజాగ్ ఫోటో జర్నలిస్ట్ లు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఫోటో ఎక్సిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ ప్రజల జీవన గమనానికి చాయాచిత్ర వారధిగా మాత్రమే కాకుండా సామాజిక స్పృహ కు ఫోటోగ్రఫీ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 19, 20వ తేదీలలో వైజాగ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ విశాఖ మ్యూజియం లో ప్రజల సందర్శన కొరకు ఫోటోగ్రఫీ ప్రదర్శనను రెండు రోజులు పాటు నిర్వహిస్తున్నందుకు అసోసియేషన్ ప్రతినిధులను అదనపు కమిషనరు అభినందించారు. ఫోటో ప్రదర్శనను తిలకిస్తూ సామాజిక అంశాలకు దోహదపడేలా సందేశాత్మక స్పృహను ఈ ఫోటో ప్రదర్శన కలిగిస్తుందన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శనలోని ఫోటోలను ఉత్సాహంతో ఆసక్తిగా తిలకించడం గమనించిన అదనపు కమిషనరు ఈ సదావకాశాన్ని విశాఖ నగర ప్రజలు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు ఇటువంటి ప్రదర్శనను తప్పకుండా తిలకించాలని ఆయన కోరారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నాడు ప్రజల సందర్శన కొరకు ఉచిత ఫోటో ప్రదర్శన కార్యక్రమాన్ని వైజాగ్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతీ సంవత్సరం విశాఖ మ్యూజియం లో నిర్వహించేందుకు జీవీఎంసీ సహాయ సహకారాలు అందించుటకు సిద్ధంగా వుందని జీవీఎంసీ కమిషనరు తెలిపారని ఈ సందర్భంగా అదనపు కమిషనరు తెలిపారు. అనంతరం వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అధ్యక్షులు పి.ఎన్.మూర్తి మాట్లాడుతూ రెండు రోజుల ప్రదర్శనలో 300 పైగా ఛాయ చిత్రాలను ఉంచామని, గత ఏడాది ఆగస్టు నుండి నేటి వరకు తీసిన అరుదైన చిత్రాలను ప్రదర్శనలో ఉంచామని, మంగళవారం కూడా ప్రదర్శన ఉంటుందని సందర్శకులు తిలకించాలని కోరారు.కార్యక్రమంలో ఫోటో జర్నలిస్టుల కార్యదర్శి జి.తిరుపతిరావు, ఫోటో జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత

కందరాం సర్పంచ్ కన్నాయమ్మ వైద్యాధికారి భాగ్యలక్ష్మి



కొయ్యూరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త

ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పనకు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని కందరాం సర్పంచ్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర చైర్మన్ జంపా కన్నాయమ్మ, వైద్యాధికారిణి భాగ్యలక్ష్మి సంయుక్తంగా సమాలోచన చేశారు. సోమవారం పిహెచ్ సి లో ప్రత్యేకంగా సమావేశమైన వారు - ఆసుపత్రిలో పరిశుభ్రతకు, తాగునీటి కల్పనకు, విద్యుత్ సౌకర్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని, ఆసుపత్రి అభివృద్ధి కొరకు విడుదలైన నిధులను వెచ్చించాలని నిర్ణయించారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ నేతల రమణ, స్థానిక నేతలు రమణ, ఉపసర్పంచ్ కాళ్ల వనం బాబు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పథకానికి... నిచ్చెన ఏర్పాటు



గొలుగొండ ఆగస్టు, 19, ప్రభాతవార్త

ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ బీసీ, ఎస్సి కాలనీలో ఉన్న మంచినీటి పథకానికి మెట్ల మార్గంగా ఐరన్ నిచ్చెనలను ఏర్పాటు చేశారు. ఈ రెండు పథకాలకు గతంలో ఏర్పాటు చేసిన సిమెంట్ మెట్ల ల్యాండింగ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో నిచ్చెనలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లోచల సుజాత తెలిపారు. ఈ రెండు తాగునీటి పథకాలను శుభ్రపరిచి బ్లీచింగ్ చెల్లించి నీటి సరఫరా చెప్పారు. గతంలో ఈ పథకాలకు మెట్లు మార్గం లేకపోవడంతో క్లీనింగ్ పనులు నిలిచిపోయాయని అన్నారు. ఇకపై ఇబ్బంది ఉండదని పంచాయతీ కార్యదర్శి వై శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి కె రాజేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 19, ప్రభాతవార్త

మండలంలోని ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలను సోమవారం జరిగింది. ఈ సందర్భంగా అక్కా చెల్లెలు, అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నదమ్ములు అక్కా చెల్లెమ్మలకు వారికి నచ్చిన బహుమతులు రూపంలో అందజేశారు. ఎంతో ఆనందముతో ఆత్మీయత చెక్కుచెదరని తోబుట్టువుల సంబంధమే ఈ రాఖీ పౌర్ణమి అంటూ చాటి చెప్పారు.

## బాబురావుని సత్కరించిన "కొప్పిశెట్టి



నక్కపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

మండలం, లోని వేంపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్కూల్ మేనేజ్ మెంట్ ఎన్నికల్లో చైర్మన్ గా రన్ చేసుకున్నారు ఏకగ్రీవంగా ఎన్నికైన కమిడి బాబూరావు ను మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఘనంగా సత్కరించారు., వెంకటేష్ తో పాటు గ్రామ ఎంపీటీసీ కుంచే మధు,సమన్వయ కర్త అయినంపూడి అప్పలరాజు, ,పల్లా రాంబాబు,ఇసరపు పాపారావు,పల్లా నాగరాజు,దారబాల నరసింహమూర్తి(బుజ్జి)అల్లు సింహచలం,కట్టెపల్లి సత్యనారాయణ రాజు, (జంబో) తదితరులు పాల్గొన్నారు.

## సీఐ కుమారస్వామిని సత్కరించిన టిడిపి నాయకులు..



నక్కపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

నక్కపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కుమార స్వామి ని మర్యాద పూర్వకంగా కలిసిన వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు, గ్రామ పెద్దలు పల్లా రాంబాబు,కమ్మిశ శివ,పల్లా నాగరాజు,కమిడి బాబూరావు,దారబాల బుజ్జి,పాము నగేష్,ఇసరపు పాపారావు,అల్లు సింహచలం,చిట్టుమూరి వీరబాబు లు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణీ

కొయ్యూరువ్యవసాయాధికారిణి ఉమాదేవి.



కొయ్యూరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త

వరితోపాటు ఇతర పంటలు సాగు చేస్తున్న రైతులకు సబ్సిడీ పై అందించే యూరియా, ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రం లో గల వ్యవసాయ కార్యాలయం లో రెండవ విడత సరఫరా అయిన 12 టన్నుల యూరియా ను రాజేంద్రపాలెం, బీడిపాలెం, కొయ్యూరు పంచాయితీల్లో అర్హులైన రైతులకు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికే తొలి విడత ప్రభుత్వం సరఫరా చేసిన ఎరువులు పంపిణీ పూర్తయినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా 12 టన్నుల ఎరువులు రావణాపల్లి, శరభన్నపాలెం ఆర్ బి కే లకు రానున్నట్లు తెలిపారు. దాదాపు అన్ని ప్రాంతాల్లో(యూరియా) పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 24 టన్నుల ఎరువులు పంపిణీ పూర్తి కాగా, అవసరాన్ని బట్టి ఇంకా ఎరువులు సిద్ధం చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయాధికారిణి ఉమాదేవి తెలిపారు . ఈ ఎరువులు పంపిణీ కార్యక్రమం లో అసిస్టెంట్ ఏఏఓ లు ఉషా, సతీష్ తో పాటు కొయ్యూరు, బీడిపాలెం రైతులు పాల్గొన్నారు.

## వరిలో సమతుల్యమైన ఎరువులు యాజమాన్యం పాటించాలి - వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్.



నక్కపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త

మండలం లోని సుమారు 4400 ఎకరాలు వరిసాగుకు 1850 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. వర్షా భావ పరిస్థితుల్లో ఇంకా నాట్లు వేయలేదని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ చెప్పారు. శనివారం మండలంలో ఉపమాక , చినదొడ్డిగల్లు ,గుల్లిపాడు, దోసలపాడు, ముకుందరాజు పేట, దొంకాడ గ్రామాలలో క్షేత్ర పర్యటన చేశారు. ఉపమాక, కాగిత, గొడిచేర్ల, దేవవరం ప్రాంతాల్లో కాస్త బెట్ట పరిస్థితులు వున్నాయి. అవకాశం వున్నంత వరకు జీవ తడి ఇవ్వడం ఒక వారం నారుమడులు కాపాడు కోవాలి. ఈ క్షేత్ర సర్యటనలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజు, నాయుడు,మోహన్,శిరీష,రజిత మరియు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

కసింకోట ఆగస్టు, 19, ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ వేడుకలు సోమవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నదమ్ములకు అక్క చెల్లెల్లు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు మిఠాయిలు తినిపించి జీవితాంతం తమ అనుబంధం తీపిగా ఉండాలని కోరుకున్నారు.

## కైలాసపట్నం అనాథ ఆశ్రమంలో జరిగిన ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి చెందిన పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

పాడేరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కైలాసపట్నం అనాథ ఆశ్రమం పాఠశాల విద్యార్థులు నిన్నా రాత్రి కలుషిత ఆహారం తిని నలుగురు విద్యార్థులు మృతి చెందగా మరో 27 మంది విద్యార్థులకు అస్వస్థత గురయ్యారు, జరిగిన విషయం తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు చింతపల్లి హాస్పిటల్ లో చేరుకుని మరణించిన చిన్నారులు కుటుంబ సభ్యులకు పరామర్శించి ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు, మృతులు కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు, జరిగిన ఘటనపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు, శాసన సభ్యులు అధికారులతో మాట్లాడి అస్వస్థత గురైనా 27 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జి.కె వీధి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, కిటుముల సర్పంచ్ గెమ్మెలి రమణమ్మ,సీనియర్ నాయకులు బుసారి క్రిష్ణ రావు, గంగన్న పడాల్, గిరి ప్రసాద్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు,

## ఆదివాసి విద్యార్థి మృతులకు కారణమైన అనాథాశ్రమం నిర్వాహకులపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి.. రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి:

**జి ఎ సి జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్:**

పాడేరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త



ఐటీడీఏ అనాధ బాలల కోసం ఎవరైతే తల్లిదండ్రులు లేనటువంటి పిల్లలు ఉంటారో %ాఅఅస్ర్తీవ జుఖ్తీవత్‌ం%' అలాంటి పిల్లలా నిర్వహణ కోసం ప్రత్యేకమైనటువంటి స్కూల్ ఆదివాసి ప్రాంతంలోనే ఐటీడీఏ నిర్వహించాలనిఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రామారావు దొర డిమాండ్ చేశారు. కోటవురట్ల అనాథశ్రమం నిర్వాహకుల మీద అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాలి . తల్లిదండ్రులు లేక ఇబ్బంది పడుతున్నా. బాలబాలికలకు ఏజెన్సీలోనే ఐటీడీఎ ఆధ్వర్యంలో ప్రత్యేకమైనటువంటి స్కూల్ నిర్వహించాలి, వాళ్లకు ఏ విధమైనటువంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు కార్యక్రమంలో ఆదివాసి జాయింట్ ఎక్షన్ కమిటీ వైఎస్ఆర్ జిల్లా కన్వీనర్ , జిల్లాకు కో కన్వీనర్ సురేష్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిడిపి పెంచటానికి జిల్లా కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయండి

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్**

పాడేరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త



ప్రపంచ దేశాల జిడిపిలో ఐదవ స్థానంలో ఉన్న మన దేశాన్ని 2047 నాటికి మూడవ స్థానం చేరుకునే దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వికృిత్ ఆంధ్ర-2047 పేరుతో అభివృద్ధికి కృషి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ జిల్లా అధికారులకు సిపిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ రంగాలలో 2029 నాటికి 15శాతం అభివృద్ధి సాధించే దిశగా జిల్లా కార్యాచరణ ప్రణాళికలను ఈ నెలాఖరులోగా సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ ఎస్ఎస్ఆర్ కె పట్నాయక్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య శాఖల అధికారులు ఎస్ బి ఎస్ నంద్, రమేష్ కుమార్ రావు, శ్రీనివాస రావు, డిసిహెచ్ఎస్ డా. కృష్ణారావు, పరిశ్రమల శాఖ అధికారి వాణిధర్, పర్యాటక అధికారి దాసు, పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.



ముంచంగిపుట్టు, ఆగస్టు, 19, ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ వేడుకలు ముంచంగిపుట్టు మండలంలో సోమవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్నదమ్ములకు అక్క చెల్లెల్లు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. . అక్క చెల్లెల్లు అన్నదమ్ములకు మిఠాయిలు తినిపించి జీవితాంతం తమ అనుబంధం తీపిగా ఉండాలని కోరుకున్నారు.

## గృహ నిర్మాణాల స్థాయిల రోజువారి ప్రక్రియ సమర్పించండి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెం కొత్తవీధి, ఆగస్టు,19, ప్రభాతవార్త



మండలంలో గృహాల నిర్మాణాలపై రోజువారి ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో అన్ని పంచాయితీల కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ రకాల విధానంలో మంజూరైన గృహాల నిర్మాణాల స్థాయిలపై పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు రోజువారి నివేదిక సమర్పించాలని ఎంపీడీవో ఆదేశించారు.నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

**23 వ తారీఖున ఉపాధి హామీ పనులపై అన్ని పంచాయితీలలో గ్రామసభ**

డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 23వ తారీఖున 16 పంచాయితీలకు గ్రామసభలు నిర్వహించబడతాయని తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పని దినాల వివరాలను గ్రామ సభలో తెలియజేస్తారన్నారు. అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులతో ఉపాధి హామీ పనులపై చర్చించడం జరుగుతుందని ఉపాధి హామీ పనులలో జాప్యం లేకుండా ప్రభుత్వం ప్రకటబందిగా ఏర్పాట్లు చేస్తుందన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడు గ్రామ సభలో పాల్గొని పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. ఈవోపీఆర్డీ పాపారావు, గృహ నిర్మాణ శాఖ అధికారి సూరిబాబు, జాతీయ ఉపాధి హామీ పథక సిబ్బంది, అన్ని పంచాయితీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**


అనకాపల్లి, ఆగస్టు, 19, ప్రభాతవార్త



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వారి అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి తక్షణమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 143 విజ్ఞప్తులు అందాయి. వాటిలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి సంబంధించి 24 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 5, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 5, మండల రెవెన్యూ అధికారి నక్కపల్లి కార్యాలయానికి సంబంధించి 10, మండల రెవెన్యూ అధికారి పరవాడ కు 6 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 93 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామామణి, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష

విశాఖ క్రైమ్, ఆగస్టు, 19, ప్రభాతవార్త



హత్య కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ 13వ అదనపు జిల్లా న్యాయస్థానం జడ్జి షణ్ముఖ తీర్పునిచ్చారు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న మాకిరెడ్డి చిన్న అప్పలనాయుడు వేరొక వివాహితతో అక్రమ సంబంధం ఏర్పరచుకున్నాడు. ఆమెకు వేరే వారితో అక్రమ సంబంధం ఉందని అనుమానిస్తూ ఓ రోజు ఆమె ఇంట్లో ఉండగా అక్కడికి వెళ్లి ఆమెతో గొడవపడి కత్తితో ఆమెపై దాడి చేసి హత్య చేశాడు. దీంతో పోలీసులు కేసును నమోదు చేసి, దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణానంతరం, ముద్దాయిపై నేరం రుజువు కావడంతో యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తూ సంచలన తీర్పు వెలువరించారు.

## ఘనంగా దుర్గమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టోత్సవం

ముంచంగిపుట్టు, ఆగస్టు, 19, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టు మండల కేంద్రంలోని సంతబయలు సమీపంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిస్టోత్సవం వైభవంగా జరిగాయి. భక్తుల సహకారంతో నిర్మించిన ఆలయంను ఆదివారం నుంచి సోమవారం వరకు పలువురి వేద పండితుల నేతృత్వంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షా ధారణ,అంకురార్పణ, వాస్తుపూజ, నవ కలశారాదన, మహా శాంతి వంటి హోమాలు నిర్వహించి నూతన ఆలయాన్ని ఘనంగా ప్రారంభించారు. తదుపరి ఉదయం వేద పండితులచే వేద మంత్రాల నడుమ మహశాంతి హోమం, పూర్ణాహుతి, అమ్మవారికి ప్రధమ పూజలను నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ఆలయంలోకి ప్రతిష్టించారు. ఈ నూతన ఆలయ, విగ్రహ ప్రతిస్టోత్సవానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం లు హాజరయ్యారు. వేద పండితులు పూర్ణ కుంభంతో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆలయ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ సీసా సుభాష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి ఎరుకుల మధుసూధన్, సమన్వయకర్త, కన్వీనర్ చిట్టపులి ప్రసాదరావు పడాల్, కార్యదర్శి కూడ మత్స్యలింగం లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ తల్లి ఆలయాన్ని ప్రారంభించిన జెడ్పి చైర్పర్సన్ సుభద్ర,**

మండల కేంద్రంలో సంతబయలు సమీపంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి సోమవారం విశాఖ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, నరసింహమూర్తి దంపతులు హాజరయ్యారు. వేద పండితులు పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ సీసా సుభాష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి ఎరుకుల మధుసూధన్, సమన్వయకర్త, కన్వీనర్ చిట్టపులి ప్రసాదరావు పడాల్, కార్యదర్శి కూడ మత్స్యలింగం ల ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర చేతులు మీదుగా రిబ్బన్ కత్తిరించి నూతనంగా నిర్మించిన దుర్గమ్మ తల్లి ఆలయాన్ని ఘనంగా ప్రారంభించారు.

**ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్న సమారాధన.**

దుర్గమ్మ తల్లి నూతన ఆలయ ప్రారంభోత్సవం, అమ్మవారి విగ్రహ ప్రతిస్టోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం దుర్గమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ప్రతిష్ట మహోత్సవం, ప్రత్యేక పూజలు అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి ఏవోబీ సరిహద్దు ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## ఫంక్షన్లో మిగిలిన ఆహారాన్ని తినడం వల్లే జరిగినట్టు ప్రాధమిక నిర్ధారణ

**శాంపిల్స్ పరీక్షలు చేయిస్తున్నాం.**

**నర్సీపట్నంలో విలేకరులతో కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఐటీడీఏ పీవో అభిషేక్, జేసీ జాహ్నవి.**

నర్సీపట్నం ఆగస్టు, 19, ప్రభాతవార్త



సాయంత్రం సమోసా, ఒక ఫంక్షన్లో మిగిలిన ఆహారాన్ని తినడం వల్లే జరిగినట్టు ప్రాధమిక నిర్ధారణ. శాంపిల్స్ పరీక్షలు చేయిస్తున్నాం. ల్యాబ్ నుంచి రిపోర్టు వచ్చిన తరువాత వివరాలు వెల్లడిస్తాం అని అన్నారు.సంస్థకు ట్రస్టు పేరుతో రిజిస్ట్రేషన్ తప్ప, హాస్టల్ నిర్వహణకు ఎటువంటి అనుమతి లేదు.ముగ్గురు పిల్లలు చనిపోయినారు. ఒక్కొక్కరికీ పది లక్షల చొప్పున ఎక్స్గ్రేసియాకు సీఎం ఆదేశం.శనివారం భోజనం తిన్న తరువాత అనారోగ్యం విషయాన్ని నిర్వహకులకు తెలియజేసిన విద్యార్థులు.అనారోగ్యంగా ఉందని కోటవురట్ల సీహెచ్సీలో వైద్య సేవలందించి, డిశ్చార్జ్ చేశారు..ఆదివారం ఉదయం మరో ఇద్దరిని ఇదే ఆస్పత్రికి తీసుకెళ్లిన, చికిత్స అందించిన నిర్వహకులు. నర్సీపట్నంలో చికిత్స చేయించేందుకు గాను విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగింత.ఇద్దరు పిల్లలు ఫుడ్ పాయిజినింగ్ తో చనిపోయినట్టు సోమవారం ఉదయం అల్లూరి కలెక్టర్ నుంచి సమాచారం.దీనిపై విచారణకు సంబంధిత అధికారులకు ఆదేశాలు.అక్కడున్న 86 మందిలో 25 మందికి అనారోగ్యంగా ఉన్నట్టు అధికారులు నిర్ధారణ.అల్లూరి కలెక్టర్ ఆదేశాలతో ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ, ప్రతి విద్యార్థి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలన.ఎస్పీకి పిర్యాదు చేశాం... ఎస్పీ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు.. దర్యాప్తు అనంతరం ఎంత మందిపై కేసు అనేది వెల్లడిస్తారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

నర్సీపట్నం ఆగస్టు, 19, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఓ అనాథ ఆశ్రమంలో ఫుడ్ పాయిజన్ జరిగి మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ మాట్లాడుతూ శనివారం జరిగిన విషయాన్ని ఎవరికీ తెలియజేయకుండా దాచి విద్యార్థులు ప్రాణాలతో చెలగాటలాడుతున్నారన్నారు. ఈ సంఘటన జరిగి ఇన్ని రోజులు కావస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె.గోవిందరావు, డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు గౌతమ్, ఎస్ఎఫ్ఎఐ డివిజన్ నాయకులు శివ, అర్జున్, దుర్గా, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

**- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత**

**- సిటీ పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 68 ఫిర్యాదులు**

విశాఖ క్రైమ్, ఆగస్టు, 19, ప్రభాతవార్త



ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయొద్దని పోలీస్ కమిషనర్ శంఖబ్రత అధికారులను ఆదేశించారు..సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సిటీ పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన 68 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ తో పాటుగా జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా. కే.ఫక్కిరప్ప, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ స్వీకరించిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ఒకరికి సన్మానం.. మరొకరికి వీడ్కోలు : ఇద్దరు ఎంపీడీవోలకు సత్కారం



ఆనందపురం, ఆగస్టు, 19, ప్రభాతవార్త

ఆనందపురం మండల అభివృద్ధి అధికారిగా పనిచేసిన నీలం అప్పలనాయుడు సోమవారం బదిలీపై విజయనగరం జిల్లా భోగాపురం వెళ్తుండగా అడపా లవ రాజు ఆనందపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జాయిన్ అయ్యారు. అడపా లవ రాజు కు స్వాగతం పలికారు. నీలం అప్పలనాయుడుని ఈ సందర్భంగా ఘనగా సన్మానించారు. ఎంపీటీసీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఎం ఆర్ జి ఎస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైద్యురాలి హత్యా ఘటనపై నిరసన ర్యాలీ

ఆనందపురం, ఆగస్టు, 19, ప్రభాతవార్త



కలకత్తా ప్రాంతంలో మహిళా వైద్య ర్యాలీ పై జరిగిన హత్యాచార సంఘటన కు నిరసనగా ఆనందపురం మండల పాస్టర్స్ ఫెలోషిప్, వెల్ఫేర్ అసో ఓసియేషన్ నెల్ల కుండీలు వద్ద నిరసన ర్యాలీ నిర్వహించింది దేశంలో మహిళలకు భద్రత కల్పించాలని వారి కొరకు కఠినమైన చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిరసన తెలియపరిచారు. మహిళా వైద్యురాలని కుటుంబమునకు తగిన న్యాయము చేయాలని నేరము చేసిన వ్యక్తికి కఠినంగా శిక్షించాలని కోరారు ఆనందపురం మండల పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఆర్ ప్రభుదాస్ వైస్ ప్రెసిడెంట్ శాంతి రాజు ఎగ్జిక్యూటివ్ నెంబర్ పీటర్ జాన్ మోజస్ యు డానియల్ తిమోతి నెహెమ్యా రాబర్ట్ మహిళలు పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో చిన్న గంగవరం పాఠశాల



గూడెం కొత్తవీధి, ఆగస్టు,19, ప్రభాతవార్త

విద్యావ్యవస్థలు మార్పులపై ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్న గిరిజన మారుమూల ప్రాంతాలలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడి వలె శిధిలావస్థలో పాఠశాలలు దర్శనమిస్తున్నాయి. చినుకు పడితే చాలు తరగతి గదులు చిత్తడిగా మారి విద్యా బోధనకు తీవ్ర అవస్థలు ఎదురవుతున్నాయి. జీకేవీధి మండలంలో చిన్న గంగవరం పాఠశాల శిధిలావస్థకు చేరి విద్యార్థుల పాలిట శాపంగా మారింది. పాఠశాల స్లాబు పెచ్చులూడి ప్రమాదంగా ఉండడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ విద్యనభ్యసిస్తున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని విద్యార్థుల తల్లితండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాద భరితంగా ఉన్నప్పటికీ కనీస మరమ్మత్తులు చేపట్టకపోవడంతో మండల అధికారుల నిర్లక్ష్యం సరికాదని వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## చిన్నారులను విక్రయించే అంతర్జాతీయ ముఠా గుట్టు రట్టు

**ఆరుగురు చిన్నారులను రక్షించిన ప్రత్యేక పోలీసు బృందం - 17 మంది అరెస్టు - వెల్లడించిన శంఖబ్రత బాగ్చి**



విశాఖ క్రైమ్, ఆగస్టు, 19, ప్రభాతవార్త

చిన్న పిల్లలను విక్రయించే అంతర రాష్ట్ర ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.ఆంధ్ర, ఒడిషా, తెలంగాణా, ఢిల్లీ, ఇతర రాష్ట్రాలకు ముఠా కార్యకలాపాలు విస్తరించినట్లు పోలీసులు గుర్తించి ఒక్కసారిగా మెరుపుదాడి చేసిరెండు రాష్ట్రాల నుండి ఆరుగురు చిన్నారులను రక్షించి, 17మందిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. టాస్కోర్స్ పోలీసులకి వచ్చిన సమాచారం మేరకు, చిన్న పిల్లలను అమ్ముతున్న ముఠాను పట్టుకోవడానికి ప్రత్యేక పోలీస్ బృందాన్ని సిపి ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. సదరు బృందము నిఘా పెట్టి 5 నెలల చిన్నారిని అమ్ముతుండగా హార్బర్ పార్క్ వద్ద ఉన్న జగన్నాధ స్వామి గుడి వద్ద ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణలో మరో ఏడుగురిని అరెస్టు చేశారు. ఈ మేరకు మూడో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఇలాంటి ముఠాలు ఇంకా తీరుగుతున్నయన్న సమాచారం మేరకు గాజువాకలో నివాసం ఉంటున్న ఓ నిందితునిపై పోలీస్ ప్రత్యేక బృందం నిఘా పెట్టగా అతను ఊరు విడిచి పారి పోతుండగా చాకచక్యంగా నక్కపల్లి వద్ద పట్టుకొని విచారించారు. విజయవాడకి చెందిన ఓ మహిళ, ఢిల్లీకి చెందిన వ్యక్తి కలిసి చిన్న పిల్లలను కొని శ్రీనగర్, గాజువాకలో నివాసం ఉంటున్న మరొక వ్యక్తి ద్వారా కొంత మంది ద్వారా అమ్ముతున్నట్లు వెల్లడించారు. తదుపరి సదరు వ్యక్తిపై నిఘా పెట్టగా, అమ్మకానికి సిద్దంగా ఉంచిన 15 నెలల పాపతో పాటుగా గాజువాకలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణలో కడపకు చెందిన ఇద్దరు వ్యక్తులు, ఢిల్లీకి చెందిన ఒక ఆసామి, ఇంకొక అమ్మాయి ద్వారా వైజాగ్, అనకాపల్లితో పాటు ఒడిషా, తెలంగాణా రాష్ట్రాలలో పిల్లలను విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సిటీ పోలీసులు మూడు బృందములుగా ఏర్పడి అనకాపల్లి జిల్లాలోని, మార్టూరు గ్రామం నుండి 10 నెలల బాబుని, చీమలాపల్లి చీమలపల్లి అచ్చుతాపురం , మండలం నుండి మూడేళ్ల పాపని, పెద్ద నరవ గ్రామం నుండి 20 రోజుల పాపని, ఒడిషా రాష్ట్రంలోని జైపూర్ నుండి 9 నెలల బాబుని రక్షించారు. సదరు ముఠాలు మైనరు బాలికలు, అవివాహితులు, పేదవారు నుంచి పిల్లలను అక్రమంగా సేకరించి గాని, దొంగలించి గాని, తీసుకొని వచ్చి రూ. ఐదు లక్షల నుండి ఏడు లక్షల వరకు అధిక ధరలకు విక్రయిస్తారని సిపి వెల్లడించారు. వీరు ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, విజయవాడ, ఇతర రాష్ట్రాల నుంచి పిల్లలను తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతుంటారన్నారు. ఇప్పటివరకు ఈ రెండు కేసులో 17 మందిని అరెస్ట్ చేసి, ఆరుగురు పిల్లలను రక్షించినట్టు వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నవజాత శిశు సంరక్షణ, ప్రసూతి కేంద్రముల వద్ద ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా సీసీటీవీలు ఏర్పాటు , వాటిని కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ, నియోనాటల్ కేర్ యూనిట్ (నవజాత శిశువుల సంరక్షణా కేంద్రం) లో ఉన్న తల్లులు, నవజాత శిశువులకు ఆర్ఎఫ్ ఐడి గుర్తించదగిన ట్యాగ్లు అమర్చి, సెక్యూరిటీ గార్డ్ లను నియమించాలని కలెక్టర్ ని కలిసి లేఖ అందించినట్లు సిపి తెలిపారు. నవజాత శిశు సంరక్షణ, ప్రసూతి కేంద్రముల వద్ద తగు భద్రతా చర్యలు తీసుకొను నిమిత్తం సదరు యాజమాన్యాలకు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ -2013 ప్రకారం నోటీసులు ఇవ్వనున్నట్టు తెలిపారు

## ఫుడ్ పాయిజన్తో విద్యార్థుల మృతికి కారణమైన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ ,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య, ఏఐవైఎఫ్ డిమాండ్:**

పాడేరు, ఆగస్టు, 19, ప్రభాతవార్త




కైలాస పట్నం క్రిస్టియన్ మిషనరీ కి సంబంధించిన అనాథ శరణాలయం నర్సీపట్నం స్కూల్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకుని మృతి చెందిన విద్యార్థిని కుటుంబాలకు ఒకొక్కరికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి. కూడ రాధాకృష్ణ. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చంటిబాబు. ఏ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ :నిన్న ఆదివారం రాత్రి స్కూల్ యాజమాన్యం బయట నుండి బిర్యానీ తీసుకువచ్చి రాత్రి విద్యార్థులకు పెట్టడంతో , విద్యార్థిని, విద్యార్థులకు కడుపునొప్పి వాంతులు ,విరోచనాలతో, విద్యార్థులు దొర్లి ,దొర్లి ఏడుస్తు, కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్న పట్టించుకోకుండా తమ విద్యార్థులకు ఆరోగ్యం బాగోలేదని స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పటం చాలా దుర్మార్గమని వారన్నారు. విద్యార్థులకు బాగోలేకపోతే ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలి తప్ప మీ పిల్లలకు తీసుకువెళ్లిపోవాలని తల్లిదండ్రులకు ఫోన్ చేసి యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఫుడ్ పాయిజన్ తో పరిస్థితి విషమించి నలుగురు విద్యార్థులు మరణించటం జరిగింది( చనిపోయిన విద్యార్థులు పూర్తి వివరాలు ఇంకా రాలేదు) నలుగురు విద్యార్థుల మృతి కారణమైన స్కూల్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు చేపట్టి మృతి చెందిన నలుగురు కుటుంబాన్ని ఒక్కొక్కరికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని లేనిపక్షంలో మృతుల కుటుంబాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా రాత్రి బిర్యాని తిని ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి తమ పిల్లలకు తీసుకెళ్లిపోమని చెప్పటంతో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలగడగా లేని కారణంగా నర్సీపట్నం నుండి పాడేరు జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి వైద్య సేవలు పొందుతున్న 1) సిదేరి సాయి 11సం" ఏడవ తరగతి, తండ్రి నాగేశ్వరరావు తీయగుండా గ్రామం జి మాడుగుల మండలం 2) పాంగి కవిత. ఆరవ తరగతి, తండ్రి కేశవరావు, మద్రిపాలెం జి.మాడుగుల మండలం. 3) పాంగి జస్వంత్ 6 సం" ఒకటవ తరగతి, తండ్రి కేశవరావు. మద్రిపాలెం. జి మాడుగుల మండలం. 4) పాంగి అభిషేక్ తొమ్మిదో తరగతి తండ్రి మాలన్న . గరుడ పల్లి గ్రామం, హుకుంపేట మండలం. 5) కొర్ర పవిత్ర తండ్రి చిట్టిబాబు. మూడో తరగతి, అన్నవరం గ్రామం, చింతపల్లి మండలం. 6) కిలో యశ్వంత్ తండ్రి మల్లేష్ ఒకటో తరగతి ,అన్నవరం గ్రామం, చింతపల్లి మండలం. 7) కిలో సంజయ్ తేజ తండ్రి రాంబాబు ఆరో తరగతి, గరుడ పల్లి గ్రామం, హుకుంపేట మండలం, పాంగి వంశీ తండ్రి (లేటు) ఆనందరావు నాలుగో తరగతి పామూరు గ్రామం, హు కుంపేట మండలం. వీరందరూ పాడేరు ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నారు. వీరికి సరైన వైద్యం అందించాలని కోరుతూ . అనేక ప్రైవేటు, ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మరియు కళాశాలల హాస్టల్ లో ఉడికి ఉడకని భోజనాలు పెట్టడం వలన ఫుడ్ పాయిజన్ కడుపునొప్పి వంటి అనేక ఇబ్బందులతో విద్యార్థులు గురవుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం, మరియు అధికారులు పర్యవేక్షణ లేకపోవడం దీనికి కారణం అవుతుందని, దీనికి నిదర్శనమే నర్సీపట్నం క్రిస్టియన్ మిషనరీ స్కూల్లో నలుగురు విద్యార్థులు చనిపోయారని మరి కొద్ది మంది విద్యార్థులు పరిస్థితి విషమంగా ఉందని వారన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం దృష్టిసరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## జివిఎంసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'లో 77 వినతులు

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, ఆగస్టు, 19, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 77 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం లో జివిఎంసికి సంబంధించి 77 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగినదని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 10, 3వ జోన్ కు 27, 4వ జోన్ కు 8, 5వ జోన్ కు 9, 6వ జోన్ కు 8, 7వ జోన్ కు 3, 8వ జోన్ కు 4, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 6 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగమునకు 4, రెవెన్యూ విభాగమునకు 4, ప్రజారోగ్య విభాగమునకు 3, పట్టణ ప్రణాళిక విభాగమునకు 53, ఇంజినీరింగు విభాగమునకు 10, యు సి డి విభాగానికి 3 కలిపి మొత్తంగా 77 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కమీషనరు డా.వై.శ్రీనివాసరావు, సెక్రటరీ పి.నల్లనయ్య, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ అండ్ ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు శాంసన్ రాజు, రామమోహనరావు, గోవిందరావు, క్రిష్ణారావు, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, డిపిఓ చంద్రిక, సివిఒ డా.ఎన్.కిషోర్, డిసిపి రామలింగేశ్వర రెడ్డి, ఎసిపి ఎస్. వెంకటేశ్వరరావు, ఆర్.ఎఫ్.ఒ హనుమంతురావు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కైలాసపట్నం ఫుడ్ పాయిజన్ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై కేజీహెచ్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన సీపీ

విశాఖ క్రైమ్, ఆగస్టు, 19, ప్రభాతవార్త



కైలాసపట్నం ఫుడ్ పాయిజన్ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వారిని పోలీస్ కమిషనర్ శంఖబ్రత పరామర్శించారు..అనధికారిక హస్టల్స్ లో ఉన్న బాధిత విద్యార్థులు, బయట పంక్షన్ నుండి వచ్చిన ఫుడ్ తిని అస్వస్థతకు గురైన బాధాకర విషయం విధితమే..ఈ మేరకు సోమవారం సాయంత్రం సిపి ఆసుపత్రికి చేరుకుని, కెజిహెచ్ లో చికిత్స పొందుతున్న 16 మంది బాధిత విద్యార్థులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని, చికిత్స అందిస్తున్న తీరును పరిశీలించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కోళ్ల



శృంగవరపుకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త : ఎస్.కోటలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సోమవారం సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో అందించే సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులతో జరిగిన సమావేశంలో ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని అలాగే పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే కోళ్ళ వైద్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ నీలవేణి, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, పలువురు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొత్సను కలిసిన వైసీపీ నాయకులు



చీపురుపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త : విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్సార్‌పార్టీ రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయన వైజాగ్ తన స్వగృహంలో చీపురుపల్లి వైఎస్సార్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి సోమవారం నాడు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎంపిపి ప్రతినిది ఇప్పిలి అనంతరం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, పట్టణ అధ్యక్షుడు పతివాడ రాజారావు, ఎ.ఎం.సి చైర్మన్ దన్నాన జనార్ధన, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధాకర్ శ్రీనివాస్, సర్పంచ్ రఘుమండ త్రినాధ్, చందక శ్రీనివాసరావు, పనస అప్పారావు, కోరాడ పృధ్వీ, రేవళ్ల సత్తిబాబు, ఎంపిటిసిలు గరిడ రామదాసు, కోరుకొండ దాలయ్య, ముళ్ల పైడిరాజు, ముళ్ల ఈశ్వరరావు, కొమ్ము చిరంజీవి, రౌతు పైడిరాజు, కర్రోతు రమణ, పాండ్రింకి వాసు, కర్రోతు ప్రసాద్, వెంకి, నాగ చైతన్య, వెంకి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన లేక వర్షాకాలంలో అగచాట్లు



రామభద్రపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త : మండల పరిధిలో పాతరేగ, కొత్తరేగ గ్రామాల మధ్య ఏడొంపుల గెడ్డపై వంతెన నిర్మించాలని ఆ ప్రాంతాల ప్రజలు దశా బ్దాలు కాలం నుంచి కోరుతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నికల పూర్తయిన తరువాత బ్రిడ్డి నిర్మాణానికి విస్మరిస్తున్నారని కొత్త రేగ, పాత రేగ ప్రజలు వాపోతున్నారు. దశాబ్దా కాలంలో ఉండి ఏడొంపుల గెడ్డ పొంగడంతో నిత్యం రాకపోకలు నిలిచిపోయి ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని పాతరేగ గ్రామంలో ఉన్న స్కూల్‌కు వెళ్ళడానిని విద్యార్థులు నానా హైరానా పడుతున్నారు. కొన్ని సార్లు ప్రాణానికి తెగించి గెడ్డ దాటుతున్నామని కొత్తరేగ గ్రామానికి చంఎదిన విద్యార్థుల తల్లిదండ్రులు మామిడి అప్పన్న, యాసర్ల సూర్యారావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేశామని ప్రకటించారు తప్ప అమలుకు నోచుకోలేదని కొండల్లో కురుస్తున్న వర్షాలకు ఒక్కసారి ప్రవాహం రావడంతో ఈ గ్రామ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఈ జిల్లా అధికారులు స్పందించి ఏడొంపులగెడ్డ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెన నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

## వాడ వాడలా ఘనంగా రక్షా బంధన్ వేడుకలు



నెల్లిమర్ల, ఆగస్టు 19 ప్రభాతవార్త : మండల కేంద్రం నెల్లిమర్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. అక్కా, చెల్లెళ్లతో అన్నదమ్ముల అనురాగ బంధానికి ప్రతీకగా నిర్వహించే ఈ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. తన జీవితంలో అండగా నిలిచే అన్నదమ్ముల వద్దకు అక్కాచెల్లెళ్లు సుదూరం నుంచి వచ్చి రక్షాబంధన్ కోసం రాఖీలు కట్టి అన్నదమ్ముల నుంచి ఆశీస్సులు అందుకున్నారు. వయసు తారతమ్యం లేకుండా చిన్నపిల్లలనుంచి పెద్దల వరకు ఈ వేడుకలు జరుపుకోవడం ప్రత్యేకతగా నిలిచింది. టిడిపి జిల్లా మహిళా అధ్యక్ష్యు రాలు సువ్వాడ వనజాక్షి తన సోదరుడు టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్‌కు రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు.

## అందమైన చేతిరాతలో మేటి ఈ నందిని : మంత్రి




సాలూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త : రాష్ట్ర జాతీయ స్థాయిలో అందరమైన చేతిరాతతో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ తోటి విద్యార్థులకు చేతి రాతలోని నేర్పును ఉచితంగా నిర్వహిస్తున్న కొల్లి నందిని రాష్ర మహిళ శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మిడి సంధ్యా రాణి సోమవారం ఆమె నివాసం వద్ద అభినందించారు. సాలూరు పట్టణంలోని గాడివీధి మున్సిపల్ హైస్కూల్లో తొమ్మిదోతరగతి చదువుతున్న నందిని తాను నేర్చుకు అందమైన చేతిరాత (కాలీగ్రాపీ)ను ఇంగ్లీషులో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది అలాగే గాడివీధి మున్సి పల్ హైస్కూల్లోని విద్యార్థులకు కూడా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ ఉపాధ్యాయులు మన్నన లను పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సంధ్యారాణి చిన్న వయస్సులోనే సేవా భావాన్ని అలరుచుకుని ముందుకు సాగుతున్నావంటూ నందినీని ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెస్సార్ పౌండేషన్ వితరణ



మక్కువ, ఆగస్టు 19 ప్రభాతవార్త : వెంకట బైరిపురం గ్రామానికి చెందిన పేదంటి పెళ్ళి కూతురైన మాగంటి పావని, యడ్ల గంగ్రోతిలకు ఎం.ఎస్.ఆర్.పౌండేషన్ అధ్యఓఉడు మరడ శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ మరడ వెంకటరత్నం చేతుల మీదుగా పెళ్లి కానుకగా ఇద్దరు పెళ్లి కూతుర్లకు పది వేలు రూపాయలు చీర, జాకెట్టు, గాజులు, పసుపు,కుంకుమ వితరణగా ఇచ్చారు పెళ్లికూతర్లను ఆశీర్వదించారు. ఎమ్మెస్సార్ పౌండేషన్ ఉదారత పట్ల పెండ్డి కూతురు తల్లిదండ్రులు పెండ్లి కూతుర్లు హర్షం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి గాలికుంటు బ్రుసెల్లోసిస్ నివారణ టీకాలు




లక్కవరపుకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మంగళవారం నుంచి గాలికుంటువ్యాధి, బ్రుసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎల్.కోట వెటర్నరీ డాక్టర్ కె. గాయత్రి తెలిపారు. ఈ వ్యాధి నివారణ టీకాలు 2024 ఆగస్టు 20 తేదీ నుంచి 2024 సెప్టెంబర్ 18 వరకు మండలంలో అనిన గ్రామాలలో గల సచివాలయాలు పరిధిఓ వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ టీకాలు ఆవులు, గేదెలకు ఉచితంగా వేస్తామని నాలుగు నెలలు వయసుస దాటిన ప్రతి ఆడ, మగ పశువులకు టీకాలు వేయించాల్సిందిగా ఆమె పాడి రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా గోడపత్రికను విడుదల చేశారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రేణుకా కల్యాణికి స్వర్ణ పతకం



గరివిడి, ఆగస్టు 19 ప్రభాతవార్త : శ్రీరాంనగర్ ఎస్‌డిఎస్ స్వయం ప్రతిపతి కళాశాలకు చెందిన సాకేటి రేణుకా కల్యాణి 84 కేజీల విభాగం వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పతకం సాధించి కళాశాల కీర్తిని నిలబెట్టింది. విశాఖపట్నం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 18న విశాఖఫట్నంలో నిర్వహించిన పోటీల్లో రేణుకా కల్యాణి పవర్ లిఫ్టింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు బెంచ్ ప్రెస్‌లో 255 కిలోల మొత్తం బరువును ఎత్తి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. రాయల్ జిమ్ కోచ్ ప్రసాద్ వద్ద పొందిన శిక్షణతో సాకేటి పతకాన్ని అందుకోవడం పట్ల పలువురు రేణుకా కల్యాణిని అబినందించారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు విద్యార్థిని ప్రశంసలతో ముంచెత్తారు.

## రాళ్లు తేలిన రహదారితో అవస్థలు



చీపురుపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త : మండలంలోని ఇటకర్లపల్లి, గొల్లల ములగాం గ్రామాలకు అనుసంధానంగా నిర్మించిన రహదారి సుమారు నాలుగు కిలోమీటర్ల పరిధిలో రాళ్ళు తేలిపోవడంతో ఆ రహదారి గుండా నిత్యం ప్రయాణించే ఇటకర్లపల్లి, గొల్లలములగాం పి.ఎస్.లక్ష్మీపురం తదితర్గ రామాల ప్రజలు వాహనచోదకులు నిత్యం నరకాన్ని చవిచూస్తున్నారు. ప్రధానంగా చీపురుపల్లి నుంచి రెడ్డిపేట రేగిరిపేట, శివరాం మీదుగా పి.ఎస్.లోఈ్మపురం జంక్షన్ నుంచి ఇటుకలపల్లి పోవుటకు అనుసంధాన రహదారిని అదికారులు నిర్లక్ష్యం చేయడంతో ఆ రహదారిలో ప్రయాణం నిత్యం నరకంగా మారింది. గత పాలకులు దృష్టికి పలుమార్లు ఆ గ్రామాల ప్రజలు రహదారి సమస్యను తీసుకెళ్ళినప్పటికీ ఏ ఒక్కరు స్పందించకపోవడంతో ప్రస్తుతం రాళ్లు తేలిన రహదారి నుంచే ప్రయాణాలు జరుపుతున్నారు. రైతులు పండించిన పంటలను సైతం చీపురుపల్లికి తరలించడానికి ఈ అనుసంధానం రహదారి షార్ట్ కట్ కావడంతో ఎక్కువ మందిర ఐతులు ఈ రహదారిని ఉపయోగించుకుంటున్నారు. అంతేకాకుండా చీపురుపల్లి పట్టణం నుంచి పలువురు ఉద్యోగుల సైతం ఈ రహదారినే ఉపయోగించుకుంటూ నిత్యం రాపపోకలు సాగిస్తుంటారు. గతుకులపాటు రాళ్లు తేలిన రహదారి గుండా ప్రయానంతోనే ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా కొలువుదీరిన పాలకులైన ఇటకర్లపల్లి రహదారిపై దృష్టి సారించి రహదారి అభివృద్ధికి సహకరించగలరంటూ పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్ బంద్‌ను జయప్రదం చేయండి : సోరుసాంబయ్య



సాలూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా మాల మహానాడు జాతీయ నాయకులు పిలుపు మేరకు ఈ నెల 21న జరగబోయే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య తెలిపారు. సోమవారం ఉదయం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న మాలలు అందరూ రోడ్డు మీదకు వచ్చి మన ఐక్యతను చాటి చెప్పాలన్నారు. అలాగే సుప్రీం కోర్టు తీర్పు మీద నిరసన తెలియజేసి కేంద్ర ప్రభుత్వం ప్రదాని మోడీకి ఎస్సీవర్గీకరణ వ్యతిరేక తీరుపను పున: పరిశీలించే విధంగా చాటి చెప్పాలని కోరారు.

## అంబేద్కర్ విద్యాజ్యోతి పధకం ద్వారా పారితోషికాలు



చీపురుపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విద్యాజ్యోతి పథకం ద్వారా చీపురుప్లి బాలికల ఉన్నత పాఠశాలలో మెరిట్ ద్వారా ఎంపిక చేసిన ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు స్థానిక కెనరాబ్యాంకు వారి ఆర్థిక సహాయంతో సోమవారం మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ పథకం ద్వారా పాఠశాలలో ఆరు నుంచి పదోతరగతి వరకు చదువుకుంటున్న ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి 6,7 తరగతిలకు మూడు వేల రూపాయలు 8,9,10 తరగతి చదువు తున్న విద్యార్థులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేసినట్లు కెనరాబ్యాంకు మేనేజర్ వెంకట్‌కుమార్ ఎలిపారు. ఆగస్టు 15వ తేదీ పురస్కరించుకుని తమ బ్యాంకు ద్వారా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాయంకు అసిస్టెంట్ మేనేజర్ పి.పల్లవి, క్యాషియర్ చందు, పాఠశాల హెచ్.ఎం బేగం, యుటిఎఫ్ అధ్యక్షుడు బలరాం, హిందీ ఉపాధ్యాయుడు నారాయణరావు, పాఠశాల సిబ్బంది బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2025 ఓటరు లిస్టు తయారీకి సిద్ధంకండి : తహశీల్దార్



లక్కవరపుకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం 2025 సంవత్సరానికి సంబందించి ఓటరు లిస్టు తయారీకై ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటరు నమోదుకు శ్రీకారం చుట్టాలని ఎల్.కోట తహశీల్దార్ ప్రసాదరావు అన్నారు. సోమవారం బిఎల్‌ఒలతో జరిగిన అవగాహన సదస్సులో ఈ ఏడాది ఆగస్టు 20వ తేదీ నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు నిర్వహించే ఇంటిటి సర్వేపై అవగాహన కల్పించారు. కొత్త ఓటరు లిస్టు ప్రతి ఏడాది ఎన్నికల సంగం విడుదల చేస్తుందని కాబట్టి 25 జనవరి 6న విడుదల చేసిన ఓటరు లిస్టుకి సంబందించి ఎలా సిద్ధం కావాలో వివరించారు. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు మరణించిన టరుల తొలగింపు అడ్రస్ మార్పు కొత్త ఓటరు నమోదు ఎలా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డి.టి. రాజేశ్వరరావు, అన్ని గ్రామాల బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## బొంతలకోటికి అబ్దుల్ కలాం జాతీయ అవార్డు



గజపతినగరం,ఆగస్టు 19 ప్రభాతవార్త : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,ఐక్యరాజ్యసమితి అవార్డు గ్రహీత, జి.టి.పేట సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ బొంతల కోటి శంకరరావు అరుదైన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ అవార్డు అందుకున్నారు. అంతర్జాతీయ గ్లోబెల్ పీస్ విశ్వవిద్యాలయం , డాక్టర్ చిన్నారావు చారిటబుల్ ట్రస్టు నిర్వహణలో విశాఖపట్నం సెంట్రల్ లైబ్రరీలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విశాఖపట్నం నగర జోనల్ కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, సినీ రచయిత , నటుడు రవితేజ, కెజిహెచ్ రిటైర్డు సూపరింటెండెంట్ జి.అర్జున, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ చేతుల మీదుగా ఈ అవార్డును మాస్టారు అందుకున్నారు. విద్యా, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా రంగం, పర్యావరణ ఐదు రంగాల్లో గత 25 సంవత్సరాలుగా చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. డాక్టర్ బొంతలకోటికి అందుకున్న 310ఎ అవార్డు కావడం విశేషం. ఈయన కళారూపాలయతో బోదన చేసి ముగ్గురు రాష్ట్రపతుల చేతుల మీదుగా గతంలో అవార్డులను అందుకరన్నారు ప్రభుత్వ పాఠ్య పుస్తక రచయితగా, వివిధ సామాజిక చైతన్య గేయాల రచయితగా, సంగీత, సాహిత్య కళాకారులుగా వేల మంది విద్యార్డులను తీర్చిదిద్దారు. జాతీయ అవార్డును అందుకున్న బొంతలకోటిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాస రామారావు, చైతన్య భారతి సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, డిప్యూటీ డిఇఓ కె.మోహనరావు, జిల్లా అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ తనకు అబ్దుల్ కలాం అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు.

## ఎమ్మెల్సీ బొత్సకు శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేతలు



శృంగవరపుకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త : ఎస్.కోట -విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్సీగా బొత్స సత్య నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సోమవారం విశాఖలోని బొత్సకు ఎస్.కోట మండలం బొడ్డవరకు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు టి.సాంబరాజు, డి.సన్యాసిదేముడు, ఆల్తి బాబురావు, డి.శంకర్, పి.రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కతా ఘటనపై కూటమి నేతలు నిరసన



విజయనగరం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి : కోల్‌కతాలో వైద్య విద్యార్థినిపై జరిగిన దారుణ సంఘటనకు కూటమి నేతలు నిరసన తెలియచేశారు. ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోట జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ మూడు లాంతర్ల జంక్షన్ మీదుగా గంట స్తంభం వరకూ కొనసాగింది. ఈ సందర్భంగా విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ ఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించకూడదని అన్నారు. జనసేన, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## క్రీడలకు, శ్రీకాకుళం జిల్లాకి ప్రత్యేక అనుబంధం..!

### - కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



విజయనగరం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి : క్రీడలకు, శ్రీకాకుళం జిల్లాకి ప్రత్యేక అనుబంధం ఉందని కేంద్ర మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. 11వ అంతర్ జిల్లా జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో విజేతలైన వారికి అభినందనలు తెలిపారు. జిల్లాలో అన్ని క్రీడల్లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించాలని సూచించారు. 2028లో రాష్ట్రంలో జాతీయ స్థాయి క్రీడలు జరుగుతాయన్నారు. క్రీడాకారులకు రైల్వే శాఖ ఇచ్చిన 75 శాతం రాయితీ పునరుద్ధరణకు కృషి చేస్తానన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైవిద్య భరితంగా విజయనగరం ఉత్సవాలు..!



విజయనగరం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి : ఈ ఏడాది అక్టోబరులో విజయనగరం ఉత్సవాలను వైవిద్య భరితంగా రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అక్టోబరు 12న విజయ దశమి, 15న శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం జరుగుతున్నందున ఆనెల 13,14వ తేదీల్లో మాత్రమే విజయనగరం ఉత్సవాల నిర్వహణకు అవకాశం ఉందని విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. విజయనగరం ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రాథమిక స్థాయిలో ఒక అవగాహన కోసం ఎమ్మెల్యే అదితి, కలెక్టర్ అంబేద్కర్ సోమవారం సాయంత్రం అధికారులతో ఇష్టాగోష్టిగా సమావేశమై చర్చించారు. విజయనగరం చరిత్రను తెలిపేలా కార్యక్రమాల రూపకల్పనతో పాటు హెలీకాప్టర్ ద్వారా నగర వీక్షణం, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు రూపకల్పన చేయాలని సూచించారు.

## జన హితమే జనసేన లక్ష్యం..!



విజయనగరం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి : జన హితమే జనసేన లక్ష్యమని జనసేన నాయకుడు గురాన అయ్యలు అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్ నగర్‌లోని జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. డివిజన్‌లో సమస్యలేమైనా ఉంటే పార్టీ నాయకుల దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలన్నీ అందేలా చూస్తామన్నారు. పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలి



శృంగవరపుకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త : ఎస్‌కోట రోడ్డు నిర్మాణంలో భూములు, ఇల్లులు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని జిల్లా సమితి ప్రదాన కార్యదర్శి దేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ పెందుర్తి, నుంచి కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట, ఎస్.కోట మండాల్లో కొన్ని గ్రామా మీదుగా బొడ్డవర వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయని అయితే ఆయా ప్రాంతాఉ మీదుగా రోడ్డు నిర్మాణం చేపడితే పెద్ద మొత్తంలో రైతులు భూములు కోల్పోతారని అలాగే ఇల్లు కూడా కోల్పోతారన్నారు. పెందుర్తి నుంచి కొత్తవలస, ఎస్.కోట వరకు ప్రస్తుతం ఉన్న ప్రదాన రహదారిని వంద అడుగులు విస్తరణ చేపడితే రైతు భూముకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అలా కాదని గ్రామా మీద నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడితే 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని అలాగే చేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం తహశీల్దార్ ఎం.అరుణకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షుడు కండిపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు.

## జన్మాష్టమి వేడుకలకు కొండపల్లికి ఆహ్వానం



విజయనగరం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి : ఈనెల 26వ తేదీ విజయ నగరంలోని గురజాడ కళాభారతి ప్రాంగణంలో జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరు కావాల్సిందిగా త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక- విజయనగరం కమిటీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఆహ్వానించింది. ఈమేరకు కమిటీ సభ్యులు సోమవారం మంత్రి కొండపల్లిని కలిసి ఆహ్వాన పత్రికలను అందచేశారు. దీనిపై మంత్రి కొండపల్లి సానుకూలంగా స్పందిస్తూ వేడుకలకు హాజరవు తానని కమిటీ సభ్యులకు తెలిపారు. కమిటీ అధ్యక్షుడు శంకరరావు, సభ్యులు సీవీఎస్ నాయుడు, ప్రసాద్, ఆదినారాయణ, శ్రీను, సూరిబాబు, ఉపేంద్ర, అప్పల నాయుడు, జగన్నాథం తదితరులు మంత్రి కొండపల్లిని కలిసిన వారిలో ఉన్నారు.

## సమస్యలపై కలెక్టర్‌కు టీడీపీ నాయకుల వినతి..!



విజయగరం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి : విజయనగరం నియోజకవర్గ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహంలో తిష్ట వేసిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ నేతలు కలెక్టర్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందచేశారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవియెన్స్‌లో హాస్టల్‌లోని ఆ యా సమస్యలను టీడీపీ నేతలు కలెక్టర్‌కు వివరించారు. ఆ యా సమస్యలను పరిష్కరించాలని కోరారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, గంటా పోలినాయుడు, ఆల్తి బంగారుబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోల్‌కత్తా నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి




ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త : కోల్‌కత్తా వైద్యురాలిని అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను బహిరంగంగా ఉరి తీయాలని స్థానికులు డిమాండ్ చేశారు. బస్టాండ్‌లోని ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద నలుపు రిబ్బన్‌లతో నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం మానవహారం చేశారు. దాసన్నపేట జంక్షన్ నుంచి రథంవీధి, హాస్పిటల్ రోడ్డు మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, బిజెపి కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి, మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, ఆశి లీలారాణి, బుగత జగన్, రెయ్యి జాని, ధనుష్ రంగా, నీలాపు వెంకట్ రెడ్డి, జన్నెల సంతోష్‌కుమార్ యాదవ్, సంతోష్ రథో, పూనా సంతోష్, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, మధుకుమార్, కామేశ్వరరావు, నారాయణబెహరా, గేదెల శేఖర్, సింహాద్రి ప్రసాద్ ఆచారి, దట్టి శ్రీను, రెయ్యి జాని, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధనలో ఎస్‌జీటీలు కీలకం : డిఇఓ పగడాలమ్మ



వీరఘట్టం, ఆగస్టు 19 ప్రభాతవార్త : విద్యాబోధనలో ఎస్జీటీలు కీలకమని పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ ఉప్యాయులకు తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పిల్లలకు చదివించడం, రాయించడం, చతుర్విభ వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లెసన్ ప్లాన్ డైరీ సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుట మధ్యాహ్న భోజన సదుపాయం, మరుగదొడ్లు నిర్వహణ వంటిపై పర్యవేక్షణ చేయాలన్నారు. టిఎల్ఎం ఉపయోగించి పాఠ్యాంశాన్ని బోధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక బాధ్యత వహించాలన్నారు. మీ అనుభవాన్ని పిల్లలతో షేర్ చేసుకోవాలన్నారు. బడితోట వంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. విద్య వ్యవస్థ అభివృద్ధిలో వీరఘట్టం మండలం ముందుందని అదే కొనసాగించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.సోంబోర, ఎస్.సుధీర్, ఎం.ఫైడిరాజు, కె.విజయ్ కుమార్, పీడీ ఎస్.ఉమామహేశ్వరరావు, ఎస్‌జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎంజీఆర్



కొత్తూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త : పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం సిరుసువాడ గ్రామానికి చెందిన కొవ్వాడ శ్రీరాములు, సరస్వతి దంపతులు సిరుసువాడలో జరిపిన తమ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఇటీవల పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావుకు ఆహ్వానం పలకగా కొవ్వాడ శ్రీరాములు, సరస్వతి దంపతుల ఆహ్వానం మేరకు సోమవారం ఎమ్మెల్యే ఎంజీఆర్ మండల తెలుగుదేశం నేతలతో కలిసి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కొవ్వాడ శ్రీరాములు, సరస్వతి దంపతులను ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో కలకాలం నూతన గృహంలో చల్లాగా ఉండాలని కోరుతూ కొవ్వాడ శ్రీరాములు కుటుంబ సభ్యులను ఎంజీఆర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తెలుగుదేశం నేతలు మాతల గాంధీ, లోతుగెడ్డ తాతబాబు, అగతముడి అరుణ్‌కుమార్, తొంపల తిరుపతిరావులతో పాటు పలువురు దేశం కార్యకర్తలు ఉన్నారు.

## నేడు జరిగే రక్తదాన శిబిరానికి తరలి రండి




వీరఘట్టం, ఆగస్టు 19 ప్రభాతవార్త : డివిజన్ కేంద్రం పాలకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న రక్తదాన శిబిరానికి దాతలు ముందుకు వచ్చి విజయవంతం చేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్.లక్ష్మంనాయుడు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు, విద్యార్థులకు రక్తదాన శిబిరంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని దానాల కంటే రక్తదానం మహా దానమని, తలసేమియా, సిప్లిసిస్ ఏనీమియా మరియు అత్యవసర పరిస్థితుల్లో మనం ఇచ్చే రక్తం వాళ్లకి ఉపయోగపడుతుందంటే మనం ఎంతో గొప్పగా, గర్వంగా ఉండవచ్చు అన్నారు. రక్తం ఇవ్వడానికి ఉత్సాహవంతులైన యువకులు, మన ఉద్యోగ పరిధిలో మన పరిసర ప్రాంతాల్లో ఉన్న వారంతా ఉత్సాహంగా ఈ శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. ఇది ఏ ఒక్కరి కార్యక్రమమో కాదని మన అందరిదని ప్రజల హితవు కోరిందని ఆయన గుర్తు చేస్తూ ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వారి కోసం వీరఘట్టం తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. అలాగే శిబిరం వద్ద భోజన ఏర్పాట్లు కూడా దాతలకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లిల్లీ పుష్పలాదం, వీఆర్వో జి.రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అపాస్ సార్వత్రిక విద్యపై ఒకరోజు అవగాహన కార్యక్రమం

కంచిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త : కంచిలి మండల పరిషత్ విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓల అధ్యక్షతన అపాస్ సార్వత్రిక విద్య ఒక రోజు అవగాహన కార్య క్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం వివిధ సచివాలయాలు, సంక్షేమ విద్యా సహాయకులు మరియు వెలుగు సిఎఫ్‌లకు మరియు సీసీలకు ఉదయం 10 గంటల నుంచి జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఎటువంటి విద్య లేకుండా 14 సంవత్సరాలు నిండిన వారికి అపాస్ ద్వారా ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ పరీక్షలు నిర్వహించి ధృవపత్రాలు మంజూరు చేస్తుంది. ఈ నెల 27లోపు పరీక్షకు ధరఖాస్తు నేరుగా ఆన్‌లైన్ ద్వారా లేదా ఇచ్ఛాపురం జెడ్పీహెచ్ పాఠశాల కార్యాలయం నందు గాని ధరఖాస్తు చేసుకోవచ్చని ఎంఈఓ శివరాం ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు సీఎఫ్‌లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### నిరుపేద పెళ్లికి రూ.లక్ష అందజేసిన

## జనసేన నాయకులు రవికుమార్ భవాని



పాతపట్నం, ఆగస్టు 19 ప్రభాతవార్త : హిరమండలంలోని ఒక నిరుపేద ఇంటిలో పెళ్లికి పాతపట్నం నియోజకవర్గం జనసేన నాయకులు కొరికాన రవికుమార్ భవాని దంపతులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే మించుల నారాయణమ్మ అనే మహిళ బ్రాహ్మణవీధిలో నివాసం ఉంటున్నారు. భర్త చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో కటిక పేదరికం అనుభవిస్తున్నారు. ఎలాగోలా పెద్దామ్మాయి పెళ్లి చేశారు. రెండో అమ్మాయి పెళ్లి కొన్ని రోజుల క్రితం నిశ్చయించారు. అయితే తన ఆర్థిక పరిస్థితి గురించి తెలిసిన ఇరుగు పొరుగు వారు సాయం చేస్తామని ముందుకు వచ్చారు. అదే వీధిలో నివాసం ఉంటున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త నారాయణ రావు ద్వారా జనసేన నాయకులు భవానీకి విషయం తెలియజేశారు. వెంటనే జనసేన కార్యకర్తలను పిలిపించి పూర్తి సమాచారాన్ని సేకరించి తర్వాతి రోజున తన తల్లిదండ్రులు మరియు జనసేన నాయకులు చేతుల మీదుగా లక్ష రూపాయలు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు క్రాంతికుమార్, మామిడి రామకృష్ణ, వికాస్, హరీష్, జీవన్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు నారాయణరావు, ఢిల్లేశ్వరరావు, బ్రాహ్మణవీధి ప్రజలు, రవికుమార్, విశ్వనాధం, కె.సంజీవరావు, బి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నలంద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా రాఖీ ఉత్సవం



మెళియాపుట్టి, ఆగస్టు 19 ప్రభాతవార్త : రాఖీ పర్వదినం సందర్భంగా స్థానిక నలంద పబ్లిక్ స్కూల్‌లో జరిగిన రాఖీ ఉత్సవంలో బాలబాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొని అన్నా చెల్లెలు అక్క తమ్ముడు అనుబంధం గురించి పాఠశాల ప్రిన్సిపాల్ జెజెఎస్ ప్రతాప్ వివరించగా మిగిలిన ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బైక్ చోరీలు చేసే నిందితులు అరెస్టు



ఆముదాలవలస, ఆగస్టు 19 ప్రభాతవార్త : బైక్‌లు చోరీలకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ దివాకర్‌యాదవ్ తెలిపారు. ఆముదాలవలస పోలీస్‌స్టేషన్‌లో బైక్‌చోరీలకు పాల్పడుతున్న నిందితులతో మీడియాకు సోమవారం వివరాలు వెల్లడించారు. ఆముదాల వలస పట్టణానికి సమీపంలో పార్వతీశంపేట జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు మూడు బైక్‌లతో నలుగురు వ్యక్తులను విచారించగా ఎటువంటి రికార్డులు లేకుండా అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులు లోతుగా విచారించగా ఈ మూడు బైక్‌లు తామే దొంగిలించినట్లు ఒడిశాలో విక్రయిం చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. మరో ఆరు బైక్‌లను చోరీ చేసినట్లుగా ఈ నలుగురు వ్యక్తులు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇందులో ఇద్దరు వ్యక్తులు మైనర్లు కాగా, మరో వద్దరు వ్యక్తులు శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన వారుగా గుర్తించారు. నిందితుల నుంచి మొత్తం వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. విద్యార్థులు చదువుకున్నప్పుడు ఇంటికి బైక్‌పై వస్తుంటే తల్లిదండ్రులు ప్రశ్నించాలని, లేకుంటే ఇలాంటి చోరీలకు పాల్పడతారని తెలిపారు. ఇంటికి బైక్‌పై వస్తే తల్లిదండ్రులు సూటిగా ప్రశ్నిస్తే ఇలాంటి నేరాలను అరికట్టవచ్చునని సూచించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై కె.వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈకే పేట రోడ్డులో భారీ వాహనాల రాకపోకలు నిషేదం



ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త : పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో వీకే పేట రోడ్డులోకి భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించినట్లు టౌన్ ఎస్సై సత్యనారాయణ చెప్పారు. నిర్ణీత సమయంలోనే రవాణా సాగించాలి తప్పా ఇతర వేళల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు అపరాధ రుసుం విధించారు. అలాగే కాశీబుగ్గ డిఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద రూరల్ ఎస్సై ఎన్.లక్ష్మణరావు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. 22 వాహనాలకు అపరాధ రుసుం విధించారు.

## తల్లి కోరిక తీర్చిన కొడుకు



రాజాం, ఆగస్టు 19 ప్రభాతవార్త : రాజాం పట్టణంలో హరిజనవీధికి చెందిన అలికాన అఖిల్‌కుమార్ ఎస్.ఎస్.సి కంబైన్డ్ జీడి ఉద్యోగానికి ఎంపికవ్వడంతో తల్లి విజయమ్మ ఆనందం వ్యక్తం చేశారు. చిన్నతనంలో తండ్రిని పోగొట్టుకుని తల్లి అడుగు జాడల్లో నడుస్తూ నిశ్చయ కృషితో కష్టపడి తల్లి కోరికను నిలబెట్టాడు. ఈ విధంగా ఎంపిక కాబడినందుకు స్థానిక హరిజనవాడవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## మండల మహిళా సమాఖ్యలో రాఖీ పండగ



ఆముదాలవలస, ఆగస్టు 19 ప్రభాతవార్త : మండల మహిళా సమాఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు రక్షా బంధన్ సందర్భంగా రాఖీలు కట్టి సందడి చేశారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి స్వయంగా ఏపీఎం కూర్మారావుకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. శ్రావణమాసం మూడవ సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా సృష్టిలో ఎన్నో బంధాలు ఉన్నా రక్తం పంచుకు పుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అపురూపమైన బంధమే ఈ రాక్షాబంధన్ అని కుటుంబంలో అలకలు, బుజ్జగింపులు, ఊరడింపులు జరుగుతూ ఎన్నాళ్లయినా, ఎన్నేళ్లయినా చెరగని బంధమే అన్నాచెల్లెళ్ల బంధం అని ఏపీఎం పైడి కూర్మారావు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్‌తో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రహదారి మార్గాల్లో ప్రయాణం ప్రాణ సంకటం

### - ప్రధాన రహదారి మార్గాల గొయ్యిలతో ప్రయాణీకులకు ఇక్కట్లు

### ప్రమాదాలకు నిలయంగా మారిన మహసింగి, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్లు



కొత్తూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త : ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలోని మహసింగి, కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన రహదారి మార్గాల్లో నీరు చేరి రహదారి మార్గాలన్నీ పాడై గోతుల మయంగా మారి ప్రయాణ సమయాల్లో ప్రయాణీకులు, విద్యార్థులు నరకాన్ని చూస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరుకు కూతవేట దూరంలో ఉన్న మహసింగి గ్రామం వద్ద పాలకొండ-కొత్తూరు ప్రధాన రహదారి మార్గం మధ్యలో పెద్దగొయ్యి ఏర్పడిన సంగతి పాఠకులకు విధితమే. అలాగే బత్తిలి-అలికాం ప్రధాన మార్గంలోని పాత ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద ఏర్పడిన గోతులు గురించి అందరికీ తెల్సిందే. నిత్యం రద్దీగా ఉండే ఈ రెండు ప్రధాన మార్గాల్లో ఏర్పడిన లోతైన గోతుల్లో రోజువారి పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణీకులు, కుటుంబాలతో బైక్‌లపై నుంచి పడి ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలైనా పట్టించుకునే నాధుడే కరువయ్యారని గ్రామస్తులతో సహా ప్రధాన రమదారి మార్గం గుండా ప్రయాణిస్తున్న ప్రయాణీకులు సోమవారం తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రమాదాలకు నిలయంగా రెండు రోడ్లు తయారయ్యాయని ప్రయాణీకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రోజువారీ వేలాది వాహనాల్లో ఇవే మార్గాల గుండా పలువురు మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ప్రయాణం చేస్తున్న సమయంలో రోడ్డు దుస్థితి ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తున్నప్పటికీ సమస్య గురించి పట్టించుకునే నాథులు లేకపోవడం అత్యంత దురదృష్టకరమని పలువురు వాపోతున్నారు. ఇంత జరిగినా ్రభుత్వ అధికారులకు గానీ, ప్రజాప్రతినిధులకు గానీ చీమ కుట్టినట్లు లేకపోవడం ప్రయాణీకులు చేసుకున్న పాపంగా పలువరు వెల్లడిస్తున్నారు. ఈ రెండు రహదారి మార్గాలు ప్రయాణీకుల పాలిట ప్రాణసంకటంగా మారాయని ప్రయాణీకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల తీరుపై అటు ప్రయాణీకుల నుంచి విద్యార్థుల నుంచి ప్రజా సంఘాల నుంచి పెద్దఎత్తున బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రయాణీకుల ప్రాణాలంటే అంత చులకన భావమెందుకోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మహసింగి, కొత్తూరు పాత ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి శాశ్వత పరిష్కార మార్గాలు చూపించాలని ప్రయాణీకులు, విద్యార్థులు, ప్రజా సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి.

## వ్యక్తిపై కత్తితో దాడి



రాజాం, ఆగస్టు 19 ప్రభాతవార్త : రాజాం పట్టణంలో వివాహేతర సంబంధాలు ఒక్కసారి భొగ్గుమన్నాయి. ఆదివారం రాత్రి స్థానిక బొబ్బిలి జంక్షన్ వద్ద రాత్రి మల్లికార్జున కాలనీకి చెందిన పాడాల శేఖర్ అనే వ్యక్తిపై స్థానిక యాదవవీధికి చెందిన నాగళ్ల గణేష్ అనే వ్యక్తి దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి గాయపడిన శేఖర్‌ను స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్పించడంతో గాయపర్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రవికిరణ్ తెలిపారు.

## పెద్ద మనసు చాటుకున్న శ్రీ విజ్ఞాన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు



కంచిలి, ఆగస్టు 19 ప్రభాతవార్త : కర్తలి గ్రామానికి చెందిన పైల తాతయ్య మరియు ధనలక్ష్మిల కుమారుడు రిషికేశవ్ (3) గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో బాధ పడుతున్నాడని తెలుసుకున్న విజ్ఞాన్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఆ అబ్బాయికి రూ.20 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# శ్రీకాకుళం వార్త



## క్రీడలకు పెద్దపీట వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు




శ్రీకాకుళం,ఆగస్టు 19 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తున్నాయని, క్రీడాభివృద్ధే లక్ష్యంగా సన్నాహాలు ప్రారంభించామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. నగరంలోని స్థానిక కోడిరామ్మూర్తి స్టేడియంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాన్ని పౌర విమానయనా శాఖ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గుజరాత్‌లో రాజకీయ స్థాయి క్రీడాకారులు నిర్వహించారని, 2028లో ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ గేమ్స్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబునాయుడు సన్నాహాలు చేస్తున్నారన్నారు. దీని కోసం జిల్లాలో క్రీడా అకాడమీలు ప్రారంభించి రాష్ట్రాన్ని క్రీడాహబ్‌గా మార్చాలన్నదే చంద్రబాబునాయుడు విజన్ అని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు పొందిన తరువాతే ఆయా క్రీడాకారులకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి పోటీల్లో బాలురు, బాలికల విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, టీడీపీ డివిజన్ ఇన్‌ఛార్జిలు, నాయకులు, స్టాఫ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కలిదిండి నరసింహరాజు, సూర శ్రీనివాసరావు, డిఎస్‌డిఓ శ్రీధర్, ఎం.వి.రమణ, హనుమంతు, సాయిరాం హరిధర్, సుందరరావు, విజయకుమారి, గరుగుబిల్లి రాజు, ఎం.సాంబమూర్తి, పొన్నాడ రవి, కోచ్‌లు క్రీడల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు



కొత్తూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త : కొత్తూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు అమ్మకాలు జరిపినట్లు ఎపిసిఎన్ఎఫ్ ప్రొజెక్ట్ సిబ్బంది, డివిజనల్ స్థాయి మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు ఈ వారం ఆగాకర 10 కేజీలు, తప్ప చిక్కుడు 5 కేజీలు, కొండ దొండకాయలు 5 కేజీలు, నిమ్మకాయలు 5 కేజీలు, తోటకూర 5 కట్టలు, గోంగూర 10 కట్టలు, బెండకాయలు 10 కేజీలు, బీరకాయలు 5 కేజీలు అమ్మకాలు జరిపినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసిన వినియోగదారులు రానున్న వారం ఆగాకర, ఆర్గానిక్ బెల్లం కావాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ స్థాయి మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ,యూనట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, ముఖలింగం, వెలుగు సీసీలు గోవిందరావు, ప్రమీల తదితరులు హాజరయ్యారు.

## పంచాయతీ కార్యదర్శులు, ఎంజీఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది సమావేశం



సంతకవిటి, ఆగస్టు 19 ప్రభాతవార్త : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందితో ఈ నెల 23వ తేదీన నిర్వహించు 34 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలకు సంబంధించి ఎస్.రఘునాధాచారి ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సూచనలు జారీ చేయడమైనది. గ్రామసభ కొరకు ప్రచారం చేయాలని, దండోరా ద్వారా గ్రామాల్లో తెలియజేయవల్సిందిగా కోరారు. ఉపాధిహామీ పథకంలో వ్యవసాయ అనుబంధ పనుల జాబితా 46 పనుల గురించి తెలియజేయడమైంది. 2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన పనులను గుర్తించి ఆ రోజు గ్రామసభలో ఆమోదించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్.పుష్పాంజలి ఈఓపీఆర్ అండ్ ఆర్‌డి, హరనాథ్ ఏపీఓ ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, సీతారాం వెలుగు ఏపీఎం పాల్గొన్నారు.

## శ్రీరాధా వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రావణ పౌర్ణమి పూజలు



సంతబొమ్మాళి, ఆగస్టు 19 ప్రభాతవార్త : శ్రావణ పౌర్ణమి సందర్భంగా మండలంలోని శ్రీరాధా వేణుగోపాల ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. విఘ్నేశ్వర పూజ, కలశ స్థాపన, అష్టోత్తర శతనామావళి పూజలు, ఆలయ అర్చకులు, గణపతి స్వామి వైభవంగా జరిపించారు. అనంతరం జరిగే సత్సంగంలో న్మదానంద బ్రహ్మచారి 19000 కిలోమీటర్లు 19 రాష్ట్రాలు 40 శక్తి పీఠాలు దర్శనం చేసి జగత్కళ్యాణం కొరకు పాదచారి అయిన సాధు పుంగవులు సత్సంగం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సంతబొమ్మాళి శాఖ అధ్యక్షులు బాడాన రాజశేఖర్ మరియు సభ్యులు రట్టి పెరుమాళ్, ఎస్.ఆదినారాయణ, పి.మల్లేష్, ఎస్.చిన్నారావు, టి.అప్పయ్య, కె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదారం, హరినామ సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి.

## ఘనంగా వికసన జయంతి



ఇచ్ఛాపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త : వైకాన ఆగమ శాస్త్ర మూలపురుషుడు వికనస నారాయణ జయంతి వేడుకలు జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో మరియు కోదండ రామస్వామి ఆలయంలో నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా సుప్రభాతసేవ, అభిషేకాలు నిర్వహించారు. విష్ణు సహస్రపారాయణం చేపట్టారు. పద్మకుమార్ ఆచార్యులు, రామ కృష్ణాచార్యులు, చాయ సుప్రజాచార్యులు అభిషేక ఘట్టాలు, రక్షా బంధనాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

రాజాం, ఆగస్టు 19 ప్రభాత వార్త : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం రాజాం ప్రెస్ క్లబ్ ఆవరణలో ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త డాగ్యురే చిత్ర పటానికి సీనియర్ ఫోటో వీడియో గ్రాఫర్స్ భీంపల్లి తిరుపతి రావు, కృష్ణమూర్తి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం సామాజిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకుడు, రాజాం సంఘం ఫౌండర్ సుంకరపల్లి సతీష్ మాట్లాడుతూ గత తరాన్ని నేటి తరానికి భవిష్యత్ తరానికి అందించడంలో ఫోటోగ్రాఫర్ పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఫోటోగ్రఫీలో ఎన్నో మార్పులు వచ్చాయని నూతన టెక్నాలజీని అందుపుచ్చుకోవాలని ఆయన అన్నారు.

20-8pg10exW.qxd:20-8pg10exW.qxd 1/1/02 5:58 AM Page 1



# భారత్, ఆసీస్‌లకు టెన్షన్



## చుక్కలు చూపిస్తున్న దక్షిణాఫ్రికా

### వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు టీమిండియా రోడ్ మ్యాప్

**న్యూఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియాలకు దక్షిణాఫ్రికా టెన్షన్ పెట్టిస్తోంది. టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్‌ను చిత్తు చేసి రెండు జట్లకు చుక్కలు చూపించింది. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా డ్రాగా ఆడగా, రెండో టెస్టులో అద్భుత విజయం సాధించి 1-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. దీంతో విండీస్‌ను దెబ్బతీసి పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా ప్రకంపనలు సృష్టించింది. మరోవైపు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో (డబ్ల్యుటిసి) డబుల్ డోస్ చూపించడానికి టీమిండియా రెడీ అవుతోంది. ఒక వైపు టీమ్ ఇండియా మరో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ట్రోఫీ కోసం రోడ్ మ్యాప్‌ను సిద్దం చేసే పనిలో నిమగ్నమైంది. అయితే ఇదే సమయంలో టెస్ట్ సిరీస్‌ను కైవలం చేసుకోవడం ద్వారా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో దక్షిణాఫ్రికా భారీ ముందడుగు వేసింది. ప్రొటీస్ జట్టు మొత్తం 16 పాయింట్లు సాధించి 28 పాయింట్లతో 5వ స్థానానికి చేరుకుంది. ఇప్పటి వరకూ మొత్తం ఆరు మ్యాచ్‌లు ఆడగా, దక్షిణాఫ్రికా రెండు గెలిచింది. మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో డ్రాగా ఆడింది. ఈ విజయం తర్వాత ఈ జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు క్లెయిమ్ చేసింది. అయితే మిగిలిన ఆరు టెస్టుల్లోనూ దక్షిణాఫ్రికా గెలవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ డ్రా అయినా దక్షిణాఫ్రికా రూట్ మొత్తం మారిపోతుంది.

ఇక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో భారత్, ఆస్ట్రేలియా రెండూ ఉన్నాయి. 68.51 శాతం పాయింట్లతో టీమిండియా మొదటి స్థానంలో ఉంది. కాగా ఆస్ట్రేలియా 62.50 శాతం పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లలో ఎవరు ముందుంటారనేది త్వరలో జరుగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తేలనుంది. భారత్ ఇంకా 10 టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో బాంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లతో టీమిండియా తలపడుతుంది. ఈ మ్యాచ్‌ల్లో 7 మ్యాచ్‌లు గెలిస్తే టీమిండియా ఫైనల్‌ను చేరుకోవడం దాదాపు ఖాయం అవుతుంది. అయితే తాజాగా జరిగిన టెస్టు సిరీస్‌లో వెస్టిండీస్‌పై విజయం సాధించడంతో దక్షిణాఫ్రికా వరల్డ్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీలో టీమిండియా, ఆస్ట్రేలియా రెండు జట్లకు పోటీ ఇచ్చే స్థాయికి చేరుకుంది. దక్షిణాఫ్రికా పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి జట్లతో ఆరు టెస్టులు ఆడాల్సి ఉంది. సొంత గడ్డపై దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ రికార్డు అద్భుతంగా ఉంది. ఇక పాకిస్థాన్, శ్రీలంకలపై దక్షిణాఫ్రికా గెలవడం సులువు.

అదే సమయంలో బంగ్లాదేశ్ గణాంకాలు కూడా దక్షిణాఫ్రికాకు అంతగా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో దక్షిణాఫ్రికా మొత్తం ఆరు టెస్టుల్లోనూ గెలిస్తే భారత్ లేదా ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి. దీంతో టీమిండియాతో పాటు, ఆస్ట్రేలియా జట్లు కూడా అప్రమత్తమయ్యాయి.



## టి20 సమరానికి వెస్టిండీస్ సిద్ధం

### జట్టు నుండి తప్పుకున్న రస్సెల్

**న్యూఢిల్లీ:** సొంత గడ్డపై టెస్ట్ సిరీస్ కోల్పోయిన వెస్టిండీస్ దక్షిణాఫ్రికాతో జరిగే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ కోసం జట్టును ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జట్టు వివరాలను వెస్లిండీస్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. రోవ్‌మన్ సారథ్యంలో 15 మంది సభ్యులు గల బలమైన జట్టును ఎంపిక చేసింది. విశ్రాంతి పేరుతో స్టార్ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ టి20 సిరీస్ నుండి తప్పుకోగా, జాసన్ హోల్డర్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. ఎంపికైన ఆటగాళ్లపై తమకు నమ్మకం ఉందని, 2026లో జరిగే తదుపరి టి20 ప్రపంచ కప్ కోసం పటిష్ట జట్టును తయారు చేస్తున్నామని వెస్టిండీస్ క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ డారెన్ సామీ తెలిపారు. బలమైన దక్షిణాఫ్రికా జట్టును ఎదుర్కోవడం ఒక రకంగా జట్టుకు మరింత మంచి చేకూరుస్తుందని వెల్లడించాడు. వెస్టిండీస్ టి20 జట్టులో రోవ్‌మెన్ పావెల్ (కెప్టెన్), రోస్టన్ చేజ్ (వైస్ కెప్టెన్), అలిక్ అథనాజ్, జాన్సన్ చార్లెస్, మాథ్యూ ఫోర్ట్, షిమ్రాన్ హెట్మెయర్, ఫాబియన్ అలెన్, షాయ్ హోప్, అకేల్ హోసేన్, షమర్ జోసెఫ్, ఒబెడ్ మెక్‌కాయ్, గుడాకేష్ మోతి, నికోలస్ పూర్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ ఉన్నారు. ఇక షెడ్యూల్ చూస్తే మొదటి టి20 ఈ నెల 23న, రెండో టి20 ఈ నెల 25న, మూడో టి20 ఈ నెల 27న ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ అకాడమీలో జరుగనున్నాయి. కాగా ఈ ఇరుజట్లమధ్య జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0తో సొంతం చేసుకుంది.

## కర్ణాటక టి20లో గుల్బర్గా మిస్టిక్స్ విజయం

**న్యూఢిల్లీ:** కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న మహారాజాట్రోఫీ కెటిపిఎస్ టి20లో భాగంగా మైసూర్ వారియర్స్, గుల్బర్గా మిస్టిక్స్ జట్లు పోటీ పడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మైసూర్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 196పరుగులు చేసింది. ఈ జట్టులో సెంచరీ హీరో స్మరన్ 60 బంతుల్లో 102 పరుగులు, 11ఫోర్లు, 4 సిక్సర్లతో నాటౌట్‌గా గుల్బర్గా మిస్టిక్స్ జట్టును రఫాడించాడు. చివరి బంతికి స్మరన్ బౌండరీ బాది మిస్టిక్స్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. మైసూర్ వారియర్స్ తరపున కెప్టెన్ కరుణ్ నాయర్ మెరుపు అర్థ సెంచరీతో 35 బంతుల్లో 66పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లతో చెలరేగగా, రాహుల్ ద్రవిడ్ కొడుకు సమిత్ ద్రవిడ్ 24 బంతుల్లో 33 పరుగులు,4 ఫోర్లు,ఒక సిక్స్‌తో రాణించాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన జగదీశ్ సుచిత్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో 12 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 4 సిక్సర్లతో నాటౌట్‌గా ఆకట్టుకున్నాడు. మిస్టిక్ బౌలర్లలో మోనిశ్‌రెడ్డి, పృథ్వీరాజ్ షెకావత్, యశోవర్ధన్ తలో రెండు వికెట్లు, విజయకుమార్, శరణ్ గౌడ చెరో ఒక వికెట్ చొప్పున పడగొట్టారు.

## లంక మహిళలపై ఐర్లాండ్ గెలుపు



### మహిళల క్రికెట్‌లో శ్రీలంకకు వరుస షాక్‌లు

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో శ్రీలంక జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ జట్టు తమ కంటే చిన్నదైన పసికూన ఐర్లాండ్ చేతిలో వరుస మ్యాచ్‌ల్లో ఓటమి పాలవుతోంది. తొలుత టి20 సిరీస్‌ను సమం చేసుకుని బయటపడ్డ శ్రీలంక తాజాగా వన్డే సిరీస్‌ను ఐర్లాండ్‌కు అప్పగించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంకపై 15 పరుగుల తేడాతో ఐర్లాండ్ గెలుపొందింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే వన్డే సిరీస్‌ను ఐర్లాండ్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో అమీ హంటర్ 66 పరుగులు, లేయా పాల్ 81 పరుగులు, రెబెకా స్టోకెల్ 53 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీలు చేసి అద్భుత ప్రదర్శన కనపరిచారు. లంక బౌలర్లలో కవిష దిల్హరి, అచిని కులసూరియ తలో రెండు వికెట్లు పడగొట్టగా, చమారి ఆటపట్టు ఒక వికెట్‌ను దక్కించుకుంది. అనంతరం 256 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంకను హర్షిత సమరవిక్రమ 105 పరుగులతో సెంచరీ చేసి జట్టును గెలిపించే ప్రయత్నం చేసింది. లంక ఇన్నింగ్స్‌లో హర్షితతో పాటు, కవిష దిల్హరి 53 పరుగులతో రాణించింది. వీరిద్దరు మినహా మిగిలిన బ్యాటర్లు విఫలం చెందడంతో శ్రీలంకకు ఓటమి తప్ప లేదు ఐర్లాండ్ బౌలర్లలో కెల్లీ 3 వికెట్లు, జేన్ 2 వికెట్లు, ఓర్లా, అమీ, ప్రియా తలో ఒక వికెట్ పడగొట్టారు ఈ మ్యాచ్‌లో గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఐర్లాండ్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. కాగా ఇరు జట్ల మధ్య నామమాత్రపు మూడు వన్డే ఈ నెల 20వ తేదీన జరగనుంది.

## విశ్వ విజేత ఓవరల్ ఇన్విన్సిబుల్స్

### 17 పరుగుల తేడాతో సదరన్ బ్రేవ్‌పై విజయం



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా ప్రతిష్టాత్మక పురుషుల హండ్రెడ్ లీగ్-2024 విశ్వ విజేతగా ఓవర్ ఇన్విన్సిబుల్స్ అవతరించింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆ జట్టు సధరన్ బ్రేవ్‌పై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇన్విన్సిబుల్స్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. విల్ జాక్స్ 37 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, సామ్ కర్రన్ 25 పరుగులు, జోర్డన్ కాక్స్ 25 పరుగులు, టామ్ కర్రన్ 24 పరుగులు చేశారు. సధరన్ బ్రవ్ బౌలర్లలో టూమాల్ మిల్స్, అకీల్ హోసెన్ తలో 3 వికెట్లు పడగొట్టగా, జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు, క్రిస్ జోర్డన్ ఒక వికెట్ తీశాడు. అనంతరం 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సధరన్ బ్రేవ్ నిర్ణీత బంతుల్లో 130 పరుగులకే పరిమితమై ఓటమి పాలైంది. అలెక్స్ డేవిడ్ 35 పరుగులు, జేమ్ విన్స్ 24 పరుగులు, క్రెయిగ్ ఓవర్టన్ 22 పరుగులతో సదరన్ బ్రేవ్‌ను గెలిపించేందుకు విఫలయత్నం చేశారు. ఇన్విన్సిబుల్స్ బౌలర్లలో సకీబ్ మహమూద్ 3 వికెట్లు, ఆడమ్ జంపా 2 వికెట్లు, నాథన్ సౌటర్, విల్ జాక్స్ తలో ఒక వికెట్ పడగొట్టారు. కాగా హండ్రెడ్ లీగ్‌ను ఇన్విన్సిబుల్స్ గెలుచుకోవడం వరుసగా ఇది రెండో ఏడాది. ఈ లీగ్ తొలి ఎడిషన్‌ను సధరన్ బ్రేవ్ గెలవగా, 2022 ఎడిషనల్‌ను ట్రెంట్ రాకెట్స్ గెలుచుకుంది. మరోవైపు మహిళల హండ్రెడ్ లీగ్‌లో లండన్ స్పిరిట్ విజేతగా నిలిచింది. ఫైనల్లో ఆ జట్టు వెల్స్‌ఫైర్‌పై 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.

## వాణిజ్యం

## స్వల్పంగా పసిడి ధరలు



**ముంబై, ఆగస్టు 19:** దేశంలో బంగారం, వెండి ధరలు ఒక రోజు తగ్గితే మరో రోజు భారీగా పెరుగుతున్నాయి. గత నెల్లో భారీగా పడిపోయిన పసిడి ధరలు ఇపునపనడు మళ్లీ పరుగులు పెడుతున్నాయి. ఇక సోమవారం ఆగస్టు 19 కాస్త తగ్గాయి. సోమవారం 22 క్యారెట్ల బంగారం ధర 10 రూపాయలు తగ్గి రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.10 తగ్గి రూ.72,760గా ఉంది. అదేవిధంగా చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,690 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760గా ఉంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,840గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,910గా ఉంది. హైదరాబాద్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. విజయవాడ లో 22 క్యారెట్ల ధర రూ.66,690 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.72,760గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర 10 గ్రాముల బంగారం ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760 ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,690గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,760గా ఉంది.

## సీనియర్ సిటిజన్లకు గుడ్‌న్యూస్



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారతదేశంలో స్థిరమైన పెట్టు బడి ఎంపికగా ఫిక్స్‌డ్ డిపా జిట్లు ప్రాచుర్యం పొందాయి. పెట్టుబడికి ఎలాంటి రిస్క్ లేకుండా రాబడికి హామీ ఉండ డంతో ప్రాంతాలతో సంబంధం లేకుండా ప్రజలు బ్యాంకుల ఎఫ్‌డిల్లో పెట్టుబడి పెడుతున్నారు. గత రెండేళ్లుగా బ్యాంకులు వడ్డీరేట్లను నిరంతరం పెంచడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ పెట్టుబడిదారులు పెట్టుబడులకు ముందుకు వస్తున్నారు. అయితే బ్యాంకుల మధ్య పెరిగిన పోటీ కారణంగా కొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకట్టుకోవడానికి ఎఫ్‌డీలపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నాయి. ప్రత్యేక ఎఫ్‌డి ఆఫర్ల కిందకొన్ని బ్యాంకులు పెట్టుబడి దారులకు 9శాతం కంటే ఎక్కువ ఎఫ్‌డి వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. రూ.3 కోట్ల కంటే ఎక్కువ మొత్తాలకు సీనియర్ సిటిజన్ ఎఫ్‌డిలపై 9.5శాతం వరకు ఆఫర్ చేస్తున్నాయి. ముఖ్యంగా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పెట్టుబడిదారులకు అధికవడ్డీను ఆఫర్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ఎఫ్‌డిలపై అధిక వడ్డీ రేట్లను అందిస్తున్నాయో తెలుసుకుందాం. సీనియర్ సిటిజన్ ఎఫ్‌డిలపై నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు మూడు సంవత్సరాల కాలవ్యవధి కోసం తన 9.5శాతం వరకు వడ్డీరేటును అందిస్తోంది. సీనియన్ సిటిజన్ల కోసం సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 9.1శాతం వడ్డీరేటును అందిస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిపై 9.1శాతం వడ్డీ రేటును అందిస్తోంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడు సంవత్సరాల కాల వ్యవధి కోసం తన 8.75శాతం వరకు వడ్డీరేటును అందిస్తోంది. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 8.65శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సీనియర్ సిటిజన్లకు మూడేళ్లలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డిలపై 8శాతం వడ్డీ రేటును అందిస్తోంది.

## బోనస్ షేర్లు ప్రకటించిన పివిపి ఇన్‌ఫ్రా




**ముంబై, ఆగస్టు 19:** దేశీయంగా స్టాక్ మార్కెట్లలో లిస్టెడ్ కార్పొరేట్ కంపెనీలు తమ మొదటి త్రైమాసిక ఫలితాలతో పాటుగా తమ ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు, డివిడెండ్ల రూపంలో బహుమతులను అందిస్తూను ఉన్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు అటువంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టాలని చూస్తున్నాయి. తాజాగా బోనస్‌షేర్లను పంపిణీ చేస్తున్న కంపెనీలపై బెట్టింగ్‌లు వేసే పెట్టుబడిదారులకు ఇప్పుడొక సదావకాశం అందుబాటులోకి వచ్చేసింది. పివిపి ఇన్‌ఫ్రా లిమిటెడ్ స్టాక్ మార్కెట్లో ఎక్స్ బోనస్ స్టాక్‌గా ట్రేడ్ కానున్నాయి. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరుకుగానే మరో షేరు బోనస్ రూపంలో ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఈక్రమంలో గడచిన వారంలో షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేరాయి. ఇన్వెస్టర్లకు రూ.10ముఖ విలువ కలిగిన ఒక షేరును బోనస్‌గా ఇవ్వనున్నట్లు కంపెనీ జులైలోనే స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందించిన వివరాల్లో పేర్కొంది. ఈ బోనస్ ఇష్యూ కోసం, కంపెనీ ఎక్స్ బోనస్ తేదీని ఆగస్టు 20, 2024గా నిర్ణయించింది. ఈ లెక్కన కంపెనీ రికార్డ్ డేట్ బుక్‌లో షేర్లు ఉన్న ఇన్వెస్టర్లు మాత్రమే బోనస్ షేర్లను పొందడానికి అర్హులు. ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్న విషయం ఏమిటంటే పివిపిఇన్‌ఫ్రా లిమిటెడ్ రెండోసాని బోనస్ షేర్లను ఇవ్వడమే. ఈయేడాది జూన్ 21న కంపెనీ ఎక్స్ బోనస్ స్టాక్‌గా ట్రేడ్ అయింది. అప్పట్లో కంపెనీ ప్రతి 5 షేర్లకు ఒక షేరును బోనస్‌గా ఇచ్చింది. కంపెనీ ఒక్కసారి కూడా డివిడెండ్ చెల్లించలేదు. గత కొద్ది రోజులుగా కంపెనీ షేర్ల ధరల్లో పెరుగుదల కొనసాగుతోంది. ఆగస్టు 9 నుంచి స్టాక్ ధర 20శాతం పెరుగుదలను చూసింది.

## డివిడెండ్ ప్రకటించిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్




**ముంబై, ఆగస్టు 19:** హిందుస్థాన్ ఏరో నాటిక్స్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్లకు ఇచ్చిన సమాచారంలో రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.13 డివిడెంట్ ఇవ్వనున్నట్లు కంపెనీ పేర్కొంది. డివిడెండ్ చెల్లింపుకు రికార్డు తేదీగా ఆగస్టు 21ని ప్రకటించడం జరిగింది. కంపెనీ పుస్తకాల ప్రకారం ఎవరైతే రికార్డు తేదీ నాటికి షేర్లను కలిగి ఉంటారో వారు మాత్రమే డివిడెండ్ ఆదాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లోకి పొందుతారు. దీనికి ముందు కంపెనీ ఫిబ్రవరిలో ఒక్కో షేరుకు రూ.20 చొప్పున డివిడెండ్ అందించింది. గత యేడాది కంపెనీ తన షేర్లను రెండు ముక్కలుగా చేయడంతో ఫేస్ వాల్యూ రూ.10 నుంచి రూ.5కి తగ్గించబడింది. గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బిఎస్ఇలో హెచ్ఎఎల్ స్టాక్ ధర స్వల్పంగా లాభపడి ఒక్కోటి రూ.4,769.20 రేటు వద్ద ప్రయాణాన్ని ముగించాయి. అలాగే గత యేడాది కాలంలో కంపెనీ షేర్ల ధరలు 146శాతానికిపైగా పెరిగాయి. ఇక ఆరు నెలల కాలంలో 58శాతం, గడచిన నెలరోజుల్లో 10శాతం మేర స్టాక్ వృద్ధిని నమోదు చేసింది. అలాగే కంపెనీ యేడాది గరిష్ట ధర రూ.5,675గా ఉంది.


## యేడాదిలోనే రూ.2 లక్షల కోట్ల వ్యాపారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రపంచ దిగ్గజ సంస్థగా పేరున్న ఆపిల్ భారత్‌లో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేవలం ఇండియాలోనే రూ.2 లక్షల కోట్ల వ్యాపారం సాగించింది. దేశీయంగా ఐఫోన్లు, మ్యాక్ బుక్‌లు, ఐప్యాడ్‌లు, ఆపిల్ వాచ్‌లకు భారీ గిరాకీ ఏర్పడిందని కంపెనీ తెలిపింది. యేడాది వ్యవధిలోనే రూ.2 లక్షల కోట్లు వ్యాపార మార్కును సాధించడానికి గల కారణాలను కంపెనీ వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడ్డాయి. ఫాక్స్‌కాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుని తమిళనాడులో ఐఫోన్లను తయారు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా తయారైన రూ.1.35 లక్షల కోట్ల విలువైన ఐఫోన్లను కంపెనీ ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. స్థానికంగా రూ.68వేల కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. అంతర్జాతీయంగా ఆపిల్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌కు తగిన విధంగా తయారీ పెంచేందుకు ఫాక్స్‌కాన్‌తో పాటు విస్ట్రోన్, పెగాట్రాన్ వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుంది. కర్ణాటకలో ఆపిల్ ఐఫోన్ తయారీ ప్లాంట్ ప్రాజెక్ట్ ఎలిఫెంట్‌ను సిద్ధం చేస్తోంది. యేటా ఆ ప్లాంట్‌లో దాదాపు 2 కోట్లు యూనిట్‌లను తయారుచేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దేశీయంగా ఆపిల్ ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రత్యేకంగా ముంబై, ఢిల్లీలో అవుట్‌లెట్‌లు ఏర్పాటు చేశారు. ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లతో జతకట్టి ఆపిల్ 42 శాతం ఉత్పత్తులను విక్రయిస్తోంది. ప్రధానంగా ఆపిల్ ప్రీమియం ఉత్పత్తులపై ఎక్కువ దృష్టిపెడుతోంది. దానివల్ల మార్జిన్ ఎక్కువగా సమకూరుతుంది. అత్యాధునిక మార్కెటింగ్‌తో పెరుగుతున్న బ్రాండ్ విలువ కంపెనీకి ఎంతో లాభం చేకూరుస్తోంది.



## 'అనిల్ అంబానీ' బౌన్స్ బ్యాక్

**ముంబై, ఆగస్టు 19:** గడచిన కొన్ని నెలలుగా అనిల్ అంబానీ పేరు దేశీయంగా వార్తల్లో తిరిగి వినిపిస్తోంది. దివాలా తర్వాత దశాబ్దకాలంగా కనుమరుగైన వ్యాపారవేత్త తిరిగి మీడియా ఫోకస్‌లోకి రావడం వెనక పెద్ద కథే ఉంది. అంబానీలు అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చే పేరు ముఖేషన అంబానీ. అయితే ఆయన సోదరుడు అనిల్ కూడా ఒకప్పుడు ప్రపంచ కుబేరుల జాబితాలో నిలిచిన వ్యక్తి. ప్రస్తు తరానికి అనిల్ అంబానీ గురించి చాలా తక్కువ తెలుసు. పతనం తర్వాత అనిల్ తిరిగి పాతాళం నుంచి పైకి వస్తున్నారు. దీని వెనక యువ వ్యాపారవేత్త జై అన్మోల్ అంబానీ ఉన్నారు. అన్మోల్ అంబానీ అనిల్ పెద్ద కుమారుడు. ప్రస్తుతం అతను తండ్రి సంపదను పునరుద్ధరించడంతో కీలక పాత్ర పోషిస్తున్నారు. అనేక ఆర్థిక సవాళ్లతో పాటు భారీ అప్పుల ఊబిలో అనిల్ అంబానీకి చెందిన కంపెనీలు మునిగి



పోవడంతోబిలియనీర్ అనిల్ 2020లో దివాలా తీసిన విషయం విదితమే. అయితే ఆ తర్వాత అనిల్‌ఇద్దరు కుమారులు జై అనోమల్ అంబానీ, జై అన్షుల్ అంబానీలు రిలయన్స్ కేపిటల్ లిమిటెడ్‌లో చేరారు. అసలు కథ ఇక్కడి నుంచే ప్రారంభమైంది. వారి రాకతో గ్రూప్ కంపెనీల షేర్లు వేగంగా తిరిగి పుంజుకోవడం ప్రారంభించాయి. జై అన్మోల్ అంబానీ నికర విలువ 3.3 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీ లెక్కల ప్రకారం సుమారు రూ.20వేల కోట్ల కంటే ఎక్కువగా ఉంది. అన్మోల్ అంబానీ ముంబైలోని కేథడ్రల్, జాన్ కాననస్కూల్‌లో తన ప్రారంభ విద్యను అభ్యసించాడు. తర్వాత యుకెలోని సెవెనోక్స్ స్కూల్‌లో చదివాడు. అతను వార్విక్ బిజినెస్ స్కూల్ నుంచి బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందాడు. విద్యను పూర్తి చేసిన తర్వాత, జై అన్మోల్ అంబానీ భారతదేశానికి తిరిగి వచ్చి రిలయన్స్ కేపిటల్‌లో ట్రైనీగా తన వృత్తిని ప్రారంభించాడు. 2016లో రిలయన్స్ కేపిటల్ బోర్డులో అదనపు డైరెక్టర్ అయ్యాడు. తర్వాత యేడాదిలోనే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్థాయికి వెళ్లాడు. అలా 2018లో రిలయన్స్ నిప్పన్ లైఫ్ అసెట్ మేనేజ్‌మెంట్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ బోర్డులలో కూడా చేరాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.